Issued on 2-11-'59

Volume, IV

No. 4

12th March, 1959.
(Thursday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

		Pages
Leave of absence to Sri Kakarlapudi Ramchandra Reddy —Granted	...	308
Budget for 1959-60—Voting of Demands for Grants		
Demand No I—Land Revenue —Rs.1,51,74,800		
Demand No II—Excise Department—Rs 60,78,400		
Demand No XII—District Administration and Miscellaneous —Rs 3,99,12,000 —Passed	...	309-376
Business of the House	...	377
Budget for 1959-60—Voting of Demands for Grants		
Demand No. IV—Forest Department —Rs. 1,08,36,000		
Demand No. XX—Agriculture —Rs 3,03,56,700		
Demand No. XXXVIII—Capital outlay on Forests —Rs. 21,70,000		
Demand No. XLI—Capital outlay on schemes of Agricultural Improvements and Research —Rs. 58,15,500		
Demand No. XLVIII—Capital outlay on schemes of Government Trading —Rs. 6,66,41,700 —Discussion not concluded	...	377-460

NOTE: * at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[Part II – Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Forty-third day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 12th March, 1959

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

Leave of absence to Sri Kakarlapudi Ramachandra Reddy, M. L. A.

Sri K. Vijayabhaskara Reddy (Yemmiganur - General) : Sir, I beg to move that under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to Sri Kakarlapudi Ramachandra Reddi, Member, Andhra Pradesh Legislative Assembly, as he is ill.

Mr. Speaker : The question is:

That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to Sri Kakarlapudi Ramachandra Reddi, Member, Andhra Pradesh Legislative Assembly, as he is ill.

The motion was adopted.

BUDGET FOR 1959-60
VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. I — Land Revenue - Rs. 1,51,74,800
DEMAND No. II — Excise Department - Rs. 60,78,400
DEMAND No. XII — District Administration and Miscellaneous - Rs. 3,99,12,000

శ్రీ కె. వెంకటరావు: అధ్యక్షా, 37 మంది గౌరవసభ్యులు ఈ మూడు డిమాండులమీద మాట్లాడారు. అందులో చాలామంది వ్యక్తిగతంగా గౌరవం, ప్రేమ, చూపించినందుకు నేను చాల కృతజ్ఞుడను. ఐదారుగురి ఉపన్యాసాలలో మూడు ఉపన్యాసాలలో మాత్రం కొంచెం ప్రభుత్వంమీద, వ్యక్తిగతంగా నామీద చేసిన ఆరోపణలు ఉన్నాయి. మిగిలిన వారందరు కూడ అనేక విషయాలనుగురించి ప్రస్తావించారు. కొంచెం హెచ్చుతగ్గుగా యిక్కడ ప్రస్తావించిన విషయాలనుగురించి నాఉపన్యాసంలో సమాధానం చెప్పుతుంటాను. ఈ ముగ్గురి ఉపన్యాసాలలో గూడ వారు చేసినటువంటి ఆపాదనలను గురించి ఆఖరికి తరువు మనవిచేసుకుంటాను.

చాల శతాబ్దాలక్రితం మన భారతదేశంలో జనాభాను మించినదానికంటె చాల హెచ్చురెట్లు భూమి ఉండేది. రామాయణ మహాభారతాల రోజులలో 25 లక్షల జనాభా ఉండేవారనీ యింతకంటె విస్తృతమైనటువంటి భారతదేశం ఉన్నదని ఎవరో చరిత్ర కారులు వ్రాశారు. అందుచేత ఆరోజులలో ఎవరికి ఎంత భూమిఉండాలి? ఏరకంగా ఈ స్వామ్యంఉండాలి? అనేటటువంటి వివరం యొక్క ఆవశ్యకత లేకపోయింది. కాని జనాభా సహజంగా దేశంలో జరిగిన సర్వతోముఖాభివృద్ధివల్ల వ్యవసాయయోగ్యమైనటువంటి భూమి సంకుచితం కావడంవల్ల అనేకసమస్యలువచ్చినాయి. ఈసమస్యా పరిష్కారంకోసం ప్రజలు, ప్రభుత్వాలు చాలకృషిచేస్తున్నాయి. వ్యవసాయంభూమి యొక్క ప్రాధాన్యతకు చాలకారణాలుఉన్నాయి.ఒక కారణంఅంతర్జాతీయ పరిస్థితి. ఇదివరకు పోర్చుగల్ నుంచి ఇండియాకు రావడానికి వాస్కోడిగామాకు కొన్ని నెలలు పట్టింది. ఇప్పుడు కొన్ని గంటలలో England, Portugal, America వెళ్ళటటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. చాల చురుకుగా నడిచేటటువంటి యంత్రాలసహాయం వల్ల యివన్ని ఏర్పడడం జరిగింది. International commodity markets అభివృద్ధిచెంది, వాటియొక్క ప్రభావం మనమీద కూడ పడడంవల్ల, యివ్వాళ సాయంత్రం Hyderabad లో పల్లాధాన్యం 6 రూపాయలుఉంటే అర్జెంటైనాలో వచ్చేటటువంటి మార్పువల్ల రేపు ప్రొద్దున 7 రూపాయలు అవడమో, లేక 5 రూపాయలు అవడమో జరుగుతుంది. అయితే ధాన్యాదులను పండించే వ్యవసాయ భూమియొక్క ప్రాధాన్యంకూడయీమధ్య చాలా పెరిగింది. జనాభాయొక్క అభివృద్ధిని గురించి తనుకు యిదివరకే మనవిచేసివున్నాను.

జనాభా అభివృద్ధిగాంచి, వ్యవసాయభూమి సంకుచిత మగుటవలన దేశంలో నిరుద్యోగసమస్య వృద్ధిఅయింది. తద్వారా కొనుగోలుశక్తి తగ్గి, పండినధాన్యం అధికమగుటవలన యితరదేశాలకు అమ్ముకోవలసిన పరిస్థితికూడ ఏర్పడుతున్నది. తరువాత Production pool నుండి అధిక ఆదాయభాగం కోరే—భూమిలేని పేద హరిజనులకు ఆసక్తి తక్కువగా వుండుటవలన వారు న్యాయంగా పొందవలసిన భాగం దీనిలోనుండి పొందుటలేదు. అంటే సరియైన wages వారికి యింకా గ్యారంటీ కాలేదుఅన్నమాట. బీదవాళ్ళు భూస్వాములు కావలయుననేకోర్కె కొంతవరకు దేశంలో వున్నది. 1802లో ఎస్టేట్లు స్థాపించినప్పుడు ఎవరైతే భూస్వాములుగా వున్నారో వారిప్పుడు మామూలు స్వాములు అయిపోయినారు. మాతిమ్మారెడ్డిగారిభాషలో వారికిప్పుడు భూములు లేవు. అసలు భూమిలేనివారు కొత్తగా భూమి కొనుక్కోడానికి ధనస్థోమతు లేకపోయింది. ఇదొకకారణం భూమికి ప్రాధాన్యం హెచ్చడానికి. తరువాత - గ్రామీణ ప్రాంతాల్లో అప్పులు ఇచ్చేవారు - వారు ఎవరైతేనేమి - హెచ్చు వడ్డీలు తీసుకొని ఏమైనా కొంచెం లాభం వ్యవసాయంలో మిగిలితే వారి పొట్టన బెట్టుకోవడం జరిగింది. పండినపంట ఒక్క వడ్డీక్రిందనే గాకుండా అనేక రకాలుగా పెట్టుబడిదారులకు వెడుతోంది. ముఖ్యంగా నావులు అనే పద్ధతి ఒకటి వున్నది. వ్యవసాయపు పనులు వుండని శ్రావణ భాద్రపద మాసాల్లో, సంక్రాంతి రోజుల్లో వ్యవసాయ కూలీలకు ఆరు కుంచాల ధాన్యం కొలిచి, తరువాత 60 కుంచాలదాకా పుచ్చుకునే ధర్మాత్ములు కూడా దేశంలో లేకపోలేదు. అందువలన మరొక problem ఏర్పడుతున్నది. మంచి వ్యవసాయ విధానం దేశంలో వ్యాపింపజేయడానికి యీ మధ్య చక్కని పరిశోధనలు జరుగుతున్నాయి. మంచి పనిముట్లు (better tools), మంచి సాంకేతిక పద్ధతులు (better techniques), వ్యవసాయమునకు తోడ్పడడానికి ఏర్పాట్లు జరుగుచున్నప్పటికి లేమితనమువలన ప్రతి చిన్న వ్యవసాయదారు వీటితో లాభపడడానికి వీలు కలుగుటలేదు. ఈ పరిస్థితుల నన్నింటిని సమగ్రంగా చూచుకుని మన మీసమస్యాపరిష్కారానికి యత్నించవలసి వుంటుంది.

ఇంకో విషయంకూడా మనం గుర్తుంచుకోవాలి. ఈ agrarian reform అనేది ఒక రైలుపట్టా గలిగిన రైలుమార్గం కాదు. Single tract వ్యవహారం కాదు యిది. దీనిని double tract క్రింద వ్యవహరించిన రోజునే రైలు సరిగ్గా నడుస్తుంది. దేశంలో వచ్చిన సాంఘిక పరిణామాలవలన అనేక రకాలైన సమస్యలు Parallel line మీద నడవవు. — కొన్ని అడ్డుగాను, కొన్ని వాలుగాను రావడంవలన — ఈ inter-section వలన వీటిలో కొన్నింటికి తీవ్రత, ప్రాధాన్యం హెచ్చి ఎప్పటికప్పుడు యీ వ్యూహాలయొక్క విధ్వంసం

జరిగితేనే గాని మనం పురోగమనం చెందడం కష్టసాధ్యమనే విషయం గుర్తుంచుకోవాలి.

ఇంకొక విషయముంది. భౌగోళికమైన పరిస్థితులనుబట్టి కూడా మనము landను utilise చేసుకోవలసియున్నది. పోటుకరాయి దున్నుతాం అని తెగ్గలు వేసుకుంటే ఏమిలాభం? అక్కడ వున్నది పెద్ద boulder. అందువలన భౌగోళికంగా ఎంత భూమి కుదిమట్టంగా మనం వ్యవసాయం చేసుకుంటాము వీలుగా వుంటుందనే విషయంకూడా ఆలోచించుకోవాలి.

తరువాత మన రాష్ట్రమునకు, దేశమునకు సంబంధించిన వారసత్వపు పద్ధతి ఒకటి వున్నది. దక్షిణాదిన మనము ముఖ్యముగా మితాక్షర పద్ధతిమీద వున్నాము. పుట్టిన మగసంతానానికంతా ఎస్టేటులో వాటావుంది. అంటే — భూమిలో వాటావుంది; ఆస్తిలో వాటావుంది. అంతేకాదు. జనిష్యమాణ భాగం అని వ్రాసుకొనే వ్యవహారంకూడా లేకపోలేదు. అంటే — భార్య గర్భిణీతో వుంటే పుట్టబోయేవాడు కొడుకు అవుతాడనే ఆశతో యింకొక వాటా తీసి అవతల పెట్టడం 'జనిష్యమాణం'. ఈ పద్ధతికూడా వుందనే సంగతి మనం గుర్తుంచుకోవాలి. అందులో యీమధ్య కేంద్రం హిందూ లా కోడ్‌ను అమెండ్ చేయుటవలన intestate — విల్లు లేకుండాపోయిన భూములలో ఆడవారికి కూడా వాటా యివ్వవలయుననే నిర్ణయం జరిగింది. దీనినికూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. అయితే యీ పరిస్థితి ఒక్క మన దేశంలోనే ఏర్పడలేదు. ఫ్రాన్సువంటి జగత్ప్రసిద్ధమైన దేశంలోకూడా యిలాగే వుంది. అక్కడ law of primogeniture ఇంగ్లండులో వున్నట్లుగా లేదు. అంటే పెద్ద కొడుక్కే ఆస్తి అంతా వెడుతుందన్నమాట. ఆ పద్ధతి లేకపోవడం వలన ఫ్రాన్సులో కూడా మనలాంటి పరిస్థితే ఏర్పడింది. అక్కడ యింకొక పద్ధతి కూడా అమల్లోవున్నది. అది equal shares for all children — స్త్రీలకు, పురుషులకు ఒకే రకమైన వాటాలు ఏర్పడ్డాయి. అందువలననే యిటువంటి పరిస్థితి ఏర్పడింది ఫ్రాన్సులో. సభ్యులు పత్రికలో చదివే వుంటారు. చాలా చిన్న కుటుంబక్షేత్రాలక్రింద విడిపోయింది దేశమంతా. ఫ్రాన్సుయొక్క culture గల క్విబెక్ — కెనడా దేశంలోకూడా రిబ్బన్ ఫారమ్సు ఏర్పడ్డాయి. 'రిబ్బన్' అంటే అందరికి తెలిసేవుంటుంది—జుట్టులో పెట్టుకుంటారు. (నవ్వులు) రిబ్బన్‌వలె కొన్నిగజాలవెడల్పు, రెండు మూడు మైళ్లు పొడుగువున్న వ్యవసాయక్షేత్రాలు ఏర్పడ్డాయి క్విబెక్‌లో. ఈవిధముగా యితర దేశాల్లోవున్న పరిస్థితులనుకూడా సమగ్రంగా మనం అదుపులోకి తెచ్చుకోవలసిన ఆవశ్యకత వుంది.

తరువాత Tangible Property గురించి తమకు నేను మనవిచేయ దలచుకున్నాను. Tangible Property అంటే ఏమిటి? ఇవన్నీ ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే - మనం చర్చించుకొనబోయే సమస్యకు వీటన్నింటికి పునాదిసిద్ధమైన సంబంధమున్నదిగనుక నేను మనవిజేస్తున్నాను.

ఒక స్థిరరూపకమైన ఆస్థి (Tangible Property) మూడు ముఖ్య విషయాలు గలిగివుండాలి.

మొదటిది - దానికి స్వామ్యంగలిగిన వ్యక్తి.

రెండవది - అసలు Property Object యొక్క స్వరూపము.

మూడవది - ఆ Property Object మీద స్వంతదారుకువున్న హక్కులను రక్షణచేసే విధానముగలిగిన ప్రభుత్వము

ఈ మూడు వుంటెనే ఆస్థి వుంటుందిగాని లేకపోతే ఆస్థిఅనేది ఏఒక వ్యక్తికి చెందవలసినపరిస్థితి వుండదు తరువాత ఆస్థినిగురించి యింకొక విషయముకూడా మనము తెలిసికోవలసి వుంటుంది Property is an attribute of human beings and implies human relationships. దీనిఅర్థమేమిటంటే యిప్పుడు భూమిమీద ఒకచెట్టు వుందను కోండి. ఆభూమి ఆచెట్టుదికాదు. "నేను యిక్కడఎదిగానుగదా! ఈభూమి నాది" అని అనడానికి చెట్టుకుహక్కులేదు. ఆ హక్కును కలుగజేసుకొనడానికి కూడా మనిషి అయివుండాలి. మనం చిన్నప్పుడు రాబిన్‌సన్ క్రూసోకథ చదువు కున్నాం. రాబిన్‌సన్ క్రూసో తుఫానుబట్టి ఒక చిన్నదీవిలో పడిపోయినాడు. అక్కడ అతడు తనంతటతాను అన్ని సౌకర్యాలు సృష్టించుకోవలసి వచ్చింది. కాని ఆయన సృష్టిచేసుకున్న పదార్థాలమీద ఆయనకు స్వామ్యం వుందా, లేదా? అంటే లాయర్సు 'లేదు' అన్నారు. ఎందుచేత? ఇద్దరువుంటే వీరిలో ఎవరిది? అనేది తేలుతుందిగాని ఒకరేవుంటే ఆయనకు సర్వహక్కులు ఏర్పడినదానిలో అసలు property అనేదే create కాదనే law create అయినది అసలు యింతకూ ఆస్థిఅనేది material thing కాదు. ఒక స్వరూపం కలిగినదికాదు. ఎందుచేతనంటే—property is a bundle of rights దానిమీద శాస్త్రం అప్పజెప్పిన హక్కులనే property అంటారుగాని ఒక ముద్దను property అనుకోవడం అలవాటులేదు. ఇంకొకవిషయముకూడా యీ సందర్భములో చెప్పాలి. Property rights will change from time to time depending on the laws and institution of the society. సంఘంలో ఎప్పటికప్పుడు చేయబడే చట్టాలవలననే property మీద హక్కులు ఏర్పడ తాయి. దీనికి రెండు వాదాలు వున్నాయి. ఒకసారి యిచ్చిన హక్కును

తీసుకునే right లేదనేది, ఒక విధంగా absolute right అనేది లేదు, దానిని మార్పుచేసే హక్కు రాజ్యాంగానికి వుందని గుర్తించడం జరిగింది. దీనికి సంబంధించి మనదేశంలోనేగాక యితర దేశాలలో కూడా చాలా శాసనాలు తయారయ్యాయి. ఇవాళ వున్న పరిస్థితి ఏమిటంటే--property rights ను శాసనసభ pass చేసిన చట్టంద్వారా యుగయుగానికి, శతాబ్దానికి శతాబ్దానికి, సంవత్సర సంవత్సరానికి మార్చే శక్తి modern parliaments కు వున్నాయని యీనాడు ప్రపంచమంతా గుర్తిస్తోంది. ఈ సందర్భంలో మన యొక్క పరిస్థితి ఆలోచించుకుందాము.

స్వాతంత్ర్య సంపాదన అనంతరం కాంగ్రెసు పరిపాలనలో యిటువంటి శాసనాలు అనేకం అమల్లోకి వచ్చాయి దేశంలో. మొన్న మొన్నటివరకు పరిపాలన రాలేదుగనుక అంతకుముందు అన్ని రాష్ట్రాలలోను కాంగ్రెసు పరిపాలన వుండేది. దానిక్రింద యీ భావాన్ని ఎప్పటికప్పుడు విస్తృతం చేసుకుంటూ నడుస్తున్నదనే సంగతికూడా అందరికీ తెలుసు. మధ్య దళారీలు, జమీందారులు జాగీర్దారీలన్నీ తీసివేయడం జరిగింది. కొంచెం హెచ్చుతగ్గుగా ఈ reform పూర్తిఅయిందనే చెప్పవచ్చు. చాలాచోట్ల భూమిమీద వసూలు కావలసిన rents తగ్గించబడినవి. Tenant, Owner యొక్క relationships స్పష్టీకరించ బడ్డాయి. Land assignments ఒక సిద్ధాంతం ప్రకారం చేయడం జరుగుతోంది. Rural Credit Agencies, Co-operative Societies వగైరా Reserve Bank మరియు State Bank activities చాలావరకు విస్తృతం చెందాయి. అన్నింటికంటే ముఖ్యమైన విషయం - నూతన సాంకేతిక పరిశోధనల వలన కలిగిన ఫలితాలు extensive system క్రింద గ్రామ గ్రామానికి అందుబాటులోకి తీసుకరాబడ్డాయి.

ఇంక మూడు ముఖ్యవిషయాలు మాత్రం పూర్తి కాలేదు. చిన్న విషయాలను గురించి నేను చెప్పదలచుకోలేదు. ఒకవ్యక్తి తన స్వాధీనంలో పెట్టుకో గలిగినటువంటి, తాను వ్యవసాయం చేయగలిగినటువంటి భూమికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం ఉన్నది. ఇది కొన్నిచోట్ల జరిగినది. ఇంకా చాలా చోట్ల జరగాలి. తరువాతది సేవాసహకారసంఘాలను విస్తృతం చేయడం. ఆఖరుది Co-operative joint farming. ఇక్కడ నేను 'సమిష్టి' అనే ముక్కను deliberate గా వదిలిపెడుతున్నాను. అర్థాలు వేరుగ తీస్తున్నారు గనుక, ఈ పైన నేను చెప్పబోయే విషయాలు గమనించవలసివుంది గనుక.

ఈ అన్ని subjects గురించి చాలవరకు బిల్లులు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రవేశపెట్టవలసిన బిల్లులను గురించి నా మొదటి వుపన్యాసములో తమకు

మనవిచేశాను గనుక నేను మొట్టమొదట తమను కోరినట్లు అది మళ్ళీ మనం ఎలాగు యోచన చేయవలసివుంటుంది. కనుక ఆ వివరాలనుగురించి యిప్పుడు చర్చించదలచుకోలేదు.

నిన్న ఒక విమర్శవచ్చింది. ముఖ్యంగా నా మిత్రులు శ్రీ దివి కొండయ్య గారు—యింకెవరూ అంత గట్టిగాచెప్పలేదు— నిన్నటి చర్చలో Co-operative joint farming ను గురించి కొన్ని సంశయాలు వెలిబుచ్చారాయన. "ఈనాడు శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వంలో యీ Co-operative joint farming ప్రవేశ పెడుతున్నారు. దీనికి people's mandate ఎక్కడనుండి వచ్చింది ?" అని ప్రశ్నించారాయన. "క్రిందటిమాటు elections లోకి వెళ్ళేరోజున కాంగ్రెసు ఈ విషయాన్ని గురించి యోచించిందా ? ప్రజలు యీ విషయాన్ని గుర్తించు కునే ఓట్లు యిచ్చారా ? మనకు ఏమిహక్కువుంది ? యీ Co-operative system of agriculture ను యిక్కడ ప్రవేశపెట్టడానికి మనకు అహక్కులేదు" అని ఆయన నిన్నా, మొన్నా రెండుసార్లు తీవ్రంగా విమర్శించారు. నేను చెప్పబోయే విషయాలను తమరు గుర్తించినట్లయితే యిదేమీ కొత్తవిషయం కాదని బుజువు అవుతుంది. శ్రీ కొండయ్యగారు యిప్పుడు యిక్కడలేరు. ఐనప్పటికి వారికి సన్నిహితులైనవా రెవరయినా వారికి మనవి చేస్తారని నేను ఆశిస్తున్నాను.

1946 election manifesto లో Co-operative farming, Indian conditions కు suit అవుతుంది గనుక స్థాపించవలసిందని వ్రాశారు. ఇది 1946 లోనిది. యింకా earlier references వదిలిపెడుతున్నాను. 1948 Congress Economic Programme Committee వారు "All middlemen should be replaced by non-profit making agencies" అన్నారు. వారే "(b) surplus land over the land holding fixed as maximum should be acquired and placed with village co-operatives" అని అప్పుడే వ్రాశారు

1950 లో Congress Agrarian Reforms Committee "for basic holding Co-operative joint farming is the way" అని clear గా వ్రాశారు. మళ్ళీ వారే "Degree of co-operation to be enforced to be determined by the state" అన్నారు. "Collective farming on only retrievable lands" అని వారి రిపోర్టులో వ్రాశారు. 1952 election manifesto లో కూడా "co-operative farming for a whole or part of village" అని advocate చేశారు. "village to be unit of co-operative management" అని కూడా clear గా అక్కడ

వ్రాశారు. రెండు ప్రణాళికలలోను, అఖిలభారతసంఘం గత 7, 8 సంవత్సరాలలో pass చేసిన తీర్మానాలన్నింటిలోను co-operative joint farming ను గురించిన ప్రస్తావన వుందని మనం రుజువు చేసుకోవచ్చు. Co-operative joint farming గురించి ఒక రాత్రి ఆలోచించి ఇప్పటికిప్పుడు అమల్లో పెట్టేసి ప్రజలను మోసపుచ్చారని గాని, లేక అది పెద్ద ప్రమాదమైనదని, Trojen horse అనే విధమైన విమర్శలు బయలుదేరడం ఏమిటి? ఆలోచనలయినా వుండడం చాలా శోచనీయమైన పరిస్థితి అని భావించేవాళ్లలో నేను ఒకడినని తమకు మనవిచేస్తున్నాను. ఇంతకూ యిది మన పెద్దలనుండి వచ్చిన వ్యవహారం. గాంధీజీ ఎన్నోసార్లు వ్రాశారు. అసలు ఆయన ఒక phrase ఉపయోగించారు. "All land belongs to Gopal" అన్నారాయన. ప్రపంచంలో యింకా పుట్టనంతదూరానికి వెళ్లారాయన. Highest philosophy యిది. ఆయన చెప్పినదానిని 'Harijan' లో అనేకసార్లు ప్రచురించారు. 15-2-1942 లో "I firmly believe that we should not derive full benefits of agriculture until we take to co-operative farming. Does it not stand to reason that it is far better for a 100 farmers in a village to cultivate their land together and divide the income therefrom than to divide the land anyhow into a 100 fragments? The owners would work in co-operation and own capital, tools, animals, seeds, etc. in co-operation. Co-operative farming would change the face of the land and banish poverty and idleness in our midst ;"

ఇంత strong language లో గాంధీజీ దానియొక్క advocacy చెప్పారు. వారు చెప్పిన విషయాలు యింకా కొన్ని నా చేతిలో వున్నాయిగాని యిప్పుడు quote చేయదలచుకోలేదు. దీనిని గురించి Second Five-year Plan లో clear గా వుంది.

ముఖ్యమైన విషయం యీ సందర్భంలో note చేసుకోవలసింది— "Co-operative farming should be allowed to develop on purely voluntary lines in accordance with the local conditions." ఈ point కూడా యిప్పుడు dispute లో వుంది. కనుక దీనినిగురించికూడా నేను మనవిచేశాను. Second Five-year Plan లోని ఆ చాప్టరును చదివి వెళ్లయితే మనకందరికీ దీనియొక్క వివరాలు అర్థమవుతవని నా మనవి.

ఇంక తరువాతి ఘట్టం మొన్న నాగపూరులో pass చేసిన తీర్మానమునకు సంబంధించినది. అది ముఖ్యమైన పునాదిరాయి క్రింద, యీ పరిస్థితిలో ఏర్పడి - దేశంలో కొంత వాగ్వాదానికి, కొంత వాగ్యుద్ధానికి తోడ్పడుతుంది.

అందుకు నిదర్శనం నా మిత్రుడు శ్రీ కొండయ్యగారు ఉపయోగించినభాష అని చెప్పవచ్చు అసలు నాగపూర్ తీర్మానములోని వివరాలేమిటో ముందు తెలుసుకుంటే దానిపై మనం ఏరకంగా ముందుకు వెళ్ళాలో తెలిసిపోతుంది. నాగపూరు resolution ను యీ రకంగా విడదీయవచ్చును.

"The resolution accords general support to the report of the Agricultural Production Sub-committee.

The organisation of the village should be based on village panchayats and village co-operatives, both of which should have adequate powers and resources to discharge the functions allotted to them."

నిన్న మొన్న చర్చలలో యీ ముక్క కూడా ఎత్తారు.

"A number of village co-operatives may form themselves into a Union. All permanent residents of the village whether owning land or not, should be eligible for membership of the village co-operatives, which should promote the welfare of its members by introducing progressive farming methods and improved techniques of cultivation and encouraging cottage industries. In addition to providing credit and discharging other servicing functions, it will arrange for pooling and marketing the agricultural storage and godown facilities for them. దీనిలో 'pooling of land' అనే ముక్క ఎలా వస్తుందో మనవి చేస్తాను.

"Both the panchayat and the co-operative should be the spearheads of all developmental activities in the village and, more especially, should encourage intensive farming with a view to raising the per acre yield of agricultural produce. The future agrarian pattern should be that of co-operative joint farming, in which the land will be pooled for joint cultivation, the farmers continuing to retain their property rights and getting a share from the net produce in proportion to their land.

Those working on the land whether they own the land or not will get a share in proportion with the work put in by them in joint farming; prior to the institution of Joint farming, service co-operatives should be organised సేవాసహకార సంఘాలు పెట్టమని దీని అర్థము. "This should be completed within 3 years." 3 సంవత్సరములలోగా మనము దీని ప్రకారము నడచుకోవాలి.

Even in this period wherever possible and generally agreed అంటే యీ మూడు సంవత్సరములలో [illegible] అంగీకరింపబడుతుందో అక్కడ దీనిని ఏర్పాటు చేయవచ్చు. Joint co-operative cultivation should be started by the farmers వ్యవసాయదారులే దీనిని చేసుకోవాలని కూడా. In regard to removal of uncertainty regarding land reforms and giving stability to the farmers ceiling should be fixed on existing and future holdings, intermediaries shoud be abolished, legislation should be completed by the end of December 1959 This does not mean ceiling on income Intensive cultivation, additional occupations will raise rural incomes Surplus land will vest in panchayats and managed by village co-operatives [illegible] వందఎకరాలుంటే, దానికి 50 ఎకరాలకు [illegible] మిగిలిన భూమి వ్యక్తులకు ఇవ్వకుండా Panchayats కు, village cooperative managements కు యివ్వాలన్నది ఒక ముఖ్యమైన [illegible] కంటె ముఖ్యమైన అంశము ఏమంటే 'A minimum floor price should be fixed reasonably in advance of the harvesting season' పంటకు ఇప్పుడు ధర ఒకటిస్తుంది. ఇదివరకు పంట [illegible] 'యింత' అని అంతకంటె తక్కువధర వుండకూడదని [illegible] నిర్ణయించాలి. 'State trading in wholesale purchase of food grains' అంటే ఎప్పుడైనా ధరపడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేయవచ్చును. Every effort should be made to bring uncultivated waste land into cultivation.' అనియున్నది. 'Central Government to appoint a Committee for land utilisations' యింకా—steps should be taken early by the State and Central Government అని వుంది. 'Congress Organisation should mobilise mass enthusiasm, arouse initiative and spirit of self-help in the millions of farmers'. ఇది అందరకు సూచించవచ్చును. దీనిని గురించి ఇంకను చెప్పుకోవచ్చును. ఇది నాగపూరు కాంగ్రెసు తీర్మానము యొక్క స్వభావము. ఇప్పుడు యీ తీర్మానముపై చాలా విమర్శలు వచ్చాయి. ఇప్పుడే విమర్శలను ఎదుర్కొనడానికి గల సమాధానము నాకు తెలిసినంతవరకు మనవిచేస్తాను. 'Too much dependence on nature and lack of irrigation' అంటే ప్రకృతిమీద ఎక్కువగా ఆధారపడడము. అది ఎట్లా అంటే వాన పడితే పడు తుంది లేకపోతే లేదు; అందువల్ల నీటిని నిల్వచేసుకునే ఏర్పాట్లు వుండాలి.

ఆ ఏర్పాట్లు గనుక లేకపోతే 'lack of irrigation' అవుతుంది. తరువాత 'lack of protection against flood, draughts and hests' అనగా వరదలనుంచి, తెగుళ్ళనుంచి సరియైనరక్షణ లేకపోవడము. వాటివిషయములో ప్రభుత్వము ఎక్కువశ్రద్ధ వహిస్తున్నది. 'Inadequate Communications' రహదార్లు తక్కువగా వుండడము, 'Capital invested for unit negeigible' అనగా ఒకవ్యక్తి తన భూమిపై పెట్టిన పెట్టుబడి హెచ్చుపంట పండించడానికి సరిపడకపోవడము మొదలగునవి కూడ మనము పరిష్కరించాలి. 'Land also is unemployed for a major part of the year'- మనుష్యులు ఏ విధముగా పనిలేకుండా వున్నారో అలాగే భూమిపైకూడ మనము రాబట్టుకోనవలసిన ఉత్పత్తి రాబట్టుకోనలేకపోతున్నాము. 'Un scientific cultivation practices' అంటే వ్యవసాయము చేయడానికి క్రొత్త పద్ధతులు ప్రవేశపెట్టలేకుండావున్నాము ఇంకా 'improved tools and implements, quality seeds, manures' కూడ మనకందరకు సరిగ్గా అందుబాటులో లేవు. పంట పండించినవారు తమ ఉత్పత్తిని మార్కెటుకు పంపించడానికి తగు రహదారి సౌకర్యములు లేవు అంతేకాకుండా ప్రజలలో ఎక్కువగా విజ్ఞానము కలిగించాలి. దీనినే వారు 'Lack of education'అన్నారు. వ్యవసాయము గురించి మన మిత్రులు వ్యవసాయ మంత్రిగారయిన శ్రీతిమ్మారెడ్డిగారిచే ప్రచురింపబడే "పాడిపంటలు" magazine ను చదువుకొనేవారు ప్రజలలో నూటికి ఎంతోమందిలేరు నా ఊహ ఏమంటే మనకు ఎదురుగావున్న Joint Co-operative Farming, Collective Co-operative Farming అనేవి పునాదిసిద్ధమైన విషయాలు వాటిపై నా అభిప్రాయాలు మనవిచేస్తాను- Joint Co-operative Farming మన ప్రధాన ఆశయమని కార్యక్రమమని మన ప్రధాన మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పుతున్నారు నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలుకూడా చెప్పుతున్నాయి. Collective Farming మన దేశములో అమలులోనికి తీసుకొని రావడానికి వీల్లేని features కొన్ని వుండడమువల్ల, మనము వాటిని State Policy క్రింద experiment చేయవలసి వుంటుంది. దీనిలో ముఖ్యముగా 'dividend distributed on the work contributed and no share for land or resources' అంటే భూమికి collective farmingలో వాటావుండదు, కష్టపనికే వాటావుంటుంది ఇంతవరకు ప్రపంచములో వచ్చిన అనుభవము ఏమంటే ఎక్కడయితే collective farming అమలులోనికి వచ్చిందో అక్కడవున్న State control లో ఎవరు ఎంత పండించాలి? ఎంత అమ్ముకోవాలి? State కు ఎంత deliver చేయాలి? అనే restrictions వుంటాయని తేలింది. కనుక ఆపద్ధతి మనకు అంత రుచించడములేదు. అక్కడ undemocratic set-up వుంది. మనము

democracy మీద ఆధారపడుచున్నాము. Co-operative farming లో Social Justice వుంది కాబట్టి దానిని మనము అంగీకరించాము It reduces inequality in wealth, does away with exploitation, develops a spirit of co-operative self help and equality. మనము మరొక ముఖ్య విషయమును గమనించాల్సివుంది It is responsible for high cost in the heavy investment of fixed capital in the draught cattle and implements which lie over idle over a considerable period' అనికూడ అన్నారు. ఇప్పుడు సమస్య మనుష్యుల వలె భూమి నిర్జీవమైన పదార్థము అయినప్పటికి దానికి ... వ్యవసాయము strategic importance గల వృత్తిగా ఎందుకు పరిగణించామో దీనినిబట్టి తెలుస్తుంది. ఈ భూమిని 'unorganised set-up of individuals' కు వదిలిపెట్టితే మనము కోరినటువంటి ఫలితాలు మనకు రావని ... అధ్యక్షా! మనకు దేవుడు యిచ్చిన పదార్థము ఒక్క ... అది 'large work potential' లేక దేశ అధికజనాభా ... వారి ఇప్పుడు ఈనాగపూర్ నిర్మాణంపై పెద్దపెద్ద ఫిరంగులు ... దేశములో ఒకానొక కాలములో గొప్పవారనిపించుకున్న వ్యక్తులుగూడ ఎంతో చేతనో రః 'Co-operative farming' మీద చాలాఅపోహలను ... మనది ప్రజాస్వామ్యవిధానము. కనుక వ్యతిరేక అభిప్రాయములుగల వ్యక్తులు చెప్పే విషయాలను మనస్సులో వుంచుకొని ఆవ్యక్తులకు మనము సమాధానము చెప్పుకొనవలసి వుంటుంది. దీనినిగురించి మనము కొంచెము ఆలోచిద్దాము. The economics of state can be attained by peasant economy through service co-operatives అని అన్నారు. ఉత్పత్తి అధికము చేయు దానికి service co-operatives వుంటే చాలును. ఇంకా Government can experiment in cultivable waste lands అని అన్నారు. అంటే సాగుకు లాయకే అయిన భూదానయజ్ఞములో వచ్చే భూములు, బంజరు భూముల Co-operative farming క్రింద చేర్చి experiment చేయమన్నారు. induvided Co-operatives appeal only to landless. దీని అర్థమేమంటే భూమి లేనటువంటివారికే యిది ఆకర్షణీయంగా వుంటుంది గాని మిగిలినవారికి వుండదు.

Securing intelligence and discipline will be a problem. క్రమశిక్షణ ఉండదు; వీరికి తెలివితేటలు మప్పడం కష్టమవుతుందని కూడా అన్నారు.

Labourers and farmers who accept to pool will develop tendencies and demand redistribution of land.

మొట్టమొదట ఉత్సాహముగా అందరూ కలిసినప్పటికీ తరువాత వారిలో బేదాభిప్రాయములు వచ్చి "మా భూమి తిరిగి యిచ్చివేయాలి" అని అడుగుతారనీ; ఇది self-regulating system కాదనీ, అందుచేత చాలా preparation, supervision, capital expenditure, outstanding leadership కూడా కావలసి వుంటుందనీ, యివన్నీ మనకు లేవు కనుక యిది వద్దనీ అంటారు తరువాత పల్లెటూళ్లలోని వారు విద్యావంతులుకారు, వారికి అనుభవములేదు, కూలీలందరిని ఉద్యోగస్తులద్వారా పని చేయించాలి కనుక యిదంతా bureaucracy అయిపోతుంది, అందుచేత లాభం లేదన్నారు. రైతులకి self-employment - అంటే తనకితాను ఉద్యోగం యిచ్చుకోవడం అంటే తను పొలంవెళ్లి దున్నుకోవడం - అది పోతుందని ఒక వాదన. చాలా కఠినమైన పదములనే ఉపయోగించారు Slavery అనీ, compulsion ద్వారా చేస్తారనీ, administrative talent మన దేశంలో లేదనీ, యింతా చేసి యిదంతా కమ్యూనిజాన్ని మెల్లగా ప్రవేశపెట్టే యత్నమనీ వారు విమర్శలు చేశారు. ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇది ప్రపంచంలో ఎక్కడైనా జరిగిందా లేక మనమే మొదలుపెట్టామా ? సరే. రష్యా వగైరా దేశములలో వున్నది యీ పద్ధతి : Joint farming కాకపోయినా collective farming వున్నది. ఈ రెండింటికి మధ్య కొన్ని common features వున్నమాట నిజమే. అసలు co-operative farming ను బాగా experiment చేసినది ఇజ్రాయేలుదేశము. ఇజ్రాయేలుదేశములో మూడు రకా లున్నాయి.

1. Khibutzu or collective farming ;

2. Moshav or co-operative small holders settlement;

3. 'మొషాయిఫ్' 'షిటూఫీ' యీ రెండింటికి కలిపిన వ్యవహారం. ఇక్కడ తమరిని అన్ని వివరాలలోకి తీసుకుని వెళ్ళడానికి కాలవ్యవధి లేదు కనుక ఒకటి చెబుతున్నాను. మొషావ్ అంటే co-operative farming కనుక దానికి వున్న features మాత్రం తమకు మనవి చేస్తున్నాను.

In Moshav all produce is marketed and all supplies are purchased collectively and to a limited extent production is also co-operative. It is based on the individual family unit. Co-operation in actual production is usually limited to the common ownership of heavy equipment which is rented to individual members whenever they require it.

ఈ 'మొషావ్' పద్ధతి అంతే.

Full play is given to individual initiative and only a minimum measure of control is exercised by the elected organ.

ఇంక మిగిలిన విషయాలు నేనిప్పుడు [illegible] చెప్పి విసిగించ[illegible] లేదు. అయినప్పటికి ఎంతగానో దీనిని విమర్శించిన [illegible] రాజ గోపాలాచారిగారు ఒకరు. మిగిలిన చిన్నవారందరిని [illegible] పెడదాము. శ్రీ మంత్రిగారు మొట్టమొదట [illegible] అన్నారు [illegible]. "శ్రీ జవహర్లాలుగారు [illegible] పార్లమెంటు [illegible] 'voluntary, no compulsion' అన్న ముక్కలు అన్నారు. [illegible] ఒక stroke తో పోయింది" అన్నారు. ప్రముఖులలో శ్రీ [illegible] గోపాలాచారి గారు consistent గా ప్రతి వారమూ దీనిని గురించి [illegible] జరిగింది వారి విమర్శలనాస్తే [illegible] వారి [illegible] కొంచెం మార్చుకుంటే [illegible] Rural Voice అనే పేపరులో వారు వ్రాసిన వ్యాసములోని quotation [illegible]

"All the adverse comment I offered against co-operative experiment was with reference to the proposal that what is called surplus land taken out of holdings to which the ceiling is applied, should be transferred from the previous owner-management to the newly-formed co-operative body of men who had no previous title to the land."

వారి విమర్శ మూడవవంతు భాగం మీద మాత్రమే. "మిగులు భూమిని అసలు వారి దగ్గరనుంచి తీసి అనుభవములేని వారి చేతులలో పెట్టడమే నేను వ్యతిరేకిస్తున్నాను" అన్నారు.

"I did not at any time oppose the voluntary co-operative cultivation or service co-operatives to be organised by small peasants whose holdings are uneconomical in size."

అంటే దేశంలో నూటికి 90 వంతులు అయిపోయింది. Uneconomic అనే ప్రాతిపదిక పెడితే కొంచెం హెచ్చుతగ్గుగా 10% కూడా వుండదు Ceiling పెడుతున్నాము కనుక ఆ పదిమంది కూడా మనలో కలిసిపోతారు. ఆయన విమర్శ కూడా చాలా పరిమితమైన మార్గంలో చేయబడినది. కాని total position కాదనే సంగతి కూడా మనం దృష్టిలో పెట్టుకోవలసివున్నది. రెండవ ప్రణాళికలో co-operative farming కి ఒక ప్రధానమైన స్థానం

కల్పించారు. ఇంకా Co-operative Planning Committee అని 1950 వ సంవత్సరంలో కూడ వుండేది

"The co-operative society is the most suitable medium for the democratisation of economic planning as it provides the local unit which can fulfil the dual function of educating public opinion in favour of the plan and executing it."

ఇది ఎప్పటినుంచో పారంపర్యముగా వస్తున్నది. అందువల్ల యీ విమర్శలు అంత ఆలోచించవలసినవి కావు. వీరు చేసే యింకో విమర్శ వుంది.

"With a measure of discipline, mutual aid and mutual co-operation, the co-operative unit will collapse." అని అన్నారు అసలది వచ్చేపోతుందట! అయితే దేశములో యీరోజున ఎన్ని రకాల సహకారసంఘాలున్నాయో చూడండి Credit societies, Marketing, Consumer, Multi-purpose, Industrial, Training Construction, Better living, Women's societies, ఈ విధముగా యున్నిరకాల సహకార సంఘాలు నడుస్తూవుంటె, 400 కోట్ల రూపాయల పెట్టుబడిలో పనిచేస్తుంటే, నూటికి 20 మంది సహకారోద్యమంలో సభ్యులుగావుంటే, యిట్టి సహకార ఉద్యమంలో Joint co-operative farming అని నేను చెప్పాను. దానిని ప్రవేశపెడితే, "ఇండియాలో విప్లవంవస్తున్నది. Totalitarianism రానున్నది నెహ్రూ totalitarian అయిపోతున్నాడు. He cannot become a Pope" అన్నారు. రోమన్ కేథలిక్కు చర్చికి ప్రధాన అధికారి పోపు. అందుచేత He cannot become a Pope అనే ముక్క కూడా ఉపయోగించారు అంతదూరం దీనిమీద విమర్శచేయడంలో యేమీన్యాయం లేదని మనవిచేస్తున్నాను. ఇంతకూ శ్రీ నెహ్రూగారు assurance యిచ్చారే! Co-operative movement cannot be an extension of bureaucracy అని స్పష్టంగా చెప్పారు. నిన్న పార్లమెంటులో కూడా చెప్పారు అందువల్ల మనం చేయదలచుకున్నదల్లా నాగపూర్ కాంగ్రెసు తీర్మానమును అమలు జరుపడమే As Congressmen we are bound to do it అది ప్రవేశ పెడతాం ఎక్కడైనా regional variations వుంటే వుండవచ్చు. కాని అసలు ప్రధాన సూత్రప్రాయంగా అది చేయక తప్పదు. అందులో మనం ప్రజాస్వామ్యయూపంతో వున్న Socialistic pattern of society ని దేశంలో ప్రారంభిస్తామనే నిర్ణయానికి వచ్చిన తరువాత యీ విషయంలో ఒక వేళ adventure అయినప్పటికీ కూడా మనం వెనుకంజ వేయవలసిన ఆవశ్యకత లేదనీ ముందంజ వేయవలసినదనీ తమకు మనవి చేస్తున్నాను. ఇది

ఊరికే జరిగేపని కాదు. దానిని [illegible] చూడాలి. ఇవ్వాళ చైనాలో జరుగుతున్నదంటే అక్కడి ప్రభుత్వం [illegible] మాత్రమే — వారు అనుకున్న కార్యక్రమమును [illegible] పోవచ్చు. అది కార్యరూపం దాల్చడానికి [illegible]. [illegible] భాగాన్నయినా మన ప్రజాస్వామ్య పద్ధతిలో [illegible]. మన దేశక్షేమానికి మనకున్న ఆదాయాన్ని, వస్తువులను [illegible] గించుకోకతప్పదు. అందుకే మొన్న [illegible] ప్రధానమంత్రిగారు యేమి చెప్పారు? 'Together we plough and together we grow' అన్నారు. మనం అంతా వెళ్ళి వ్యవసాయం [illegible]. Together we grow అంటే పంటే పండిస్తామని కాదు [illegible]. [illegible] చెట్టు క్రింద మరొకడు కనింత చెట్టుక్రింద [illegible], [illegible] పల్లమూ వద్దు. మధ్యరకంగా మన దేశాన్ని [illegible] మనది.

"To go ahead with deliberate speed to co-operative farming, Government seeks to introduce agrarian reforms, co-operation and devolution of functions to village units." అని మనందరి తరఫున మన ప్రధానమంత్రిగారు [illegible] తటస్థించింది.

శ్రీ నెహ్రూగారు తమ ఉపన్యాసములో చెప్పిన విషయాలు [illegible] తమకు తెలిసినవే. వారు collective farming [illegible] చెప్పారు. మన దేశంలో మనం co-operative joint farms—service co-operatives పెట్టుకుందాం అన్నారు. Service co-operatives [illegible] ములు [illegible] యిచ్చాము. మనం దానిని start చేసి [illegible] Joint farming మొదలుపెట్టి ముందుకు పోతేమా అనే విషయం చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : సర్వీసు కో-ఆపరేటివ్ అంటే ఏమిటి ?

శ్రీ కె. వెంకట్రావు : Marketing Societies, Supply Societies మొదలైనవన్నీ, రైతులకు కావలసిన పదార్థాలు supply చేయడం, వారు పండించిన పంట అక్కడకు పంపించడం ; వారికి కావలసిన సామగ్రిని ఇవ్వడం వీటన్నిటిని Service Co-operatives అంటారు. ఇం [illegible] credit, irrigation facilities, distribution of manure and seeds and marketing produce మొదలైనవన్నీ Service Co-operatives క్రిందికే వస్తాయి.

నెహ్రూగారు చెప్పిన ఆఖరు విషయాన్ని మనవిచేస్తున్నాను.

If these service co-operatives spread all over the country with joint farming here and there, the example and the results flowing from that, the joint cultivation would be the greatest argument in favour of it. The objective should be reached naturally with the approval and consent of the farmer.

ఈ రెండూ base గా పెట్టుకొని మనం కృషి చెయవలసిన న్యాయం ఉన్నది. మొన్న పాశ్చాత్య పత్రికలలో "Big leap forward" అనేముక్క వింటున్నాము. ఈమధ్య రాజీనామా ఇచ్చిన చైనా ప్రెసిడెంటు మావుటుసే ఈసంగతి చెప్పారు. "Big leap forward" అని వారు చెప్పిన విషయాలేమిటో Peking Review-6th January 1959 లో ఉన్నాయి.

"Eight points of Charter for agriculture:

1. Irrigation.
2. Fertilisers.
3. Deep ploughing and soil improvement.
4. Seed selection.
5. Close planting.
6. Plant protection and control of plant diseases and pests.
7. Tool reforms, and
8. Good field management."

ఇప్పుడు నేను చెప్పిన విషయాలలో ఇవిఅన్నీ ఉన్నాయి. దానిని ఆ భాషలో అనాలా "Big leap forward" అనండి; లేదా గోదావరినదిని పర్లించినట్లు ఆ ప్రవాహం ప్రవహించినట్లు దేశాన్ని వెల్లువిరువ చేసేటట్లు చేసి, ఈ నూతనమైనటీరు దేశంలోఉన్న ప్రతివ్యక్తిలోనూ కలిగించడమే మా యొక్క కార్యక్రమమని తమకు నేను మనవి చేస్తున్నాను ఏదేశమైనా అలాంటి గొప్పవిషయంలో, పరిమితమైన కాలంలో, ఆదర్శపూర్వకంగా వెళ్లాలంటే Revolutionary drive of the masses లేకుండా జరుగదు. అది మనం సాధించాలి. దీనిమీద నమ్మకమున్న ప్రతివ్యక్తి, ప్రతి పౌరుడు మనకు సహాయపడాలి. దీనికి తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుంది. చేసిన సంగతులను ఎప్పటికప్పుడు ఈ సభవారిముందుకువచ్చి చెబుతాను. New kind of technique and new kind of action - ఈ రెండు విషయాలనే పరిశీలనగా చూడాలి. ఇప్పుడు ఈ దేశంలో క్రొత్తగా ఏర్పడిన factory, mine, farm, railway, highways, school, hospital, nursery,

theatre మనయొక్క spiritual and cultural life of the people ను పైకి తీసుకు వస్తున్నాయి. ఈ [illegible] మన ప్రజానీకంలో అభిలషించుచున్నను. [illegible] ముందుకు తీసుకొనివచ్చి [illegible] గదు అందుకే శ్రీ [illegible] ఛత్రపతి పద్యం పలుసు. [illegible] మందిరమూ, [illegible] మానులకుచున్, [illegible] ప్రజ్ఞానిధుల్ [illegible] ఈ అనుకొన్న [illegible] వస్తే లాభిస్తుందని మనవి చేస్తున్నాను.

మూడు విషయాలు ఈ వర్షంలో నా మనస్సుకు [illegible] కష్టం కలుగచేసిన విషయాలకు సమాధానం చెప్పదలచుకున్నాను.

రాములుగారు కళా వెంకట్రావుగారు అని [illegible] లంటే వారికి కోపమని చెప్పారు. [illegible] కళా వెంకట్రావుకు వారసులు [illegible] ఆయన ignorance లో ఈ మాటలు [illegible] లేదు. కాని గాంధీ ఆత్మహత్య చేసుకొనేవాడు [illegible] అసలు మొట్టమొదట గాంధీగారికి ఆ compliments [illegible] అసలు గాంధీగారియొక్క follower అయి, Gandhian technique కు principles కు ఆయన life లో subscribe చేసి ఉంటే, [illegible] అయినా చేయదలచుకొంటే చేయుటకు వచ్చునేమో [illegible] విరళమైనటువంటి స్వాభావిక నేరాన్ని గాంధీ ఆత్మగా [illegible] అనే విమర్శ చేయడం, న్యాయం కాదని మనవి చేస్తున్నాను

రెండవవ్యక్తి నామిత్రుడు శ్రీ కేశవరెడ్డిగారు. అన్ని విషయాలు మాట్లాడారు. బాగానేఉంది "కళా వెంకటరావుగారు మంత్రిగా రికార్డు కాలదోషం పట్టిం"దని ఆయన చెప్పారు. నిజమే వారి 80 సంవత్సరాలు, అధ్యక్షుల వారికి 80 సంవత్సరాలు వచ్చాయి. [illegible] కాలదోషం పట్టితే వీరికి పడుతుందా? నా జీవితంలో కాలసర్ప దోషం పట్టలేదని ఎంతో వినయంగా మనవి చేసుకొంటున్నాను. కాలసర్ప దోషమంటే రావలసిన మరణమన్నమాట. నన్నేమీ మింగెయ్యలేదు. 80 సంవత్సరాలు సురక్షితంగా వచ్చాను. ఇప్పుడు ఇంకో 5-6 సంవత్సరాలు ఇట్లాగే కాలం గడుస్తుందని నమ్ముతున్నాను.

నా మిత్రులను కూడా కాలసర్పానికి లొంగవద్దని మనవిచేస్తున్నాను ఇంకో మాట కూడా అనవసరంగా అన్నారు. ఏదో కార్యక్రమం సరిగా చేయడంలేదు. సిగ్గుపడాలని చెప్పారు. ఎవరు సిగ్గుపడాలి అని వారినే తిరిగి ప్రశ్న వేస్తున్నాను. కలకత్తా కాంగ్రెసులో మీరుకూడా ఉన్నారు అధ్యక్షా! కాంగ్రెస్ openings ముందు రాత్రి ఒక సంఘటన జరిగింది. గాంధీగారు తమ ఉపన్యాసంలో పేరు చెప్పకుండా ఒక్క విషయం చెప్పారు "Gentlemen who cannot keep to their words for 24 hours" అని చెప్పారు 24 గంటలుకూడా తాము ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకోలేని వ్యక్తులు అని ఒక పెద్దమనిషిని గురించి మనవి చేశారు. అదే నేను వారికి ఇవ్వబోయే బహుమతి. వారు సంతకం పెట్టిన Election Manifesto ను గంటలలో కాకపోతే రోజులలో మరచి పోయి, ఈ భావాలలోకి వెళ్ళడం న్యాయమైన విషయం కాదని వారికి మనవి చేస్తున్నాను. ఇంకో విషయం కూడా వారన్నారు నా మిత్రుడు శ్రీ సంజీవయ్యను గురించి "రజా- పదువలె" అనేపదం ప్రయోగం చేశారు. అసలాయన మాట్లాడినప్పుడు చెప్పడం బాగుంటుంది; అది తర్వాత చెప్పడం న్యాయమైన విషయం కాదు. నేను శ్రీ సంజీవయ్యగారి తరఫున మాట్లాడ వలసిన ఆవశ్యకత లేదు. కానీ నేను వారికి మనవిచేసే విషయ మేమంటే శ్రీ సంజీవయ్యగారు నేను ఎరుగున్నంతవరకు రజాకార్లకు వేరుపురుగు.

శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డిగారు కొంత "జేహోష్" లో మాట్లాడారను కొంటాను. పెద్దమనుష్యులు ఉండేచోట సభావేదిక మీద బాధ్యతాయుతమైన రంగంలో సమయస్ఫూర్తితో మాట్లాడటం ఇంతవరకు నేర్చుకోకపోవడం చాలా విచారకరమైన విషయం. × × × ×

× × × ×

× × × ×

× × × ×

× × × ×

× × × ×

× × × ×

× × × ×

× × × ×

× × × ×

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా!......

× Expunged as ordered by the Chair.

శ్రీ కె. వెంకట్రావు [illegible] గూడదు సార్ !

Mr. Speaker : If you do not yield

శ్రీ జి. లచ్చన్న Point of order, sir [illegible]

మిస్టర్ స్పీకర్ : [illegible] yield [illegible] దానిపైన final ruling యిచ్చే [illegible]

Sri B. Sriramamurty (Vijayanagaram) : Point of order sir !

మిస్టర్ స్పీకర్ : [illegible] Point of order అంటే ఏమి , [illegible] శ్రీ బి. శ్రీరామమూర్తిగారు [illegible] smart member, youngman, విద్యార్థి కాంగ్రెసులో [illegible] సంబంధము ఉన్నది. అందుచేత [illegible] point of order [illegible], ఏ రూల్సు క్రిందకు వస్తుందో తెలుసుకోని [illegible] Point of order అన్నది చాలా జాగ్రత్తగా ఆలోచించి raise చేయాలి. [illegible] పోతే I shall deal it as an obstruction to the House [illegible] ఉంచుకొని point of orders raise చేయండి.

× × × ×
× × × ×
× × × ×
× × × ×
× × × ×
× × × ×

Mr. Speaker : All that conversation would be expunged from the records.

× × × ×
× × × ×
× × × ×
× × × ×

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భువనగిరి) : అధ్యక్షా ! మంత్రిగారు యింకో విషయమునకు వెడితే బాగుంటుంది.

× Expunged as ordered by the Chair.

శ్రీ. కె వెంకట్రావు అడ్డు వస్తుంటే నేను ఏం చేయను? నాకు ఇంతవరకు బెల్ రాలేదు. అది రానంతవరకు నాకేమీ పరవాలేదు.

మిస్టర్ స్పీకర్ : Personal attacks రానివ్వకండి.

శ్రీ కె. వెంకట్రావు : చూడండిసార్, ఎంతవరకు మాట్లాడేరో.

میں مادھو راؤ جی کا شکریہ ادا کرتا ہوں انھوں نے جن باتوں کے
بارے میں اپنے بھاشن میں سوچا دی ہیں ان پر ضرور سوچ کیا جائیگا۔

మిగిలిన విషయాలను తీసుకుని ఒక్కొక్క దానికే సమాధానం చెబుతాను. వ్యక్తుల పరంగా జవాబు చెబితే ఆలస్యం అవుతుంది. రెవెన్యూకోడ్‌ను కోడిఫై చేయాలని ఒక సూచన వచ్చినది. Integration of Acts పూర్తి కాగానే బోర్డు Standing Orders అన్నిటిని codify చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది పంచాయితీలకు land revenue collections ఇవ్వాలనే దానికి ఇంతకుముందే సమాధానము చెప్పాను. మన పంచాయితీబిల్లులో ఆ సూత్రమును అంగీకరించింది. వారికి కొంతభాగం ఇవ్వడంగురించి, ఈ వసూళ్ళు వారిద్వారానే చేయించడం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తరువాత though full assessment should not be imposed on religious inams it is being imposed అని అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి చట్టం ప్రకారము రెలిజియస్ ఈనాములకు exclusion లేదు. సర్వీస్ ఈనాం అక్టుక్రింద full assesment చెల్లించవలసిందే! తగ్గించడానికి వీలులేదు.

Collection of second crop charge on Inam lands గురించి మాట్లాడారు 57/ప Revenue D 28-3-58 సర్క్యులర్ క్రింద ఇటువంటిది జరుగకూడదని ఉత్తర్వు వెళ్ళింది ఉత్తరువు వెళ్ళడమే కాకుండా, ఎక్కడైనా పొరపాటున ప్రభుత్వం వసూలు చేస్తే ముందు శిస్తుక్రింద గాని, లేక refund చేయుటగాని జరుగవలసి యున్నదనికూడ ఆర్డర్లు వెళ్లాయని మనవి చేస్తున్నాను తరువాత Ex-Jagir areas collections should be limited to 2 or 3 years. అన్నదానికి నిన్ననే మనవిచేశాను. దీని విషయం ఆలోచించుటకు, ఈ Ex-Jagir areas లో ఉన్న collections ప్రభుత్వం నిలుపుదల చేసినది. దానిలో land revenue, పాతబకాయిలు నిలుపుదల చేయడానికి కూడ ఉన్నది. ఆవిధముగా లేదని కొంతమంది అనుకొన్నారు. దానిపై తుదినిర్ణయం జరుగుతుంది. Law లో అంతా చెప్పడంకంటె, ఇంములో ఉన్న అసందర్భాలు అన్ని యోచించి ఆర్డర్లు issue చేయబడతాయి. Land revenue receipts, ఆంధ్రలో ప్రవేశపెట్టిన విధముగానే తెలంగాణాలోకూడ ప్రవేశపెట్టబడతాయి. ఇక కరప్షన్ గురించి చాలామంది మాట్లాడారు. ఈ కరప్షన్

వర్గించడానికి మూడుమార్గాలు ఉన్నవి. 1) Pass Book (2) Blue receipt with standard Nos and thirdly reading the demand list in the Village అని ఇదిరగా [illegible] Land Revenue should be replaced by agricultural income Tax అని కొందరు అన్నారు. దీనినిగురించి [illegible] అని చూశాము. Land Revenue [illegible] agricultural income tax వస్తే ఇప్పుడు వచ్చేదానికి [illegible] ఉన్నది హైదరాబాదులో పూర్వం [illegible] tax [illegible] వసూలు అయ్యేవి. ఇప్పుడు సీలింగ్సు [illegible] agricultural Income tax వేయడం అనేది [illegible]. Lift remission in Telangana గురించి చెప్పారు కొందరు [illegible] 5% [illegible] దీని విషయములో తెలంగాణాలో, ఆంధ్రలో ఉన్న [illegible] చేయబోతున్నాము. మొత్తంమీద lift అనేది లేదు

పదకొండుకోట్ల రూపాయలు పన్నుల్రింద వసూళ్ళు చేస్తున్నారు ఇందులో, రూరల్ ప్రాంతముల అభివృద్ధికొరకు. [illegible] ఖర్చు పెట్టడం లేదనే విమర్శ వచ్చినది. బడ్జెట్టు లెక్కల ప్రకారం గుంచినట్లయితే, 36 కోట్లు రూపాయలు గ్రామీణప్రాంతాల అభివృద్ధికొరకు ఖర్చు పెట్టబడుతున్నది. మనం తెచ్చుకొనే రెవిన్యూ ఆదాయం [illegible] కోట్లు పైచిల్లరకు ఎక్కువ ఖర్చు పెడుతున్నాము అనేసంగతి తమకు మనవిచేస్తున్నాను. [illegible] Grant of Takkavi loans to applicants holding property without Patta. గురించి కొందరు చెప్పారు. ఈవిషయంను గురించి విచారణలో ఉన్నది ప్రభుత్వం చర్య తీసుకొంటున్నది. తరువాత the valuation of lands should be suitably revised అని చెప్పారు. దానిగురించి తెలంగాణా [illegible] తెలుపుచేసి ఆర్డర్లు issue చేశారు. 1939 లో ఉన్నటువంటి ఖరీదుకు అన్వేషించి, [illegible] వంతో కలిపి ఆలెక్కలు తయారుచేశారు. దీనివిషయము [illegible] మనవిచేశాను.

There should be only one channel for grant of rural credit గురించి కొంతమంది మాట్లాడారు. ఇది కోఆపరేటివ్ ద్వారా కాకుండా, ఎవరో ఒకరిద్వారా జరగాలని అన్నారు. ఇదికూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తరువాత availability of Takkavi Manual గురించి. 5 వేల కాపీలు అచ్చు వేయిస్తున్నాము. త్వరలో supply చేయబడుతుంది. అవసరంగా కావలసినవారికి, మదరాసునుంచి తెప్పించి యివ్వబడింది.

Wells subsidy scheme ను ఎస్టేటు ప్రాంతములలో కూడా వర్తింపచేయవలెనని ఉత్తరువులు వెళ్లాయి

Assignment of land : Rules of assignment already provide that land assigned to landless poor peasants are inalienable. ఇవి అమ్ముకొనే హక్కు ఉండదు. ఆంధ్రదేశంలో ఇచ్చిన భూమి వివరాలు ఉన్నాయి. అయితే తెలంగాణాలో ఇచ్చినదానిని గురించి స్టే ఆర్డర్ ఉండడంచేత అందలి వివరాలు రాలేదు. త్వరలోనే ఆ వివరాలు కూడా తెలియచేస్తాను.

Rehabilitation of persons displaced by Nagarjunasagar Project : నాగార్జున సాగర్ బోర్డువారు కొన్ని తీర్మానాలుచేశారు ప్రభుత్వం వాటిని పరిశీలనచేస్తున్నది ఎక్కడైనా అన్యాయం జరిగితే రెక్టిఫై చేస్తున్నాము. మిగిలిన భూముల పంపకాలకు లాండ్ కమిటీలు పెట్టారు ఇదివరలో లాండ్ కమిటీల రికమెండేషన్ ఉంటే సహజముగా ప్రిఫరెన్సు ఇవ్వక తప్పదు.

Co-operative farming in Kolleru lands : కో-ఆపరేటివ్ ఫార్మింగ్ గురించి 30, 40 నిముషాలు చెప్పాను

Drought conditions, heavy rains, failure of crops in Tiruvur taluk, Krishna District : దీనికి సంబంధించిన రిపోర్టు గవర్నమెంటుకు రాలేదు. టెక్కలి, పార్వతీపురం, ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలో పంటలు పోయినవని గవర్నమెంటుకు రిపోర్ట్ వచ్చింది. నరసన్నపేట తాలూకాలో కూడా చాలా చోట్ల పంటలు పోయాయని రిపోర్టు వచ్చింది. దానిని గురించి గవర్నమెంటు చర్యతీసుకుంటుంది.

Failure of crops in other parts of Srikakulam District : ఎస్టిమేటెడ్ లాస్ గురించి తెలిసిన తరువాత వారికి కూడా సహాయంచేయడం జరుగుతుంది.

ఏజన్సీ ప్రాంతములలో పన్ను వసూలుచేయడం : భద్రాచలం. ఎల్లవరం తాలూకాలలో దీని విషయంలో ప్రయత్నంచేశాము. ఎల్లవరం తాలూకాలో ప్రజల వద్దనుంచి హెచ్చు సహకారం రాలేదు. ఇపుడు ఒక సెంట్రల్ ఆక్టును రిపీల్ చేయాలి. దీనిని గురించి కూడా శాసనసభకు బిల్లు తీసుకొనివస్తాము పాత బకాయిల గురించి చెప్పారు. ఎంత బకాయో తెల్సుకొన్న తరువాత

దానిని గురించి ఆలోచించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాశాము. వారి జవాబు వచ్చినతరువాత ఆలోచిస్తాము.

Levy of full assessment on newly notified inams : దీనిని గురించి ఇదివరకే సర్క్యులర్ ఇచ్చాము. 'Cultivable land is not cultivated land,' అన్నటువంటి డిస్టింక్షన్ తప్పు అని ప్రభుత్వం అభిప్రాయం. దానిని గురించి చర్యతీసుకుంటాము.

Tenancy rates in lands declared as evacuee property : తహశీల్ దార్ హక్కు తీసివేయుచున్నారు. సమగ్రమైన శాసనంచేసే సమయంలో దీనిని గురించి అవసరమని భావిస్తే ఆలోచించుకోవచ్చు.

Ejectment of protected tenants in Telengana : Declaration of properties ఇచ్చారు. దాని ప్రకారం 93 వేల ఎకరములు ఖమ్మం జిల్లాలో వస్తాయనుకొన్నారు. కాని చాలా కొద్దిభూమి మాత్రమే 900 ఎకరాలో, 1000 ఎకరాలో వచ్చాయి. దీనిని గురించి శాసనం పాస్ చేసినపుడు further alienation ను ప్రొహిబిట్ చేస్తూ శాసనం చేయలేదు. అందువల్ల భూస్వాములు వారి రైటును ఎక్సర్‌సైజ్ చేసుకున్నారు. అందువల్ల నికరంగా వచ్చిన భూమి చాలా తక్కువ మాత్రమే.

There should be provision for taking over of fallow lands : లాండ్ మేనేజ్‌మెంటు బిల్లు గురించి ఆలోచిస్తున్నాము.

Alternate employment for surveyors who are being disbanded : సర్వే సెటిల్‌మెంటుల గురించి కొందరు చెప్పారు. 970 గ్రామాలకుగాను 967 గ్రామాలలో పూర్తిఅయినది. కొన్ని లోపాలున్నాయని చెప్పారు. వాటిని రెక్టిఫై చేస్తాము. క్రొత్తగా సర్వేపని కూడా చేయవలసి ఉన్నది. నాగార్జున సాగర్ ప్రాంతంలో చేయాలి. భద్రాచలం నూగూర్ మొదలయిన తాలూకాలలో సర్వేపని ఉన్నది. తెలంగాణాలో సర్వే యూనిట్లను కొన్ని పూర్తిచేయాలి. సర్వేపార్టీవి పర్మనెంటు పోస్టులు కావు. కాని వాళ్ల సహాయం చేయడానికి ఏ విధమైన అభ్యంతరమూ లేదు.

Settlement of ex-Jagir, villages in Telangana area. ఏమైనా డిఫెక్ట్సు ఉన్నట్లయితే రెక్టిఫై చేయడానికి డిటైల్డు ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము. కలెక్టివ్ యాక్షన్ కావాలంటే ప్రభుత్వం చర్యతీసుకుంటుంది. ఇండివిడ్యువల్ కేసెస్ అంటే ఎం. ఎల్. ఎ. రిప్రజెంట్ చేస్తే ప్రభుత్వం చర్యతీసుకుంటుంది.

Cost of boundary pillars and hired labour: సర్వేకు అయ్యే ఖర్చు రైతుల దగ్గర నుంచి పుచ్చుకోవద్దని చెబుతున్నారు. రైత్వారీ గ్రామాలలో ఎలా పుచ్చుకొంటున్నారో ఇక్కడా అలాగే పుచ్చుకుంటున్నారు. బౌండరీ పిల్లర్సు ఖరీదు, వాటిని పాతడానికి కూలీలకు ఇచ్చే డబ్బు, సిబ్బందికయ్యే ఖర్చులో ౪౩ శాతం ఇవి మాత్రమే ప్రజల వద్ద నుంచి వసూలుచేయబడుతాయి.

మైనర్ ఇరిగేషన్ పనులకు గాను యీ సంవత్సరం రు. 8 9 3 లక్షలు కేటాయించబడింది. ఈ మొత్తం యీ నెలాఖరులోగా ఖర్చుచేయాలి. వచ్చే సంవత్సరం ఇంకా హెచ్చు మొత్తం కేటాయించబడుతున్నదని మనవిచేస్తున్నాను. తక్కావీ అప్పులు, ఎర్ర కాలువలను గురించి నేను యిచ్చిన నోట్‌లో 72,53 పేరాగ్రాఫ్‌లలో చెప్పాను.

Difficulties in the grant of Taibandi : తైబందీని మార్పు చేయడానికి చర్యతీసుకోబడుతున్నది. స్టాండర్డయిజ్ చేస్తున్నాము. దాని ప్రకారంగా జరుగుతుంది.

Achukattu charges in Telangana : అచ్చుకట్టు భూముల పైననే అదనపు పన్ను వేయవలెను కాని ఆస్మానీ భూములపై వేయకూడదని చెప్పారు. దీనిని గురించి ఆలోచించబడుతుంది.

గిర్మాపూర్ కేస్ గురించి వ్రాసి పంపారు. ఏది జరిగేది ఇప్పుడే చెప్పడం మంచిదికాదు. సాధ్యమైనంత త్వరలో ఆర్డర్లు వస్తాయని మనవి చేస్తున్నాను.

డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషన్‌లో మార్పులుచేస్తే బాగుంటుందని కొందరు మిత్రులు సూచించారు. జిల్లా ఆఫీసులలో పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్సును వేయాలని చెప్పారు. దీనిని గురించి గవర్నమెంటు చర్చిస్తోంది. ఆంధ్ర ప్రాంతంలో ప్రతి తాలూకా కచేరికి వచ్చేవారికి గాను షెడ్సు ఉన్నాయి. తెలంగాణాలోకూడా ఏర్పాటుచేసే యత్నం చేస్తాము.

మంత్రులు వెళ్ళి ఆఫీసులు తనిఖీచేయవలసినదని కొందరు సూచించారు. మంత్రులు టెక్నికల్ పీపిల్ కారు. షేము వెళ్ళి చెయడము కష్టమైన విషయం. అయితే నాకు హృదయవిదారకమైన ఎక్స్‌పీరియన్సొకటి జరిగింది. అందుచేత నేనొక నిశ్చయానికి రాలేకుండా ఉన్నాను. నేను క్రొత్తగా తాలూకా బోర్డు మెంబరు అయినాను. 1929 లో ఓ ఊరు వెళ్ళి ఒక స్కూలులో కూర్చొని ఇంకో స్కూలుకు కబురుపంపించాను వస్తానని. నేను వస్తానని ఎవరికి తెలుసు?

నేను రాసుఅనుకొని అటెండెన్సు రిజిష్టరులో 17 [illegible] 51 [illegible] మార్కు చేశాడు మాస్టర్. అక్కడ 17గురే ఉన్నారు. [illegible] ప్రాసినది నాకు కనబడకుండా ఒక [illegible] అంటించారు. నేను దాని మీద వేయివేయగానే తడి తగిలితే నేను [illegible] ఏమి [illegible] చేశావు? ఇంకా ఎక్కువమంది [illegible] ఎందుకు అన్యాయం? అని అడిగాను. ఆయనను [illegible] చచ్చిపోయాడు ఇలాంటి [illegible] యోచన చేయడం [illegible] నేను [illegible]

Retention of Deputy Tahsildar's Office at Karvetinagar : పరిపాద్దులను పరదద్దె [illegible] తీసుకొని రావడం నిలిప ఉంచమన్నాను [illegible]

Accounts in Telugu in Jahirabad : [illegible] తీసుకోబడుతున్నదని మనవిచేస్తున్నాను.

Vatans in Telangana : ఆంధ్రలో [illegible] తెలంగాణాలో కూడా ఎవరిని తీసివేయాలి అని [illegible] తీయబడుతాయి. పటేల్ పట్వారీలు [illegible] వాంకే పర్సెంటేజ్ ఆఫ్ కలెక్షన్స్ ఉన్నవి. [illegible] తీసుకుంటాము, ఈలోపల వారికి [illegible] ఫ్రీ ఎడ్యుకేషన్, ఫ్రీ మెడికల్ ఫెసిలిటీస్ ఆంధ్రలో [illegible] జరుగుతున్నది.

(That Government fail to take measures to see that paddy or rice are sold at the price fixed by Government.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(That Government are not able to supply Amonium Sulphate-manures to the ryots in proportion the their demand.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(That Government do not evince interest to provide loans for the subsidy weeks, Takkavi loans and manure loans in proportion to the demand of the ryots.)

Mr. Chairman :Motions moved.

Sri L. Venkata Reddy : I beg to move.

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(వ్యవసాయశాఖలోవున్న గోదాములలోని ఎరువులు మందులు విత్తనాలు పెద్దభూస్వాములే వాడుకొని చిన్నరైతులకు దొరకనివ్వనందుకు)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(పంటల సమయంలో రైతుల పంటలకు గిట్టుబాటుధరలు నిర్ణయించలేనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(రైతులకు సకాలంలో వ్యవసాయ ఋణములుగాను తక్కావిలు దొరకక విపరీతమైన వడ్డీలపైన సాహుకార్లవద్ద తెచ్చుకొని వస్తువులు భూములు గిర్వీ పెట్టుచున్నారు. యీ పద్ధతిని ఆపనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(వ్యవసాయశాఖ గోదాములలోనుండి ఎరువులు బ్లాకు మార్కెటులో అమ్ముకుంటున్నారు. యీ పద్ధతిని ప్రభుత్వం ఆపనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(రసాయనిక ఎరువుల ధరలు విపరీతముగా వున్నందున చిన్నరైతులు వాటిని వాడలేక పోతున్నందుకు వాటిధరలను చిన్నరైతులకు అందుబాటులో వుంచనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(ఆయిలు ఇంజను ధరలు ఆయిలుధరలు చిన్నరైతులకు అందుబాటులో వుంచనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(ఇంతవరకు బావులకు పసువులకు యిస్తున్న గ్రాంటులన్ని పెద్దపెద్ద భూస్వాములకే పోవుచున్నవి. చిన్న రైతాంగానికి అందుబాటులో పంచనందుకు)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs 100

(ఎక్కువ ధరల ఎరువులుగాని ఎంటు తెగుళ్లకోరకు మందులుగాని వ్యవసాయ శాఖా గోదాములలో వుంచి రైతులకు సరియైన ప్రైమునకు ఇవ్వ చేయనందుకు)

Mr. Chairman : Motions moved.

Sri Baswa Manaiah : I beg to move

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agricultiure by Rs. 100

(For not improving the food production.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(Non-allotment of more money for factory of fertilizers.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(Non-supplying of Ammonium in time and full weight.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(Non-supplying of Takkavi loans in time.)

Mr. Chairman : Motions moved.

Sri B. Srirama Murthy : I beg to move:

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(రైతులకు సకాలంలో రసాయనిక ఎరువులు అంద చేయనందునను, మేలురకం విత్తనాలు, తక్కావి ఋణాలు విరివిగా ఇచ్చి వ్యవసాయ విధానమును, ఉత్పత్తిని పెంచుటలోను అభివృద్ధి సాధించలేక పోయినందులకున్నూ.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(పూర్వపు కాలంలో రైతులు అమ్మకం చేయు సమయాన ఆహార దినుసుల ధరలకు తక్కువ స్థాయిలో వుండి. రైతు చెయ్యి దాటిన తర్వాత - హార్వెస్టు సీజను అనంతరం - ధరలు మిన్ను ముట్టుటవలన ఇటు సామాన్య రైతూ అటు మధ్యతరగతి కుటుంబీకులూ, ఇరువురూ బాధపడుతున్న పరిస్థితులను ఉత్పత్తి సమయంలోనే సరసమైన ధరలు ప్రభుత్వము చేయక, ఆఖరిలో రైతు పేరుచెప్పి, ధరలు పెరుగుదలకై వాదించి, ధనిక భూస్వాములను, ఆహార దినుసులను నిల్వచేసి ధరలు పెంచి లాభములు తీసే ధనిక వ్యాపారస్థులను పెంచే ప్రభుత్వ విధానాన్ని విమర్శించేందుకు.)

Mr. Chairman : Motions moved.

Sri Gopidi Ganga Reddy : I beg to move :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(To discuss the Government policy in collecting Takkavi from the villages)

Mr. Chairman : Motion moved.

Sri Ranganath Rao Bollanwar : I beg to move :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(To criticise the Government for not making available the foodgrains at the reach of the consumers.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(Failure to supply the fertilizers in sufficient quantity in time.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(For the failure of the Government to control the prices of foodgrains.)

Mr. Chairman : Motions moved.

Sri Egoor Chinnappa : I beg to move :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(రాష్ట్రములో గోవధనిషేధశాసనము చేయుటలో ఆలస్యము చేయుచున్నందులకు.)

Mr. Chairman : Motion moved.

Sri S. Kasi Reddy : I beg to move:

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా నడికూడె గ్రామకాపుగస్థులు బావుల సబ్సిడీక్రింద తీసుకున్న డబ్బును బావులుత్రవ్వి నీటిసాగు చేస్తున్నప్పటికి సాగుచేస్తున్నట్లు సరిపడునీరుపున్నట్లు ఆర్. డి. ఓ. రిమార్కులు వ్రాసినప్పటికీ తిరిగి రాబట్టవలసినదిగా శ్రీ కొత్త నారపరెడ్డి వగైరాలకు డిమాండునోటీసులు ప్రభుత్వం జారీచేసినందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(వైస్తకువస్తున్న రోగాలకు కావలసిన మందులు ఉచితంగా సప్లయిచేసే బాధ్యతను ప్రభుత్వం తీసికొనుటద్వారా అధికాహారోత్పత్తికి పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 3,03.56,700 for Agriculture by Rs. 100

(రసాయనిక ఎరువులను సకాలంలో రైతాంగానికి సప్లయి చేయుటలో విఫలమవుతున్నందులకు, సప్లయి చేసినసరుకుబ్లాకుమార్కెటులోకి పోతున్నప్పటికి అరికట్టనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(మిక్చర్లు తయారు చేయుటకు అనే పేరుతో ప్రయివేటు యజమానులు రసాయనిక ఎరువులను ప్రభుత్వంనుండి సంపాదించి బ్లాకుమార్కెటు చేస్తున్నందున, ప్రయివేటు యజమానులకు యిచ్చే కోటాలను విలుపుదలచేసి ప్రభుత్వ మేనేజరుగా అయినా రైతులకు అవసరమయ్యే మిక్చర్లు తయారు చేయించి, కో-ఆపరేటివ్ సొసైటీలద్వారా సక్రమంగా అమ్మకం జరిపించేందుకు రైతులకు సరిఅయిన ఎరువులు సకాలంలో సరిఅయిన ధరలకు లభించేందులకు పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(మెట్టప్రాంతాలలో బావుల త్రవ్వకమునకు సబ్సిడీలను విరివిగా యిచ్చి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, అధికాహారోత్పత్తికి ప్రభుత్వం కృషి చేయనందులకు.)

To reduce the allotment of Rs. 3.03.56,700 for Agriculture by Rs. 100

(వ్యవసాయ శాఖాధికారులను ఆఫీసునుండి రిలీఫ చేసి ఎక్కువగా గ్రామాలలో పర్యటించి రైతులకు సకాలంలో సరిఅయిన సలహాలిచ్చేందుకు, రైతులయొక్క స్థానిక చొరవను అభివృద్ధిచేసేందుకు తగు ఏర్పాట్లు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(జాయింటు పట్టాలు అనే నెపంతో తక్కావీ ఋణాలు, ఎరువుల అప్పులు మంజూరు చేయుటకు అధికార్లు నిరాకరిస్తున్నందున, ఆ దోషాన్ని అరికట్టుటకు ప్రభుత్వం పూనుకోనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(ఆహార ధాన్యముల ధరలను అదుపులో వుంచుటకు వినిమయదారులకు అందుబాటులో వుండేందుకు తగు ఏర్పాట్లు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(అతి వృష్టివల్లనూ, తెగుళ్ళవల్లనూ రోగాలవల్లనూ పంటలుపోయిన నందిగామ తాలూకాలో తక్కావి అప్పులవసూలును వాయిదా వేయనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(అతివృష్టివల్లనూ, తెగుళ్ళవళ్ళనూ పంటలు పూర్తిగా దెబ్బతిన్న గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో తక్కావి అప్పులు, ఎరువు అప్పుల వసూళ్ళను వాయిదావేయక రైతులను యిబ్బందులకు గురిచేస్తున్నందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

చెరుకు పండించె ప్రదేశాలలోనున్న ఫీడరురోడ్లను చెరుకు సెస్సునిధినుండి మరమ్మత్తు చేయుటను సత్వరచర్యలు తీసుకొనుటలో ప్రభుత్వం విఫలమైనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(చెరకు రైతులకు సిస్మాఫార్ములా ననుసరించి బోనస్ యిప్పించుటకు ప్రభుత్వము విఫలమైనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి రిపోర్టు ననుసరించి చెరకురైతుల ఇబ్బందులను తొలగించుటకు ఒక సమగ్రచట్టాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టనందులకు.

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(ప్రభుత్వం సప్లయిచేసే విత్తనాలలో చెరుకు ఎక్కువగా వున్నందున రైతులు నష్టపడుటను అరికట్టుటకు ప్రభుత్వం తగుచర్యలు తీసుకోనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(బుల్‌డోజర్లు, ట్రాక్టర్లు, ఇంజన్లు మొదలగువాని అద్దెను తగ్గించనందులకు, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోనున్న వివిధ రేట్లను ఏకీకరణ చేయనందులకు, రైతులకు విరివిగా సప్లయి చేయనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లకు కావలసిన ఇనుము వగైరాలు సరసమైన రేట్లకు అందించనందులకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(వ్యాపారపంటల సరుకును కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీల ద్వారా ఎగుమతి చేసేందుకు తగుసౌకర్యం కలిగించనందులకు.)

Mr. Chairman : Motions moved.

Sri J. Anand Rao : I beg to moves :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(కరీంనగరు జిల్లాలోని రైతులకు సకాలంలో ఎరువులు సప్లయి చేయజాలనందుకున్నూ క్రిమికీటకాదుల మందులుగూడ సక్రమ పద్ధతిలో సప్లయి చేయజాలనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(కరీంనగరుజిల్లాలో ఆధునికపద్ధతి వ్యవసాయముయొక్క ప్రచార పద్ధతులు సక్రమంగా అవలంబించి పెట్టనందుకు.)

Mr. Chairman : Motions moved.

Sri S Vemayya : I beg to move :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(అధిక ఆహారః సమస్య, జాతీయసమస్యగ భావించి అఖిలపక్ష కమిటీలు వేయుమని శ్రీ నెహ్రూ పండితులు చెప్పుచున్నను, రాష్ట్రప్రభుత్వము అపనిని చేయనందుకు.)

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(అన్ని ఆహారవస్తువుల ధరలు పెరుగకుండునట్లు చేయుటలో తగుశ్రద్ధ ప్రభుత్వము చూపనందుకు, బియ్యము చౌకధరలకు కొకడిపోలుద్వారా పేద కార్మికులకు ఉద్యోగస్తులకు యిప్పించనందుకుగాను.)

Mr. Chairman : Motions moved.

Sri M. Nagi Reddy : I beg to move :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలచట్టము 1948 లో ప్యాసు అయివున్నప్పటికి దానిని అమలుచేయక పోవుచున్నందుకుగాను)

Mr. Chairman : Motion moved.

Sri B. Rama Reddy : I beg to move :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(రైతు ఋణబాధను నివారించుటలోను, అవసర సదుపాయములు కూర్చు ప్రభుత్వము సరియైన శ్రద్ధచూపనందులకు.)

Mr. Chairman : Motion moved.

Sri N. Peddanna : I beg to move :

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(రైతులకు వ్యవసాయం సీజనులో ప్రభుత్వం సక్రమమైన రసాయనిక ఎరువులు సప్లయి చేయలేకపోవుట మరియు ఇచ్చినట్టి ఎరువులైనా అనుమకు రైతులకు అందించలేక పోవుచున్నందులకు.)

Mr. Chairman : Motion moved.

Sri S. K. V. Krishnavataram : I beg to move:

To reduce the allotment of Rs. 3,03,56,700 for Agriculture by Rs. 100

(For not making available sufficient supply of Chemical Manures and for not preventing sale of Manures in black market.)

Mr. Chairman : Motion moved.

Sri M. Satyanarayana Raju : I beg to move:

To reduce the allotment of Rs. 3,30,56,700 for Agriculture by Rs. 100

(The failure of Government to issue loans to the applicants for Horticulture plantations to the tune of 75,000 in Srikakulam District.)

Mr. Chairman : Motion moved.

DEMAND No. XXXVIII—Capital Outlay on Forests-Rs. 21,70,000

Sri S. Kasi Reddy : I beg to move:

To reduce the allotment of Rs. 21,70,000 for Capital Outlay on Forests by Rs. 100

(అడవులలోని మాన్పులను కొట్టుటకు, వేలం పాటపాడే కంట్రాక్టర్లకు ఇచ్చుదాని అడవులను నాశనం చేయకుండా మాపు కంట్రాక్టు పనులను లేబరు కంట్రాక్టు సొసైటీలకు ఇచ్చుటద్వారా అడవులు రక్షణకు ప్రభుత్వం పూనుకొన నందులకు.)

To reduce the allotment of Rs. 21,70,000 for Capital Outlay on Forests by Rs. 100

(ప్రాంతీయ వాతావరణాన్ని పరిస్థితులననుబట్టి అడవులలో జీడిమామిడి, మిరియం యూకలిప్టస్ సందనంతోపులు, శాండల్ వుడ్ చెట్లు, సరుకుల్లు,

లేకు, మామిడి మొదలగు ఎక్కువ ఆదాయంలభించే చెట్లను పంపకటకు ప్రభుత్వం ప్రోత్సాహించనందుకు.)

Mr. Chairman : Motion moved.

* శ్రీ ఓ. రత్నసభాపతి (బద్వేలు) : అధ్యక్షా, మంత్రిగారు ఈ demand ను ప్రతిపాదిస్తూ చాల పెద్ద ఉపన్యాసం type చేసి యిచ్చారు. దురదృష్టవశాత్తు ప్రథమంలోనే నాకు మాట్లాడే అవకాశం వచ్చినందువల్ల అందులో ఏమి ఉన్నాయో glimpse గా చూడడానికిగాని, త్వరత్వరగా చదవడానికిగాని అవకాశం లేకపోయింది. దేశం మొత్తంమీద అన్ని రాష్ట్రాలలోగాని, కేంద్రంలోగాని వ్యవసాయానికి సంబంధించి ఒక విషయమే జరుగుతూ ఉన్నది. వ్యవసాయం అభివృద్ధి చెందవలెననేదే అన్ని పార్టీలయొక్క ప్రజలయొక్క అభిమతం. కాని ప్రభుత్వాలు మాత్రం దానికి తగిన ప్రాముఖ్యత యివ్వడంలేదేమోననే ఆలోచన కలుగుతూ ఉన్నది. కేవలం ఎక్కువ మొత్తాలు ఖర్చుపెట్టినంత మాత్రాన వ్యవసాయోత్పత్తి అధికమవుతుందా ? అనేదొక సమస్యగా బయలుదేరింది. అయితే అధికోత్పత్తికొరకు ప్రభుత్వమీనాడు ఎక్కువ మొత్తాలు ఖర్చుపెడుతున్నమాట వాస్తవమే. ప్రభుత్వంయొక్క పాలసీలుగాని ప్రణాళికలుగాని ప్రజలలో పూర్తిగా ప్రచారం కాకపోవుటవలన, లేక సరయైన ఉత్సాహం సహకారం ప్రజలనుండి లేకపోవుటవలన లేదా ప్రభుత్వం చేస్తున్న ఖర్చు సద్వినియోగం కాకపోవుటవలన మాత్రమే మనమనుకున్నంత, కావలసినంత అధికోత్పత్తి జరుగుటలేదు. దీనిని ఒక విమర్శగామాత్రం తీసుకోవద్దని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఇది వాస్తవంగా జరుగుతున్న వ్యవహారం. 1948 వ సంవత్సరమునుండి మనం అభివృద్ధికి ప్రయత్నిస్తున్నప్పటికి, 1950 వ సంవత్సరానికి దేశం ఆహారోత్పత్తిలో స్వయంపోషకత్వాన్ని పొందవలయుననే నిర్ణయానికి వచ్చినప్పటికీ యీనాటికీ ఆహారధాన్యాలకొరత ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ సంవత్సరంతో మనకు ఆహారధాన్యాలకొరత తీరుతుందని, ఒకవేళ జైన్ గారు మొన్న పార్లమెంటులో చెప్పివుండవచ్చు. కాని లెక్కలను పరిశీలిస్తే - యీనాడు మనం 67-68 లక్షల టన్నులవరకే ఆహారధాన్యాల ఉత్పత్తి చేసుకోగలుగుతున్నాం. అయితే గత సంవత్సరాలకంటే యిప్పుడు ఉత్పత్తి కొంత అభివృద్ధి అయిందని గర్వించవచ్చు. కనీసం 80 మిలియను టన్నుల ఆహారధాన్యాలను పూర్తిగా మనం ఉత్పత్తి చేసేంతవరకు ఆ కొరత పూర్తికాదని మనవి చేస్తున్నాను. అదేకాకుండా ప్రతిసంవత్సరం ఆహారధాన్యాల దిగుమతుల నిమిత్తం మనమెంత ఖర్చుచేస్తున్నామో పరిశీలిస్తే పరిస్థితి మరింతశోచనీయంగా కన్పిస్తుంది. దాదాపు 1300 కోట్ల రూపాయలు మనమీనాడు దిగుమతులు నిమిత్తం ఖర్చుచేస్తున్నాము. ఇకమనం ఖర్చుచేయబోయేది ఎంతో అంచనా

వేస్తే పరిస్థితి మరింత ఘోరంగా కనిపిస్తుంది. ప్రపంచంలో భారతదేశం వ్యవసాయకదేశంగా పేరుపొందినప్పటికీ యీనాటికీ మనం ఆహారధాన్యాలను యితరదేశాలనుండి దిగుమతి చేసుకోవలసిరావడం చాల శోచనీయమని మనవి చేస్తున్నాను. వ్యవసాయాభివృద్ధికిగాను Agriculture Department పై భారతప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ఖర్చుపెడుతున్న డబ్బు వృథా అవుతున్నదా; లేక ప్రజలు ప్రభుత్వము యొక్క అభివృద్ధి ప్రణాళికలను సరిగా అర్థము చేసుకొనలేకపోతున్నారా, లేక పరిపాలనా యంత్రాంగం ప్రభుత్వ ప్రణాళికలను ప్రచారములోకి తెచ్చుటలో ఏమైనా లోపము జరుగుతున్నదా? అను యీ విషయాలన్నీ విచారించవలసిన అవసరం ఎంతయినా ఉన్నది.

ఈ సందర్భములో నేను మన ప్రభుత్వమునకు ఒక సూచన చేయదలచుకున్నాను. దేశం మొత్తంపైన rice producing states లో మన state అగ్రస్థానము వహించుచున్నది. ఈ సంబంధములో మన ప్రభుత్వము ఇంతవరకు వ్యవసాయశాఖకు యిచ్చిన ప్రాముఖ్యమును యింకను వృద్ధిచేయవలసి యున్నది. ఇంతకుమునుపే శ్రీ కళా వెంకటరావుగారు Agriculture structure గురించి, tenure గురించి గంభీరోపన్యాసం చేశారు. అయితే ఈనాడు రెవెన్యూశాఖవారు నిర్వహించుచున్న కార్యక్రమాలకు, వ్యవసాయశాఖవారు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అసలు సంబంధమే ఉండుటలేదు. అందువలన రెవిన్యూశాఖలో వ్యవసాయశాఖకు సంబంధించి ఉన్న వ్యవహారాలు, కో-ఆపరేటివ్ శాఖలో వ్యవసాయశాఖకు సంబంధించి వున్న వ్యవహారాలు దృష్టిలో పెట్టుకొని వీటిని అన్నింటిని కలిపి ఒక ప్రత్యేకశాఖగా ఏర్పాటు చేసి, వ్యవసాయశాఖకు యిప్పటికంటె అధిక ప్రాముఖ్యమిచ్చినట్లయిన ఉత్పత్తి సక్రమమైన కార్యాచరణలో పెంపొందగలదు ఈ సూచనను ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశిస్తున్నాను.

ఆహారధాన్యాల ధరలగురించి దేశంమొత్తంపై చర్చలుజరుగుతున్నాయి. స్వాతంత్ర్య సంపాదనానంతరమునుండి భారతప్రభుత్వం ఉత్పత్తిని అధికమొనరించుటకు ఆలోచించుచునే ఉన్నది. Planning Commission వారు దీనిపై experts, opinion తీసుకొని ఆలోచించినారు. ఆహారధాన్యాల ధరలకు సంబంధించి ఒక నిర్దుష్టమైన పంథాను, ప్రణాళికను ఏర్పరచుకోనంతవరకు ఉత్పత్తికి కావలసిన ఉత్సాహం ప్రజలనుండి రాదని ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత అశోక మెహతా కమిటీ నియామకం జరిగింది. ఆ కమిటీవారు దేశమంతా పర్యటించి తమకు తోచిన సిఫార్సులు చేశారు. అందులో వారు— ఆహారధాన్యాల అమ్మకమునకు సంబంధించినంతవరకు Socialise చేయవలయునని అన్నారు. 'State trading' అనే ఒక పంథా ననుసరించి మొత్తం

అమ్మకొన్నంతా ప్రభుత్వపరం చేసుకోవలయుననే సిఫార్సు చేశారు. ఆ సిఫార్సులు చాల ముఖ్యమైనవని అన్ని పార్టీలవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. అందులో ఎలాంటి భేదాభిప్రాయం లేదు.

తరువాత ఉత్పత్తిచేసే రైతుకు minimum price ను, కొనుగోలుదారుకు maximum price ను వారి purchasing capacity ని చూసి అనుకూలమైన price ను ఏర్పాటు చేయవలయునని కూడ ఆ కమిటీవారు సిఫార్సు చేశారు. కాని Planning Commission ఈ state trading principle ను accept చేసిన తరువాత మరొక విధమైన నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. 'అదికాదు' అని మంత్రిగారు ఒక statement చేస్తే చాల సంతోషిస్తాను. State trading ఉత్పత్తిదారుకు, కొనుగోలుదారుకు అనుకూలమైనదిగా ఉండాలనే రీతిని అశోక మెహతా కమిటీ సిఫార్సు చేసింది. కాని Planning Commission వారు యీ రోజు అదొక వ్యాపారంగా పెట్టుకుని అందులో నుండి లాభాలను తీసి తృతీయ పంచవర్ష ప్రణాళికకు కావలసిన ఆర్థికస్థోమతును ఏర్పాటు చేసుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. 'ఇది తప్పు' అని మంత్రిగారు అంటే నేను సంతోషిస్తాను. 'ఇది సరియైనది కాదు' అనే ప్రచారం ఇంతవరకు ప్రభుత్వంనుండి రాలేదు గనుక నేనీ point ను raise చేస్తున్నాను.

తృతీయ పంచవర్ష ప్రణాళికకు ధనం కావలయుననే విషయముంది. దానికిగాను మనకున్న resources నన్నింటిని exhaust చేస్తున్నాము. ఇంకా ఎక్కువగా resources రావలయునన్న ఆహారధాన్యాల వ్యాపారాన్నంతా ప్రభుత్వమే తీసుకొనిన దాదాపు 880 కోట్ల వరకు అందులో సంపాదించవచ్చునని Planning Commission నిర్ణయించి అన్ని రాష్ట్రప్రభుత్వాలకు directions ఇచ్చింది. ఈ trading పద్ధతివలన రాష్ట్రప్రభుత్వాలు 170 కోట్లరూపాయలవరకు సంపాదించవచ్చునని అంచనా. అయితే యిది ఒక సమస్యగా తయారైంది. ఎందుకంటే - యిప్పటికే మన రాష్ట్రప్రభుత్వం ఆహారధాన్యాలపై అధికంగా పన్నులు విధిస్తున్నది. ఉత్పత్తిదార్లపై పన్నులు విధిస్తున్నది. తత్ఫలితంగా ఒకవైపున cost of production అధిక మవుతోంది. ధరలు పెరుగుతున్నాయి. మరొకవైపు cost of living పెరుగుతోంది. 1956-57 సంవత్సరమునకు 1957-58 సంవత్సరమునకు cost of living లో ఎంతో తేడా కనుపిస్తున్నది. సంవత్సరే సంవత్సరానికి యీ విధంగా జీవనప్రమాణం పెరుగుతూపోవడం ప్రమాదకరమని మనవిజేస్తున్నాము. అందువలన ప్రభుత్వమునకు, కో-ఆపరేటివ్ సంస్థలకు, ఉత్పత్తి కొనుగోలుదార్లకు ఉపయోగపడే ఒకపథకాన్ని తయారు చేసి జీవనప్రమాణాన్ని తగ్గించేబాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఇంతవరకు అటు

వంటి ప్రయత్నం చేయకపోవడంవలన ఏవనప్రమాణం సంవత్సర సంవత్సరానికి ఎంతో పెరిగిపోతున్నది. 1956-57 సంవత్సరానికి 1957-58 సంవత్సరానికి 8% cost of living పెరిగినట్లు తెలుస్తున్నది.

ఇటువంటి పరిస్థితులలో State trading అనేదానిని లాభదాయకమైన వ్యాపారంగా పెట్టుకొని, మూడవ పంచవర్ష ప్రణాళికకు 600 కోట్ల రూపాయలు సంపాదించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నించేస్తే consumers స్థితి ఏమౌతుంది ? ఈ విషయం ఆలోచించవలసియున్నదని మనవిచేస్తున్నాను, ఇది కేవలం భారతప్రభుత్వానికి, Planning Commission కు సంబంధించినదే కావచ్చును కాని, మన రాష్ట్రప్రభుత్వంయొక్క చాల బాధ్యత వహించవలసి ఉంటుంది. కనుక వ్యాపారదృష్టితో అమ్మకాలు సాగించి లాభాలుతీసి consumers కున్న బాధను ఎక్కువచేయడం మంచిదా అనేవిషయం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక, State trading లో కొన్ని ఇబ్బందులున్నాయి. 1951 వ సంవత్సరములో procurment చేసి control అమలుచేయడంవల్ల ఎటువంటి ఈతి బాధలువచ్చాయో మనకుతెలుసు. దానివల్ల black market కూడ వచ్చింది దానివల్ల కొనుగోలుదార్లు వాడకందారులు ఎన్నెన్నిబాధలకు గురైనారో కూడ మనకుతెలుసు అంతేకాదు, ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు ఒక్క సంవత్సరంలో నష్టపడవలసివచ్చింది. అప్పుడుధరలు తగ్గించడానికి procurement చేసి, subsidise చేసి ఆహారధాన్యాలను supply చేయడానికి ప్రయత్నాలు జరిగాయి ఇబ్బందులువచ్చినా, కష్టాలువచ్చినాకూడ అవన్నీ consumers కు ఉపయోగపడినట్లు కనుపించాయి. Black market మున్నగు evil effects వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం దృష్టిలోపెట్టుకొని state trading అనేదానిని ప్రభుత్వం accept చేసింది కనుకనే ఉన్నటువంటి సమస్యను సమగ్రంగా పరిష్కారంచేసేమార్గం ఏది అని దీర్ఘంగా ఆలోచించవలసియున్నది. State trading అనేది consumers కు అనుకూలమైన ధరలకు ధాన్యాన్ని supply చేయడానికి అవకాశం ఇస్తుంది కనుక దానిని అన్ని పార్టీలు ఒప్పుకొన్నప్పటికీ కూడ, దానివల్ల ఈతి బాధలువచ్చి సాంఘికంగా, నైతికంగా పతనం వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని మనకు అనుభవపరీక్షా తెలుసు కాబట్టి దానిని get over చేయడానికి, అసలు రాకుండా చేసుకోవడానికి మార్గం ఆలోచించవలసిన అవసరం ఉన్నది.

ఈనాడు కోఆపరేటివ్ సంస్థలు—అవి ఎంతలోప భూయిష్టంగా ఉన్నప్పటికీ కూడ... ఉన్నాయి. ఈ state trading అనేది వ్యాపారసంస్థగా తయారు కాకుండా Co-operative Societies ద్వారా యీ వ్యవహారం నడిపిస్తే

బాగుంటుందేమో ఆలోచించవలసియున్నది State Trading Co-operation అనేది కేవలం రైతు పంచవర్ష ప్రణాళికకు ఆర్థిక క్షేమమును చేకూర్చే సంస్థగా వుయారు కాకుండదము రైతులను, consumers ను కూడ దృష్టిలో పెట్టుకొని పనిచేస్తారని ఆశిసున్నాను

ఇక అధికోత్పత్తికి ప్రభుత్వంవారు అనేక స్కీములు తెస్తున్నారు. ప్రతి జిల్లాలోను కొన్ని agencies పెట్టి వాటిద్వారా sulphates వంటి fertilisers ను సరఫరా చేయిస్తున్నారు. నాకు తెలిసినంతవరకు యీ fertilisers మా జిల్లాలోని రైతులకు చేరకుండా చాల కుంభకోణం జరుగుతోంది. ఒక చిన్న నిదర్శనంకూడ చెబుతాను. మాజిల్లాలో ముద్దనూరు అనే town నుంచి, ఏ marketing societies కి సంబంధించకుండా, రైతులకు అందకుండా 500 సంచుల manures transport అయిపోతున్నాయి. ఈవిధంగా జరుగుతూంటే ఒకసారి Sales Tax Officer పట్టుకొన్నారు ఆ తరువాత ఆ 500 సంచులు ఏమైనాయి, యీనాడు ఎక్కడ ఉన్నాయి, ఎవరి వశంలో ఉన్నాయి, ఎవరిమీదనైనా case పెట్టినారా; అయితే ఎవరిమీద పెట్టారు ?... ఈ విషయాలు ఎవ్వరకీ తెలియవు. ఇది జరిగి అప్పుడే 4, 5 నెలలయ్యిందనుకుంటాను. కాని పర్యవసానం ఏమయిందో తెలియడంలేదు. ఈవిధంగానే ప్రతిచోటకూడ, కష్టపడి పనిచేసే రైతుకు, అవసరం ఉన్నటువంటి రైతుకు యీ fertilisers దొరకడం లేదు. దీనికి సంబంధించి ఏదైనా చట్టం ఉన్నదో, లేదో నాకు తెలియదు. ఏమైనా Rules ఉన్నాయో, లేదో తెలియదు. ఫలానావారికి, కష్టపడిపనిచేసే రైతులకు యిది చెందాలనే నియమం ఉన్నదో, లేదో తెలియదు. ప్రతి డిపోదగ్గర, తాలూకా సెంటరులోను, జిల్లా సెంటర్ లోనుకూడ ఒకపంచి సరుకుకూడ సరైన రైతుకు చెందడంలేదు. రైతు బ్లాక్ మార్కెటులో కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. దీనినిగురించి చాల కేసులు ప్రభుత్వ దృష్టికి వచ్చే ఉంటాయనుకొంటున్నాను కడపజిల్లానుంచి యీసరుకు గుంటూరుజిల్లాకు రవాణా అవుతున్నట్లు ప్రతీతి ఉన్నది. ఈవిషయం ప్రభుత్వంలోని అన్నిశాఖలకు కూడ తెలుసు. Co-operative Department కు, Agriculture Department కు, Police Department కు కూడ తెలుసు. ఒకజిల్లానుంచి మరొక జిల్లాకు రవాణా చేయకూడదని ఏమైనా నిషేధం ఉన్నదా; లేక ఇప్పుడైనా నిషేధం పెట్టడానికి అవకాశంఉన్నదా? ఏజిల్లాకు ఇచ్చిన సరుకు ఆ జిల్లాలోనే ఉపయోగపడాలనే ఉద్దేశంతో, అక్కడఉన్న రైతులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో కోటాలు యిస్తున్నారు. అయితే, ఒకజిల్లానుంచి మరొక జిల్లాకు పోయేటప్పుడు పట్టుకొని ఏమైనా చేయడానికి రూల్సు ఉన్నాయా ? ఉంటే ఆ రూల్సు ఏ

శాఖకు సంబంధించినవా Agriculture Department కు సంబంధించినవా, లేక Co-operative Department కు సంబంధించినవా, Land Revenue శాఖకు సంబంధించినవా లేక Police శాఖకు సంబంధించినవా? అవసరమైన రైతులకు fertilisers ఉపయోగపడకుండా పోవడంవల్ల black markets లో కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది కడప-జిల్లానుంచి గుంటూరుజిల్లాకు యీ సరుకు ఎగుమతి అయిపోతోంది దీనిమీద మంత్రిగారు ఏ విధమైన చర్య తీసుకొంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను

ఇక తోటల అభివృద్ధిని గురించి కృషి జరుగుతోందని వింటున్నాము మామిడి, నారింజ మొదలైన తోటల అభివృద్ధి చేయడానికి ప్రత్యేక స్కీములు తయారు చేశారు. ఆస్కీము మా జిల్లాలో అమలులో ఉన్నది. ఒక ఎకరం తోట వేస్తే "సహాయం కోసం loan గా యింత ఇస్తున్నాము, interest free గా ఇంత సొమ్ము ఇస్తున్నాము, వినియోగించుకోవలసినది" అని చెబుతూ రైతులకు సహకారం ఇస్తున్నారు ఈ స్కీముక్రింద మా జిల్లాలోనే మామిడి, నారింజ తోటల అభివృద్ధికోసం ఎక్కువగా తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లాలవారీగా ప్రత్యేకించినప్పుడు కడప జిల్లాలో ఎవరెవరికి loans ఇచ్చారు? ఎన్ని families కు ఇచ్చారు? తాలూకా వారీగా allot చేసినా, ఒక్కొక్క తాలూకాకు ప్రత్యేకించి ఎంత ఇచ్చారు? సిద్ధవటం, రాజంపేట తాలూకాలలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ తోటలు వేసేవారికి యీ సొమ్ము సక్రమంగా అందినదా? డబ్బు తీసుకొన్నవారు తోటలు వేశారా? వీటిని గురించి మంత్రిగారికి complaints వచ్చాయా? వస్తే ఏమి చర్యలు తీసుకున్నారు? ఈ విషయాలన్నీ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. కాని, నాకు తెలిసినంతవరకు ప్రత్యేకించి సిద్ధవటం, రాజంపేట తాలూకాలలో తోటలు వేయాలనుకున్నవారికి loans అవసరమైనవారికి ఒక్కరికికూడ డబ్బు ముట్టలేదు అని మనవిచేస్తున్నాను ఇదివర కెప్పుడో తోటలు వేసినవారు, పాత తోటలను చూపించి loans తీసుకొంటున్నారు. రెవిన్యూ రికార్డులో చూస్తే యీ విషయం ఖచ్చితంగా ఋజువుకావడానికి అవకాశం ఉన్నది. కాబట్టి విచారణచేయించాలని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఇక ఫారెస్టు గురించి ఒక్క విషయం చెబుతున్నాను. Coupes వేలం వేసేటప్పుడు, పాటాలు ఇచ్చేటప్పుడు కోఆపరేటివ్ డిపార్టుమెంటువారు, ఫారెస్టు డిపార్టుమెంటువారు కలిసి, coupes పై ఆధారపడి జీవనంచేసేవారికి ఉపయోగపడేవిధంగా ఒక నిర్ణయానికి వచ్చారు Labour contract societies, Coupe societies కూడ ఏర్పాటుచేశారు. Forests ను auction వేసేటప్పుడు కోఆపరేటివ్ సొసైటీలకు సంబంధం లేకుండానే వ్యవహారం జరుగుతోంది. అవి

ఎక్కువగా contractors కు పోతున్నాయి. అటువంటప్పుడు Labour Contract Societies ఎందుకు ? కాబట్టి forests కు సంబంధించినంతవరకు contracts అనేది తీసేయాలి. మనం ప్రతివారికీ employment ఇవ్వవలసి యున్నది కనుక ఫారెస్ట్సులో వేలం జరిగే ప్రతిచోటా కూడ co-operative societies ఉండాలి. దానిని ప్రభుత్వం ఎందువల్ల insist చేయడంలేదో నాకు అర్థం కావడంలేదు. Co-operative societies కు ఇవ్వాలనే నిర్ణయానికి ఎందుకు రావడంలేదు ? కొన్నికొన్ని చోట్ల co-operative societies ఉన్నప్పటికీ కూడ వాటికి సంబంధించకుండానే auction వేసే పరిస్థితి ఉన్నది. ఇది ముఖ్యమైన విషయం. మంత్రిగారు దీనన్నింటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

రెండవ విషయము. మా చిత్తూరు కడప జిల్లాలలో చాల ఎక్కువగా red-sandal విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మంత్రిగారిని కోరుచున్నాను. మంత్రిగారితో నేనీవిషయములో వ్యతిరేకించినుగాని వారు అవలంబించే సంస్థా మాత్రము సక్రమముగా లేదని వారికి మనవి చేయదలచుకున్నాను ఈ red-sandal పై ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము వచ్చే అవకాశమున్నది. కాని యిప్పుడు illicit felling నిర్మూలించే ఉద్దేశ్యముతో ప్రభుత్వము ప్రవేశపెట్టిన పద్ధతివల్ల దాదాపు లక్షన్నర రూపాయలు ఆదాయము ప్రభుత్వానికి రాకుండా ఆగిపోయింది. ప్రభుత్వమువారు auction చేయవద్దని orders జారీచేసినప్పటికి illicit felling ఎక్కువగానే జరుగుచున్నది. ప్రభుత్వ యంత్రాంగము దీనిని ఏ పరిస్థితులలో కూడ వారించలేదు. కాబట్టి యీ విషయముపై తీవ్రముగా ఆలోచించాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ టి. రామచంద్రారెడ్డి (పుట్లూరు) : అధ్యక్ష మహాశయా, ఈదినము మన వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన వ్యవసాయ పద్దును నేను హృదయపూర్వకముగా బలపరుస్తూ కొన్ని ముఖ్యవిషయాలను తమద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకొని రాదలచినాను. ముఖ్యముగా మన ఆంధ్రదేశము వ్యవసాయముపైన ఆధారపడిన దేశము. ఇప్పుడే మంత్రిగారు తమ రిపోర్టును ప్రస్తావిస్తూ యీ సంవత్సరము 4 లక్షల టన్నులు ఆహారధాన్యాలు ఎక్కువ ఉత్పత్తి అయిందని చెప్పినారు. గాని యీ 4 లక్షల టన్నులు అధిక ఉత్పత్తికి కారకులయిన రైతాంగము చాల బాధపడుతున్నారని నేను వారిదృష్టికి తీసుకొని వస్తున్నాను. రైతు దేశములో ప్రజానీకానికి, ప్రతిప్రాణికి ఆహార పదార్థాలను రాత్రింబవళ్ళు కష్టపడి, ఎండనక, వాననక, పండించి, అందచేస్తున్నాడు. అటువంటి రైతు యొక్క పరిస్థితిని బాగుపరచేదాని గ్రామాలలో

యీనాడు లేదు. ముఖ్యముగా ఆంధ్రప్రదేశ్ మన మంత్రివర్గములో మన ముఖ్యమంత్రిగారు ఒక రైతుబిడ్డ. వ్యవసాయశాఖా మంత్రిగారయిన శ్రీ తిమ్మారెడ్డిగారు కూడ చిన్నగ్రామంలో పుట్టి, బాల్యమునుండి యీ వ్యవసాయములోనే పెరిగి ఎక్కువ అనుభవము గడించిన రైతుబిడ్డ. రైతుయొక్క సాధక బాధకాలు వారికి బాగా తెలుసును అటువంటివారు ఉండికూడ యీనాడు గ్రామాలలో వున్న రైతుయొక్క సాధక బాధకాలను విచారించేవారు లేనట్లువుండడము అనేపరిస్థితి చాల శోచనీయముగా ఉంది. గ్రామాలలో ఉన్న రైతులు, తాము కష్టించి పండించిన పంటకు ఎంతధర వస్తున్నది అనేవిషయం ఆలోచించాలి. ఈ బడ్జెటు సమావేశములో జరిగిన general discussion లో గౌ. సభ్యులు కొందరు ఆహార ధాన్యముల ధరలు విపరీతముగా పెరిగిపోతూ ఉన్నవని చెప్పినారేగాని, తమతమ నియోజకవర్గాలలో ఎంతవరకు రైతుకు ఈ కిట్టుబాటుధర లభిస్తున్నది అనే విషయము ఒక్కరుకూడ ఆలోచన చేయక పోవడము చాలా ఆశ్చర్యకరముగా శోచనీయముగా ఉన్నది. రైతు పంటలను పండించడానికి కావలసిన ఎరువులు, పశువులు, విత్తనాలు వగయిరా ధరలు విపరీతముగా పెరిగిపోతున్నాయి. అందుచేత రైతుకు పంటపై కిట్టుబాటు ధర లభించలేదు. ఒకవేళ రైతుకి కిట్టుబాటయినా ఆ ధరకు నిలకడ అంటూ లేకుండాపోతున్నది. ఈ విషయము కొంతవరకు ఆలోచన చేయాల్సి వుంటుంది. మరియొక్క విశేష మేమంటె ఆహారపంటలకు అనేక రకాలయిన తెగుళ్లు వస్తూ పంటలు పూర్తిగా నాశనమయిపోతూ ఉన్నాయి ముఖ్యముగా మా అనంతపురంజిల్లాలో 'కేసరి' కి కూడ సుమారు 5 లేక 6 సంవత్సరముల నుంచి pest వస్తున్నది. యీ తెగులు నివారణకు Agricultural Department వారు తమ శాయశక్తుల కృషిచేసినప్పటికిని ఆ pest ను వారు నిర్మూలించలేకుండా వున్నారు. ఈ సంవత్సరము కూడ ఆ పెస్టువల్ల అనేక ఎకరముల పైరు పాడైపోయింది. రెండు రోజులక్రితమే ఈ సంగతి వ్యవసాయశాఖా మంత్రిగారికి చెప్పితే ఓళ్లు పెట్టుకోమన్నారు తెగుళ్లు నివారణకు ఆ విధముగా పెట్టుకుంటె అధిక ఆహారోత్పత్తి ఏ విధముగా సాధ్యపడుతుందని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. దయచేసి వారిప్పుడయినా కొంతవరకు ఈ విషయాన్ని మనస్సులో వుంచుకొని ఆ తెగులు నివారణకు ప్రయత్నింప చేస్తారని ఆశిస్తున్నాను. మరొక ముఖ్యమైనసంగతి వేరుశెనగ పంటనుగురించి చెప్పదలచుకున్నాను. వేరుశెనగను అధికముగా ఉత్పత్తిచేసే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగావున్నది. ఈ పంటకుకూడ తెగుళ్ళు వస్తున్నాయి. వాటినికూడ నివారించవలసి వుంటుంది. ఈ వేరుశెనగపంట export కు, కేంద్రముగాని రాష్ట్రప్రభుత్వముగాని డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి మాసాలలో quota permit యివ్వాలని కోరుచున్నాను ఈ విషయములు సుమారు 3 లేక 4 సంవత్స

రములనుంచి మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను. గాని యీ quota ను ఏ ఆగస్టు సెప్టెంబరు మాసాలలో యివ్వడమువల్ల దీనిపై వచ్చిన అధికధరలను లాభాలను మధ్య దళారీలు, సాహుకార్లు పెద్దపెద్ద Capitalists పొందుతూ ఉన్నారు. కాని వాస్తవముగా కష్టించి పండించేరైతుకు మాత్రము ప్రయోజనకరముగా లేదని తెలియజేస్తున్నాను. G. O. No. 676 లో Agricultural loans sanction చేయడానికి గ్రామ రెడ్డి, కరణము వీరిద్దరిఅనుమతి వుండాలనిఉన్నది. ఇటువంటి G.O. వల్ల గ్రామములో ఉన్న ఏ రైతు ప్రయోజనము పొందలేదని మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే గ్రామాలలోఉండే కరణము, మునసబుల మధ్య కక్షలుండి, కరణం ఒకపార్టీ, మున్సబు ఒకపార్టీగానుఉంటారు. అందుచేత G. O. లో మార్పు తీసుకొనిరావలెనని కోరుతున్నాను. మరొక ముఖ్యమైన విషయము. జిల్లాలలో మిరపకాయలు, ఉల్లి మొదలగు పంటలు పండించే రైతులలో societies ఏర్పాటుచేయడమువల్ల వాటి ఫలితాలు మాత్రము చాల దారుణముగా ఉన్నాయి. ఈ పద్ధతివల్ల స్వలాభపరు లెవ్వరో కొంత మంది ప్రయోజనము పొందుతున్నారే గాని వాస్తవముగా పండించే రైతుకు మాత్రము లాభములేకుండా పోయింది. ఈ quotas ఏ కొద్దిమందికో దక్కడము, వారు మద్రాసులోనో లేక వేరేప్రాంతాలలోనో అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు. తరువాత, ట్రాక్టర్లు, పంపుసెట్లులు, బుల్ డోజర్లను జిల్లాకేంద్రం నుంచి మారుమూల గ్రామాలకు తీసుకుపోయే సందర్భంలో రానుపోను ఖర్చు లన్నిటినీ రైతులే భరించవలసివస్తున్నది. మనము అధికాహారోత్పత్తికి కోట్ల కొలది రూపాయలను ఖర్చుచేస్తున్నాము. ఈ యంత్ర సామగ్రిని రవాణాచేసే ఖర్చులలో కనీసం సగమైనా రైతులకు సబ్సిడీరూపంలో ప్రభుత్వంవారు యిస్తే రైతాంగమును ప్రోత్సహించిన వారవుతారు. అట్లు ప్రోత్సహించబడిన రైతులు అధికాహారోత్పత్తిని చేస్తారని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

شری میر احمد علی خان (ملک پیٹھ) — جناب صدر — ہم نے اپنا پہلا پنج سالہ منصوبہ ختم کیا جسمیں زیادہ زور زراعتی ایکٹیویٹیز پر دیا گیا تھا۔ اس کے بعد جو دوسرا پنج سالہ منصوبہ بنایا گیا اس میں زیادہ زور صنعت و حرفت پر دیا گیا تھا لیکن تجربہ نے بتایا کہ صنعت سے زیادہ زراعتی امور پر غور کرنا ضروری ہے۔ اب جبکہ تیسرا منصوبہ بنایا جارہا ہے اس میں زراعت پر زیادہ توجہہ دینے کی ضرورت محسوس کیجارہی ہے۔ ان حالات میں ہمارے محکمہ زراعت کو زیادہ ہوشیار اور کارکرد ہونے کی ضرورت ہے۔ زراعتی کاروبار میں لگے ہوئے لوگ اگر کارکرد نہ ہوں تو زراعتی ایکٹیویٹیز ٹھیک طور پر انجام نہیں دئیے جاسکتے اس لئے میں عرض کرونگا کہ موجودہ کے مقابلہ میں چار گنا زیادہ کارکردگی کی

ضرورت ہے۔ ہمارے محکمہ زراعت کو زیادہ چوکسی کے ساتھہ کام انجام
دینا چاہئیے۔ کئی معزز ارکان نے اس پر اظہار خیال کیا ہے کہ زراعت پیشہ
افراد کو زیادہ سے زیادہ سہولتیں ملنی چاہئیں مثلاً کھاد، تخم، اور جراثیم کش
ادویہ وغیرہ بروقت انکو فراہم ہونی چاہئیں۔ نیز محکمہ زراعت کے دروازے
تك کاشتکاروں کو جانے کی ضرورت نہ ہو بلکہ خود محکمہ زراعت کو انکے
دروازے تك اسطرح پہنچنا چاہئیے کہ انکی ہر ضرورت کی چیز بروقت انکو
سربراہ کیجائے۔ ان اشیاء کے حاصل کرنے کے لئے محکمہ زراعت میں دوری
کی ضرورت نہ رہے کیونکہ کاشتکار کا ایك ایك دن قیمتی ہوتا ہے۔ اگر وہ
اپنے ضروریات کی فراہمی کے لئے محکمہ زراعت کے چکر کاٹتا رہے تو اس
سے اسکی زراعت کو نقصان پہنچتا ہے۔ ان امور کے نظر کرتے ان اشیاء کی
عدم فراہمی سے اگر اسکی پیداوار میں کمی بھی ہونے کا امکان ہو تو وہ ان
کی فراہمی کیلئے اپنی زراعت کو نہیں چھوڑ سکتا۔ کیونکہ وہ اسطرح وقت
ضائع کرنا نہیں چاہتا۔ یہی وہ حالات ہیں جنکی وجہہ سے ہماری زراعت
میں خاطرخواہ ترقی نہیں ہو رہی ہے۔ میں محکمہ زراعت سے اور وزارت
زراعت سے خواہش کرونگا کہ کاشتکاروں تك انکے ضرورت کی چیزیں پہنچانے
میں زیادہ چوکسی سے کام لے۔ لوگ ابھی اس شش و پنج میں ہیں کہ امداد
باہمی کے ذریعہ زراعت ہو سکتی ہے یا نہیں۔ لیکن اب اس میں شبہ نہیں رہا
ہے۔ موجودہ زراعت پیشہ طبقہ پر امداد باہمی کے ذریعہ کاشت کو لازمی
نہیں قرار دیا جائیگا بلکہ اسکو اسطرح نافذ کیا جائیگا کہ جو زائد زمینات حاصل
ہوں یا جو زمینات بھودان وغیرہ کے ذریعہ حاصل ہوں انکی کاشت امداد باہمی
کے اصول پر کی جائیگی۔ اب جبکہ یہہ یقین کے ساتھہ معلوم ہوچکا ہے کہ
ہمیں ایك نئے طریقہ سے چلنا ہے تو ایسی صورت میں ہمارے محکمہ زراعت
کو زیادہ کارکرد ہونا چاہئیے۔ تلنگانے کی حد تك محکمہ زراعت میں زیادہ
ترقی کی ضرورت ہے۔ اس کی شدید ضرورت ہے کہ زراعت پیشہ طبقے تك
انکے ضروریات کی چیزیں کھاد تخم وغیرہ پہنچائی جائیں اور انسکٹس (insects)
وغیرہ کا حملہ ہو تو اس سے انکی زراعت کو محفوظ رکھنے کی تدابیر فوری
محکمہ زراعت کی جانب سے اختیار کی جائیں۔ جناب کا شکریہ ادا کرتے ہوئے
میں اپنی تقریر ختم کرتا ہوں۔

*శ్రీ జి. గోపాలరెడ్డి (జనగాం - జనరల్) : అధ్యక్షా ! ఈసంవత్సరం రైతులు, నాలుగులక్షల టన్నుల ధాన్యం యెక్కువ పండించారని యిప్పుడే వ్యవసాయమంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. ఈ విధముగా పండించిన రైతులను అభినందించవలసినదే. కాని రైతులకు ప్రభుత్వం తరఫున చేసినవని యేమిటో ఆవిధముగా వారు చెప్పుకోవడంలో గల అర్థం యేమిటో నాకు

లాభం పొందటంలేదు. రైతులు కష్టపడి పండిస్తున్నారనడంలో సందేహంలేదు. కాని వారికి ప్రభుత్వం తోడ్పడినది శూన్యముగా కనిపిస్తున్నది. వ్యవసాయశాఖ పరిస్థితులు చాల అధ్వాన్నముగా వున్నాయి. ప్రజలలో నూటికి 99 మందికి వ్యవసాయశాఖ ఉనికి తెలియదు. మిగతావారికి వ్యవసాయశాఖ చేసేపనులను గురించి తెలియదు. దాన్నిగురించి ప్రచారము లేదు. వ్యవసాయశాఖపై చాల డబ్బు ఖర్చుపెడుతున్నది. కాని అందుకు సరియైన ఫలితము అగుపడడము లేదు. తాలూకాకు ఒక ఉద్యోగి ఉంటాడు. నా నియోజకవర్గమునకు ఒక Field man ఉన్నాడు. తాలూకా కంతటికి ఒకడే ఉద్యోగి చాలడు. అతనికైనా సరియైన పనిముట్లులేవు. ఆయన తిరిగే పల్లెటూర్లు తక్కువ. చెప్పేవిషయాలు కూడ తక్కువే. ఈమధ్యనే ఒకసంఘటన జరిగింది. మా "వేసంగి" పొలమునకు తెగులు పట్టింది. దానిని పరీక్షచేయవలెనని వ్రాస్తే ఎవరూ రాలేదు. పదిరోజుల తరువాత వస్తే మూడెకరాల పొలం మొత్తం నాశనమైపోయింది. ఇప్పటికైనా దానిని చూడవచ్చు. దీనినిబట్టి వ్యవసాయశాఖద్వారా ప్రజలకు ఎంత సహాయం అందుబాటులో వున్నదో స్పష్టముగా తెలుసుకోవచ్చు. మా గ్రామంలో దాదాపు 60_70 ఎకరాలవరకూ తెగులు తగిలి పంట నష్టంవచ్చింది.

దానికి మందులు లేవు. వారివద్దకు వెళితే తమవద్ద స్ప్రేయర్సు లేవని చెబుతున్నారు. ఈ విధంగా మన వ్యవసాయశాఖ నడుస్తోంది. ఎరువులు సమయానికి ఇచ్చినపాపాన పోలేదు. లోన్సుకూడా సమయానికి ఇవ్వడం జరగటం లేదు. ఎరువులకు దరఖాస్తు పెట్టుకొంటే పంటవచ్చే టైములో లేక పంట కోసుకొనే టైములో అవి సప్లయి చేయబడుతున్నాయి. దీనివల్ల రైతులకు నష్టం కలుగుతోంది. ట్రాక్టర్ల రేట్లు చాల హెచ్చుగా ఉండటంచేత సామాన్య రైతుకు వాటి ఉపయోగం లేకుండాపోతోంది. జనగాంలో విద్యుచ్ఛక్తి లేదు. ప్రతి గ్రామంలోనూ డీజిల్ ఇంజన్లు చాల ఉన్నాయి. కేంద్రప్రభుత్వం డీజిల్ ఆయిల్ పైన పన్నులు వేయడంవల్ల దాని ధర విపరీతంగా పెరిగిపోయింది. ఈ ధర యిట్లాగే ఉంటే ఇంజనులన్నీ మూలపడిపోతాయి. కనీసం రైతులను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం ఏదయినా మార్గం ఆలోచించాలి. దీని ధర తగ్గుటకు తీవ్రప్రయత్నం చేయాలి.

వ్యవసాయశాఖకు ముఖ్యంగా Minor Irrigation Department ఉండటం చాల ముఖ్యం. అది లేనందువల్ల దీని దానికి co-ordination లేక వ్యవసాయశాఖ సరిగా పనిచేయకపోవడం జరుగుతోంది. దేనికదే పనిచేయడం జరుగుతోంది. తద్వారా వ్యవసాయానికి ఏమీ లాభం జరుగకుండా పోతోంది. ఈ రెండూ ఒకే మంత్రిక్రింద ఉండటం ఎంతో ముఖ్యం. ఈ విషయాన్నే ఇదివరకొకసారి నేను చెప్పిఉన్నాను.

బావులకు loans, subsidies ఇవ్వబడుతున్నాయి. సబ్సిడీలను క్రమంగా ఇవ్వటం జరగటంలేదు. వాటిని సక్రమంగా check చేసుకోవడంలేదు చాలచోట్ల రాజకీయగ్రూపులకు చెందినవారికో, స్థానికంగా ఉండే నాయకుల యొక్క, ఉద్యోగుల యొక్క ప్రాపకం సంపాదించుకొన్నవారికో యీ సబ్సిడీలు ఇవ్వబడుతున్నాయి. పాత బావులను చూపించి, సబ్సిడీలను తీసుకొంటున్నారు

Ware Houses ఇప్పుడు కొన్నిచోట్ల ఏర్పాటుచేశారు. మా నియోజకవర్గం జనగాంలో కూడ ఏర్పాటుచేశారు. ఇవి మధ్యరకం రైతాంగానికి సరిగా ఉపయోగపడటంలేదు. రూపాయిలో మూడువంతులు మాత్రమే వారికి డబ్బు చెల్లిస్తున్నందువల్ల ఆ డబ్బు వారి అవసరాలకు సరిపోదు. అందువల్ల వారు సరుకు బయట అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ ware houses సామాన్య రైతాంగానికి కాకుండా పెద్ద భూస్వాములకే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. ఇవి లేనినాడు కూడా వారే లాభంపొందుతూ ఉండేవారు. ఇప్పుడు వీటివల్ల ఇంకా ఎక్కువ లాభం పొందుతున్నారు. కాబట్టి ఈరోజు నుంచీ రూపాయి సరుకుకు రూపాయి ధర చెల్లించే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో పొగాకు బాగా పండుతోంది. అది చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీకి supply చేయబడుతోంది. కొన్ని agencies ద్వారా రైతుల నుంచి పొగాకును కొనడం జరుగుతోంది. ఆ agencies రైతులకు సరైనధర చెల్లించడంలేదు కాబట్టి వారికి సరైన ధర లభించేటట్లు చూడవలసిందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

[Mr. Speaker in the Chair]

*శ్రీ ఎ. చిదంబరరెడ్డి (పెనుకొండ): అధ్యక్షా, వ్యవసాయశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పద్దులను నేను బలపరుస్తున్నాను. గడచిన రోజులకంటే ఈనాడు వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యం ఉన్నది. దేశానికి అది నిజంగా అభివృద్ధిదాయకం. రైతుగా పుట్టి, రైతుగా పెరిగిన శ్రీ తిమ్మారెడ్డి వ్యవసాయశాఖను నిర్వహిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. అంతేకాకుండా వారి demand పైన ఒక note కూడ ఇచ్చారు. దీనిని కొంచెం ముందుగా ఇచ్చి ఉంటే దానిలోని విషయాలను తెలుసుకోవడానికి వీలుగా ఉండేది. ఏమైనా వారు ఇంత చక్కని note ఇచ్చినందుకు మరొకసారి వారిని అభినందిస్తున్నాను. రాష్ట్రంలోను, కేంద్రంలోను ప్రతి ఒక్కటీ ఎక్కువ ఉత్పత్తి కావాలంటున్నారు, నిజమే. నూటికి డెబ్బదిమంది రైతాంగం ఉండే ఈ దేశం యింకా ఇతరదేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం నిజంగా సిగ్గుపడవలసిన విషయం. 14% వ్యవసాయం చేస్తున్న అమెరికావారు ఆహార ధాన్యాలను ఇతర దేశాలకుకూడా ఎగుమతి చేస్తున్నారు. ఈ లోటు ఎక్కడ

ఉన్నదో మనం ఆలోచించాలి. ఇందులో ప్రభుత్వానిది కూడా లోటు లేకపో లేదు. అనుకొన్నంత అభివృద్ధిని మనం ఈ రంగంలో సాధించలేదేమోనని నేను అనుకొంటున్నాను. అందువల్ల నాకు తోచిన కొన్ని విషయాలను సూచన ప్రాయంగా చెబుతున్నాను. భారతదేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో 31% వేరుశెనగ పండుతోంది. ఆముదం 70% పండుతోంది. వరిలోకూడా ఆంధ్ర ప్రదేశ ఎంతో అభివృద్ధిపొంది, ఎక్కువ పండిస్తోందని అనుకొంటున్నాము. గత 5-6 సంవత్సరాలనుంచి వేరుశెనగకు తెగుళ్ళు వస్తున్నాయి. యివి ఒక్క జిల్లాలో కాకుండా 4 5 జిల్లాల్లో రావడంవల్ల పంట తగ్గిపోతోంది. ఈవిషయం ప్రభుత్వానికి తెలియదు లేదా ? అని అడుగుతున్నాను.

Oil seeds ను పండించుటలో ఆంధ్రప్రదేశకు, కేంద్రప్రభుత్వం ఒక టార్గెట్టు యిచ్చి ఉన్నది. ఆ టార్గెట్టును మనం సాధించామా అని అడుగుతున్నాను. ఈ ఉత్పత్తిని పరిశీలించినట్లయితే, అన్ని రాష్ట్రాలలోకంటే మనమే వెనుకంజవేశామని అనిపిస్తున్నది. అసలు పంటల తెగుళ్లు వచ్చినట్లయితే దాని నివారణకు ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకొంటున్నట్లు కనపడుటలేదు. ఈ తెగుళ్లవల్లనే పంటలు తగ్గిపోతున్నాయి. వరి పంట ఉన్నది పాతకాల పద్ధతులలో సాగుచున్నదని అంటున్నాను. కాని నవీన పద్ధతులు ఏమిటో రైతులకు ఎవరైనా చెప్పినారా ? ఈ నవీన పద్ధతులలో ఎంత సుందని, యింతవరకు తర్ఫీదు చేశారు ? వారు ఎక్కడ ఉన్నారు? అన్నది కూడ ఆలోచించవలసి యుంటుంది. దేశంలో యింతమంది యువకులు ఉన్నారు. ఇందులో ఎవరికైనా ఈ నవీన పద్ధతులలో ట్రయినింగ్ యిచ్చారా? దీనికై ప్రభుత్వం చేసిన కృషి ఏమిటి ? ఎక్కడో సామర్లకోటలోనో, మారుటేరులోనో, ఆ ప్రాంతమువారు వేసిన విత్తనాలు దేశంలో అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తూంటే, ఆ విత్తనాలు ఆయా ప్రాంతాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎట్లా ఉంటాయి ? మిట్టప్రాంతానికి అనువుగాని విత్తనం తీసుకొనివచ్చి ఆ ప్రాంతంలో వేస్తే అధిక పంట ఎట్లా పండుతుంది ? దీనికిగాను నేను ఒక సూచన చేయదలచినాను. ప్రభుత్వం ప్రతి జిల్లాలోను ఒక రిసెర్చి స్టేషన్ పెట్టినట్లయితే, ఆ ప్రాంతానికి అనుగుణమైన విత్తనాలను, అందులో పండించవచ్చు. ఆ విధంగా జిల్లాలలో కేంద్రాలు పెట్టి, విత్తనాల ఉత్పత్తి చేసినట్లయితే తప్పకుండా అధికోత్పత్తిని సాధించవచ్చును. ఈ సూచన విషయమై ప్రభుత్వం ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఈ నవీన పద్ధతులలో ట్రయినింగు యిచ్చేందుకు, రాయలసీమ ప్రాంతములో కూడ ఒక అగ్రికల్చరల్ కాలేజి పెట్టినట్లయితే బాగుంటుందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇప్పుడుయిచ్చిన నోట్సులో, బాపట్లలో కర్షక యువకులకు ట్రయినింగు యిస్తున్నట్లుగా చెప్పారు.

అదే విధముగా అన్ని జిల్లాలలోను యువకులకు ట్రయినింగు యిచ్చే ఏర్పాటు పెట్టినట్లయితే మంచిగుంటుంది. ఈ ట్రయినింగు విషయంలో 5, 6 సంవత్సరాల నుంచి తిమ్మారెడ్డిగారికి మనవిచేస్తూనే ఉన్నాను. ప్రభుత్వానికికూడ విన్నవించు కొన్నాను. ఇప్పుడు ప్రభుత్వం నడుపుతున్న ఎలిమెంటరీ పాఠశాలలుగాని, సెకండరీ పాఠశాలలుగాని, కాలేజీలుగాని U. D. C. లు, L. D. C. లను గుమాస్తాలను తయారుచేయుటకే ఉపయోగిస్తున్నాయి. కాని రైతులోకానికి ఏమాత్రం ఉపయోగపడుటలేదు. ఆ రీతిగా రైతులకుకూడ ట్రయినింగు యిచ్చుటకువీలుగా చిన్నచిన్న అగ్రికల్చరల్ స్కూళ్ళను పెట్టినట్లయితే తప్పక పంటా ఉత్పత్తి పెరుగుతుంది. మనం యిక్కడ కోట్లరూపాయలు ఖర్చుపెట్టి పెద్దపెద్ద ప్రాజక్టులు కడుతున్నాము. కాని కెనడా, ఆస్ట్రేలియా మొదలైన దేశాలలో 10, 12 వేల అడుగుల లోతునుంచి భూగర్భంలో ఉన్న నీళ్ళను పైకితీసి సాగుచేస్తున్నారు. అలాంటిదే ఒకటి ఈ మధ్య, ఉయ్యూరులో ఒక tube well వేసి, వందఎకరాలు సాగుచేస్తున్నారు. అది అమెరికా సహాయ ముతో ఏర్పాటుచేశారు. వాళ్ళు ఆ మెషీనరీని అమ్ముటకు సిద్ధంగాఉన్నట్లు తెలుస్తోంది. మన ప్రభుత్వం ఆ మెషినరీనికొని, రాయలసీమ మెట్టప్రాంతంలో, అలాంటిబావులు త్రవ్వుటకు ప్రయత్నించవలసినదిగా కోరుతున్నాను. పెద్ద ప్రాజక్టులను కట్టకూడదని నా అభిప్రాయంకాదు. కాని ముఖ్యంగా మైనరు ఇరిగేషన్ తీసుకొని చిన్నచిన్న గుంటలు, వాగులను బాగుచేసినట్లయితే సత్వర ఫలితాలు వస్తాయి. ఈ tube wells వల్ల వ్యవసాయానికికూడ చాల అవకాశ మున్నదని మనవిచేస్తున్నాను.

ఎగుమతి పాలసీవిషయంలో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానం గురించి కొన్నివిషయములు చెప్పవలసియున్నది. ఈ విషయమై కేంద్రానికి, రాష్ట్రానికి 4, 5 సంవత్సరాలుగా తగాదా నడుస్తున్నదని నేను అనుకొంటున్నాను. ప్రతిసంవత్సరము రైతుచేతికి పంటవచ్చేసరికి Export Policy ని declare చేయుటలేదు. రైతు దగ్గరవున్న పంటను అమ్ముకొన్న తరువాత ఆపంట యింకొక మధ్యదళారీ చేతులలోనికి పోయిన తరువాత ఈ Export Policy ని నిర్ణయిస్తున్నారు. దీనివల్ల రైతుకు చాలానష్టము వస్తున్నది. ఆ దళారీలు అధికంగా లాభపడుతున్నారు. ఏ రైతే కష్టపడి పంట పండిస్తున్నారో, అతనికి రెండుపూటలా తిండి దొరుకుటలేదు. అందుచేత ఈ Export Policy ని, నవంబరు, డిశంబరు, జనవరి నెలలు దాటకుండా declare చేసేటట్లు చూడడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను.

కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రభుత్వానికి ఈ పంచవర్ష ప్రణాళికక్రింద ప్రయివేటు సెక్టరులో ట్రాక్టర్లు కొనడానికి డబ్బు కేటాయించినట్లు తెలు

స్తున్నది. అది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. అదే నిజమైతే ప్రయివేటు సెక్టరులో బుల్‌డోజర్లు కొంటున్న ప్రమాణం ఉంటుందా? అనేది ఆలోచించాలి. ఇది సాధ్యమయ్యే పనికాదు. కాబట్టి వ్యవసాయరంగంలో ఖర్చుపెట్టవలసిన target ప్రకారం 30% ఖర్చుపెట్టాలని తెలుస్తున్నది. అంతఖర్చు కాలేదు. మనకు బుల్‌డోజర్లు అవసరంలేదు. ఈవిషయం మీరు ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్ : Use Parliamentary language. 'వారు ఆలోచించాలి' అని చెప్పండి. ఒక సిస్టములోనికి వచ్చుటకు ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. చిదంబరరెడ్డి : బుల్‌డోజర్లు కాకుండా చిన్నచిన్న ట్రాక్టర్లను తెప్పించినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని సూచిస్తున్నాను. తరువాత పంటల ధరలనుగురించి దేశంలో పెద్దదుమారం లేచింది. ఏ రైతైన తాను పండించే పంటకు అధికధర కావాలని కోరడంలో తప్పేమి లేదనుకొంటాను. ఈరోజు వడ్రంగి, కుమ్మరివాళ్లు, యింకా యితర కార్మికులు వారు చేసేపనికి సరియైన ప్రతిఫలం అడుగుతున్నారు. అలాగే రైతు తాను పండించే పంటకు సరియైన ధర అడుగుటలో తప్పేమిటో నాకు అర్థంకావడంలేదు. నేనైతే చిన్న రైతును. నాకు పెద్దగా భూమి ఏమీలేదు. కాని ఆ విధంగా అడుగుటలో తప్పేమిటో నాకు తెలియుటలేదు. ప్రతివస్తువు ధర 4 రెట్లు, 5 రెట్లు ఎక్కువగా పెరిగిపోయినది. ఇవాళ రైతులోకము చాల deficit financing లో ఉన్నది. అటువంటప్పుడు రైతుకు సరియైన గిట్టుబాటు ధర వచ్చేటట్లు చూడవలసిన బాధ్యత మన అందరిపైన ఉన్నది. ఈ ఆందోళన అంతా పట్టణాలలో ఉన్నవారు, రైతుయొక్క పరిస్థితి తెలియనివారు లేవదీస్తున్నారు. సేద్యం అంటే ఏమిటో తెలియనివారు చేస్తున్న ఆందోళన యిది. వేరేవాళ్ళు ఎవరు చేస్తున్నదికాదని చెపుతూ, ఈ అవకాశము యిచ్చినందుకు మీకు ధన్యవాదములు అర్పిస్తున్నాను.

*శ్రీ పి. రామాచార్లు (ధర్మపురం - జనరల్) : అధ్యక్షా, ఫారెస్ట్ డిపార్టుమెంటు, అగ్రికల్చరల్ డిపార్టుమెంటులను ఒకే మంత్రి నిర్వహించడమనేది చాల అభినందనీయము. అడవి లేనిదే వ్యవసాయంలేదు. వ్యవసాయమునకు కావలసినదంతా అడవిల్లో లభిస్తుంది అనే కారణముచేత ఈ రెండు శాఖలను ఒకేమంత్రి నిర్వహించడం చాల సంతోషదాయకమని నేను అనుకుంటున్నాను. అయితే మొత్తం భూమిలో అడవులు $33\frac{1}{3}$ శాతం— కనీసం 30 శాతం ఉండవలెనని పెద్దలు అంటున్నారు. కాని మంత్రిగారు సెలవిచ్చినట్లుగా మన ఆంధ్రదేశంలో 21 శాతం మాత్రమే ఉన్నది. దీనిని 30 శాతం చేయడానికి ప్రయత్నం జరుగుతున్నదో లేక 18 శాతానికో, 19 శాతానికో తగ్గించడానికి ప్రయత్నం జరుగుతున్నదో అర్థం కావడంలేదు. ప్రతివానికి పట్టాలు ఇవ్వండి అని అడగడం మాత్రమే జరుగుతున్నది కాని భూమికి కావలసినంత ఎరువు ఆకు ఎట్లా దొరుకు

ఉందో ఆలోచించినట్లులేదు. ఈ భూములకు పట్టాలు ఇచ్చినంతమాత్రం చేత ఏమి ప్రయోజనం? రిజర్వు ఫారెస్టులో ఎరువులు ఉత్పత్తిచేసి రైతులకు సహాయపడవలె. అడవుల విస్తీర్ణం పెంచుటకు ప్రయత్నించేయవలె. మన దేశములో కూడ ఇతర దేశముల వలెనే రిజర్వు ఫారెస్ట్సు ఉన్నాయి. వాటిలో అనేకమైన చెట్లు పెరుగుచున్నాయి. ముఖ్యంగా రైతులకు కావలసినవి రేగిచెట్లు మొదలైన పండ్ల చెట్లు కావు. వారికి అంగేను, గ్లైడు వంటివి కావాలి. గ్రామాల వద్ద వేస్తే అవి పెరగవు. రిజర్వు అడవులలో వేయాలి. బుల్ డోజర్లు మొదలైనవాటితో బాగా దున్నించి, వర్షాకాలములో తంగేడు, రేల మొదలైనవి వేయించినట్లయితే రైతులకు సహాయముగా ఉంటుందని నేను భావిస్తున్నాను. వ్యవసాయం మీద దృష్టిలేకుండా తంగేడు చెక్కలను వేలం వేస్తున్నారు. కంట్రాక్టర్లు వాటిని ముట్టుకోనివ్వరు. అందుచేత రైతులకు ఎరువు ఆకు దుర్లభముగా ఉన్నది. దానిని సంపాదించుకోవలెనంటే చాల ఖర్చు కూడా అవుతున్నది. ఎరువు విషయంలో శ్రద్ధతీసుకోవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

వ్యవసాయమునకు కావలసినవి బుల్ డోజర్లు కావని, బుల్స్ మాత్రమే నని అందరికి తెలుసు. బుల్ డోజర్సు మీద పెట్టే డబ్బును బుల్స్ మీద పెట్టినట్లయితే చాల బాగుంటుంది. మా జిల్లావారు మటుకు ప్రతి సంవత్సరం ఒక కోటి రూపాయలు ఖర్చుపెట్టి మైసూర్ నుంచి ఎద్దులు కొనితెస్తున్నారు. ఒంగోలు నుంచి కూడ కొన్ని తెచ్చేవారు కొందరున్నారు. కాని మనకు సరిహద్దులలో ఉన్న మైసూర్ రాష్ట్రానికి ప్రతి సంవత్సరం రైతులు ఇంత డబ్బు ఇస్తూఉంటే మనము చూస్తూ ఊరుకుంటున్నాము. అనంతపురం జిల్లాలో ఎన్నో బీడు భూములున్నాయి. ఒక్క కళ్యాణదుర్గం తాలూకాలోనే దాదాపు రెండు లక్షల ఎకరముల భూమి ఉన్నది. అయితే పశువులను పెంచగలమా అని అడగవచ్చు. మా జిల్లాకు సరిహద్దులుగా ఉన్న తుమ్కూర్, కోలార్ ప్రాంతములలో పశువులను పెంచుచున్నప్పుడు అనంతపురం జిల్లాలో కూడ పశువులను పెంచుటకు వీలుపడుతుందని నేను భావిస్తున్నాను. పశుసంపదను వృద్ధిచేసే ఫారమ్సును ఏర్పాటుచేయకపోతే రైతులు అవస్థలు పడవలసివస్తుందని మనవి చేసుకొంటున్నాను.

ఇక గానుగచెక్క విషయమున్నది. వేరుశనగ చెక్కను రైతులు భూములకు ఎరువుగా వేస్తున్నారు. ఈ వేరుశనగ పంట పండే ప్రదేశములలో ఎక్కడనో దక్షిణాదిన తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాలలోకంటె చెక్క ధర ఎక్కువ ఉన్నది. దీనికి కారణములు పరిశీలించి లోపములను మంత్రిగారు సవరించవలెనని కోరుతున్నాను. ఈ గానుగచెక్కను పొలములలో వేస్తూ

ఉంటారు. అయితే ఈ చెక్కను కాటిల్ ఫీడ్ గా కూడ వాడవచ్చును. అందువల్ల పశువులు ఎక్కువ పాలు ఇస్తాయి. ఎద్దులు బాగా పనిచేస్తాయి. అయితే ఎరువుమాదిరి వేయని అడుగవచ్చు అయితే ఈ చెక్కను పశువులు తిన్న తరువాత కూడా పేడ, గంజు మొదలైనవాటిలో నైట్రోజన్ ఉంటుందని వ్యవసాయశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఈ చెక్కను కాటిల్ ఫీడ్ గా ఉపయోగించిన యెడల పశువులు ఎక్కువగా పాలు ఇచ్చుటే కాక పేడ, గంజుల ద్వారా భూములకు మంచి ఎరువు లభించగలదు. కాని దీనిని గురించి ప్రచారం జరుగుటలేదు సగ్రామ పద్ధతులలో పశుపోషణ జరిగినట్లైతే లాభముంటుందని భావిస్తున్నాను.

పెద్ద పెద్ద ప్రాజెక్టులు కడుతున్నారు. మైళ్ళకొలది కాలువలు త్రవ్వుతున్నారు. పెన్నార్, వైరవానితిప్ప మొదలైన ప్రాజెక్టులు కడుతున్నారు 140 మైళ్ళు, 150 మైళ్ళు (నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద) పొడవున కాలువలు త్రవ్వుతున్నారు. ఈ కాలువల గట్లమీద ఎన్నోరకముల చెట్లు నాటించవచ్చు. ఆ విధముగా చేస్తే ఉపయోగం ఉంటుంది కాని ఆ విధముగా చేయుటలేదు. ఇప్పటినుంచి ప్రయత్నం చేస్తేకాని ఇది సాగదు. ఏ ఆగష్టు నెలలోనో, జూలై నెలలోనో ఉత్సవం చేసి ఉన్న మామిడిచెట్ల ఆకులు కొట్టితెచ్చి తోరణాలు కట్టి పాడుచేసే దానికంటె ఇప్పటినుంచి ప్రయత్నంచేసి నేరేడు, జువ్వి, వేప మొదలైన చెట్లను కాలువగట్లమీద నాటించవలెనని మనవి చేస్తున్నాను. ఇందుకుగాను వ్యవసాయశాఖవారు తగినశ్రద్ధ తీసుకొనవలసి వున్నది.

బండి కమ్ములకు, పట్టాలకు కావలసినంత ఇనుము దొరుకుటలేదు. బ్లాక్ మార్కెట్ లో మాత్రమే లభ్యమవుతున్నది. అయితే కో-ఆపరేటివ్ సొసైటీలకు ఇస్తామంటున్నారు. కాని అవి సరిగా అందడంలేదు. బండిపట్టాలు, జింక్ షీట్స్ కావలెనని నేను అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు ఒక అప్లికేషన్ పెట్టాను. అయితే ఒక రూపాయిబిళ్ళ మాత్రమే అతికించి రెండింటికి ఒకే అర్జీ పెట్టాను. వేరు వేరుగా అర్జీలు పెట్టమన్నారు. ఆ విధముగానే చేశాను ఆ రెండు రూపాయలు ఏమైనాయో తెలియదు కాని ఇంతవరకు ఉత్తరువులు వచ్చినట్లు లేదు.

రైస్ మిల్స్ మాకు కూడ ప్రారంభమయినాయి. దంపుడుబియ్యం తినవలసినదని బ్రహ్మాండముగా చెబుతున్నారు. ఒక అర్ధశేరు మిల్లుబియ్యం కావలసివచ్చినచోట ఒక పావు దంపుడుబియ్యం సరిపోతుంది. దంపుడుబియ్యం అన్నం తినినట్లైతే కడుపు నిండినట్లుగా ఉంటుంది. పుష్టిగా ఉంటుంది. అయితే బియ్యంమిల్లులను యథేచ్ఛగా, నిర్బంధం లేకుండా పెట్టుకోనిస్తున్నారు. దాని వల్ల ఎంత నష్టం కలుగుచున్నది నేను చెప్పనక్కరలేదు. రోగాలు ఎక్కువ అవుతున్నాయి. వైద్యానికి ఖర్చు ఎక్కువ అవుతున్నది. దంపుడుబియ్యం

వాడినట్లైతే రోగాలు తగ్గుతాయి. ఉప్పుడుబియ్యం ద్వారా [illegible] ఉత్పత్తి 15 శాతం ఎక్కువ అవుతుంది. ఆహారకొరత తీరడానికి అవకాశ మున్నది. దక్షిణాదిన మద్రాస్ రాష్ట్రంలోను, కేరళ రాష్ట్రంలోను ఉప్పుడు బియ్యం ఎక్కువగా వాడుతున్నారు. ఆ రాష్ట్రాలవారికి మనం వడ్లు పంపుటకు బదులుగా ఉప్పుడుబియ్యంగా మార్చి పంపినట్లైతే ఎక్కువ లాభం వస్తుంది. ఉప్పుడుబియ్యం తినడానికి అలవాటుపడితే దేశంలో ఆహారకొరత తీరుతుందని నా అభిప్రాయం.

ఇంకొక ముఖ్యమైన విషయం. ఏ దేశంలో కూడా పంటలు పండించే భూమిమీద పన్ను ఉన్నట్లుగా నాకు కనుపడదు. కెనడాలో గాని, ఫ్రాన్స్‌లో గాని లేదు. అటువంటి దేశాలల్లో భూమిమీద పన్ను ఉండదని నా నమ్మకము. మనకు ఇంకొక ఆధారం లేక భూమిమీదనే పన్ను వేస్తున్నాము. ఆహార ధాన్యములను పండించవలెనని ప్రచారం చేస్తుంటె, ఆహార ధాన్యాలను పండించేటటువంటి పొలములమీద పన్ను తీసివేస్తున్నామని ఒక ఉత్తరువును గవర్నమెంటు వేయిస్తే ఆహార ధాన్యాల కొరత ఉండదు. 16 కోట్లో, 12 కోట్లో వచ్చే వరుమానం రాకపోయినప్పటికి, సేల్సుటాక్సును, ఇప్పుడున్న 4 పైసలకు బదులు 6 పైసలు వేస్తే అందరిమీద సమానంగా పన్ను పడుతుంది. రైతులు యథేచ్ఛగా ఆహార ధాన్యాలు పండించడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను. అయితే ఇది పెద్ద సంస్కరణ కావచ్చు, దీని ధైర్యంగాచేస్తే దానివల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని మనవిచేస్తూ నా కవకాశ మిచ్చి నందుకు అధ్యక్షులవారికి వందనం చేస్తున్నాను

శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి): అధ్యక్షా, ఈ వ్యవసాయశాఖకు ఉండవలసిన టైములో సుమారు అరగంట రెవిన్యూ మంత్రిగారు తీసుకున్నారు

మిస్టర్ స్పీకర్: రేపు ఒక గంట ఇస్తాము.

*శ్రీ బి. అప్పారావు: ఇంత ప్రధానమైన వ్యవసాయశాఖకు ఒక గంట అదనంగా కేటాయించినందుకు తమకు నా కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి ఉత్తర కుమార ఉపన్యాసాలు వింటూవుంటే ఉబ్బి తబ్బిబ్బైపోతూ ఉంటాము అప్పుడప్పుడు. కాని కార్యరూపంలో చూస్తే, వ్యవసాయశాఖలోను, కోఆపరేటివ్ శాఖలోను ఇంటర్‌ఫియరెన్సు ఉన్నట్లు కనిపిస్తున్నది. ఈ మంత్రిగారికి తెలియకుండానే శాయనశాఖలలో ఇంటర్‌ఫియరెన్సు ఉన్నదేమో ననిపిస్తుంది అప్పుడప్పుడు. వ్యక్తిగతంగా ఆయన [illegible] చేస్తున్నారా అటువంటి నిశ్చయాలు? అంటే నాకు తెలిసినంతవరకు వారు చేయరని నేను అనుకొంటూ ఉంటాను. కాని ఆయనకు మించిన శక్తి ఆయన

[illegible] ల్లాంటి త్రిశతెప, ప్రభుత్వానికి నష్టం కలిగించే నిర్ణయాలు ఆయనచేత చేయిస్తున్న దనుకొంటాను. ఇంకొక ఉదాహరణను తెలియజేస్తాను. గురుపాల షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ఈ మంత్రిగారు ప్యాపిటలిస్టుల ఏజంటుగా ఉన్నారా లేక ఆయన రైతు తిమ్మారెడ్డిగారా? అనిపిస్తోంది. రైతాంగానికి సంబంధించిన కొన్ని సమస్యలలో మేము కోర్టుకు వెళ్ళాము. ఫ్యాక్టరీ ప్రభుత్వ ఆర్డరును ధిక్కరించిన గాని కోర్టుకు పోతే కోర్టువారు ఒక తీర్పు ఇచ్చారు. దానికి విరుద్ధంగా ప్రభుత్వం ఆర్డరు ప్యాస్ చేసింది. దానివల్ల రైతాంగానికి చాల కష్టములు వచ్చాయి.

న్యాయంగా ప్రభుత్వం వారి Legal Department ఒక వ్యాజ్యాన్ని కోర్టుకు తీసుకుపోతారు. వ్యవసాయదారుల సంఘంద్వారా తీసుకొనిపోయిన తరువాతను, ఆబాధ్యతను నిర్వహించవలసింది ప్రభుత్వము. ప్రభుత్వ order ను ధిక్కరించి factory యజమానులు చేసినటువంటిదానిని గురించి అక్కడ స్థానికంగా ఉండేటటువంటి వ్యవసాయదారుల సంఘము కోర్టుకు ఈడ్చింది. కోర్టు తీర్పు ఇచ్చింది తదనంతరం ప్రభుత్వంవారి Legal Department దానిని దిద్దవలసి వచ్చింది. అప్పుడు ఆ తీర్పును అమలుజరపడానికి విరుద్ధంగా ఇంకొక తీర్పును వేయించుకొన్నారు. అప్పుడు వారు బహిరంగంగా చెప్పుతూ ఉండేవారు, తిమ్మారెడ్డిగారు అక్కడవుంటే, మాకు సంజీవరెడ్డిగారు లేరా అని. ఇది చాల శోచనీయమైన విషయం. ఆ Factory యజమానులమీద ప్రభుత్వ అధికారులు prosecution launch చేస్తే, మంత్రులు దానికి ఆటంకముగా వచ్చారని, కనుక వారు మమ్ములను ఏమిచేయగలరని బహిరంగంగా చెప్పుకొంటూ ఉన్నారు. ఈవిధంగా రైతులకు చెల్లించవలసిన లక్షలాదిరూపాయలు పోతున్నవి. డైరెక్టర్లు రైతులకు చెల్లించవలసినటువంటి డబ్బులోనుంచి black market ద్వారా వచ్చినటువంటి డబ్బును స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ అభిమానులు పంపకాలు చేసుకొని election ఖర్చులు సరిపేసుకొంటున్నారని పిఘలలోకి వచ్చిన విషయాలుకూడ కొన్ని ఉన్నాయి. ఈ విషయం గురించి అక్కడ బహిరంగంగా అనుకొంటున్నారు. కనుక దానినిగురించి తిమ్మారెడ్డిగారు స్వయంగా నిష్పాక్షికమైనటువంటివారి నెవరినైన వేసి enquiry జరిపిస్తారని ఆశిస్తున్నాను. ఇంకొక విషయం తమ దృష్టికి తీసుకొనివస్తున్నాను. శ్రీ గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండినప్పుడు, శ్రీ తిమ్మారెడ్డిగారు వ్యవసాయశాఖా మంత్రిగా ఉన్నప్పుడు నిమ్మవిషయంలో ఈ arbitration జరిగింది. రూపాయికి ఆరుఅణాలు నష్టపోయి. రైతుల ప్రతినిధులుగా 1౹౹ అణాలకు మేము అంగీకరించాము. అణా, నలభై ఆరు వేలు పై చిల్లర స్థానికంగా రైతులకు ఆసంవత్సరం దొరకవలసింది. ఒకసమాచారం ఉదాహరణకు చెప్పుతున్నాను.

ఆ సిస్మా formula అనేది South Indian Sugar Manufacturers ఇచ్చినటువంటిది. దాంట్లో ప్రభుత్వ ప్రతినిధులుగాని, రైతుల ప్రతినిధులుగాని లేరు. వారు యిచ్చినటువంటి formula లో వచ్చినటువంటి లాభాన్ని రైతులకు ఇవ్వడానికి వారు వెనుకంజవేశారు. ఎట్టకేలకు ఒక arbitration చేసిన తరువాతంగా ఆడబ్బు ఇవ్వకపోతే, కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ జైన్ గారి దగ్గరకు పోవడం జరిగింది. విశాఖపట్టణంలో fruit show జరుగుతున్నప్పుడు, దాని ప్రారంభోత్సవానికి వారు వచ్చియుండిరి. అప్పుడు, వారిదగ్గరకు మేము రాయబారము పోవడం జరిగింది. రైతులకు డబ్బు యిచ్చితీరాలని వారు insist చేశారు. ఆ తరువాత ప్రభుత్వాలు మారినాయి. ఈప్రభుత్వము తగినచర్య తీసుకోలేదు. గత పదాది ఈసమస్య శాసనసభలో వచ్చింది. ఆ factory ప్రారంభించిన నాటినుండి: ప్రభుత్వ contract పరంగా కాకుండా వ్యక్తిగతంగా ఆ Factory యజమాని, అక్కడ కొంతమంది ప్రతినిధులు, రైతులతో ఒక agreement చేసుకొన్నారు. Recovery తక్కువ ధరకు పడింది. తద్వారా ప్రభుత్వము ఒక చెప్పు ఇచ్చింది. దానినికూడ implement చేయలేదు. నేటివరకు ఎంతోమంది రైతులకు డబ్బు రాలేదు. ఆచెరుకు ఎండిపోయి గడ్డిగా మారిపోయింది. వాళ్ళు దానిసరిగన డబ్బు చేసుకోలేకపోయారు. మనమేమో ఒకవైపు ఉత్పత్తి పెంచాలంటాము, రైతులకు incentive పెరగాలి అంటాము. కాని వారికి సరియైన హామీలేకపోవడంవల్ల factory దోపిడికి పిచ్చులపిడిగా వదలివేయడం జరిగింది. కాని రైతుపీడకుడైన తిమ్మారెడ్డిగారి హయాములో నేటివరకు ఆ factory చట్టము రాలేదు. వెంకట సుబ్బారెడ్డిగారి కమిటీసిఫార్సులు అట్లాగే ఉండిపోయినాయి. వారికి రక్షణ జరగలేదు. ఆవిధంగా factory యజమానులు కొల్లకొట్టుచున్నారు. ఏ రైతు బిడ్డడైన, కుంటో సెంటో సాగుచేసుకొంటున్నవాడు ఆ దోపిడినిచూచి ఓర్వలేదని, ఇది ఖచ్చితముగ capitalists' agent ప్రభుత్వమని చెప్పడానికి విచారిస్తున్నాను. రైతులను శిక్షించడానికి, అవసరమైతే ఆయజమానులకు support గా పోలీసు force ఉంటుంది. రైతులు ఒకనాడు సమ్మెచేస్తే, ఆ factory కి రక్షణగా పోలీసు వస్తుంది. రైతులు అక్కడ బండ్లను నిలబెట్టుకోడానికి స్థలం లేకుండాపోతుంది. ఆ బళ్ళను విప్పుకోడానికికూడ స్థలంఉండదు. ఆ factory కి అండగా వచ్చిన పోలీసు ఆరైతులను చిదగగొట్టడం, బెదిరించడం, arrest చేయడం జరుగుతుంది. తుమ్మపాలా Sugar Factory లో ఈ విధంగా జరిగింది. రైతులు దూరంనుంచి బండ్లను తోలుకొనివచ్చి అక్కడ విప్పుకోడానికికూడ వారికి వసతులు కల్పించడంలేదు. అట్లాంటికష్టాలు వాళ్ళకు జరుగుతున్నాయి. మొట్టమొదట శిస్తు రూపాయితో ప్రారంభించి, అయిదు రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కాని ఆ రైతు ప్రతినిధులకు ఏమని హామీ ఇవ్వబడింది ? మీ తాలూకు వసూలుచేసేడబ్బు మీ అభ్యుదయానికి ఖర్చు

కావలసివచ్చాయి, కాని రోడ్లకి ఖర్చు పెడతాము, మీ వసతులకు ఖర్చు పెడతాము అని హామీ ఇచ్చింది. ప్రభుత్వము ఈ డబ్బంతా ఏమి చేస్తున్నదో తెలియదు. District Board లకు amount transfer చేస్తుంది. కాని ఆ ఊళ్ళలో, ఆ గ్రామాలలో రోడ్లు లేకుండా చేస్తుంది. చెరుకు విషయంలో తీసుకొంటే, ఈ ప్రభుత్వము రైతులకు రక్షణలేకుండా చేసింది. తిమ్మారెడ్డిగారి ఉపన్యాసాలు వింటూ ఉంటే ప్రతి రైతు దగ్గర వాళ్ళు ఉపకరిస్తూ ఉంటుంది. నిజంగా పద్మవ్యూహంలో వీర అభిమన్యుడులాగ, అక్కడ పోరాడుతూ పోరాడుతూ అక్కడ చస్తాడేమో అనిపిస్తూఉంటుంది.

శ్రీమతి వై. సీతాకుమారి (బాన్సువాడ): గౌరవసభ్యులు చెప్పిన మాటలు Parliamentary గా కనపడలేదు. కనుక అవి record లో నుంచి తొలగిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : అతను ఏమన్నాడు ?

శ్రీ బి. రామరెడ్డి (మెదుకూరు): గౌరవనీయ మంత్రిగారు వారి ప్రయత్నంలో సఫలీకృతులు అవుతారో లేదో అనే సందేహాన్ని చెప్పుతూ తుదకు వీర అభిమన్యుడు పద్మవ్యూహంలో గతించినట్లు, చస్తాడేమోనని అన్నారు.

శ్రీ బి. అప్పారావు : ఆవిధంగా అనిపిస్తూఉంటుంది అని అన్నాను.

మిస్టర్ స్పీకర్ : చస్తాడు అనే పదము చెప్పినట్లైతే, apologise చేసుకోవలసిందే. ఓడిపోతాడు అంటే అది వేరే విషయం. కాని చస్తాడు అంటే మాత్రం తప్పకుండా apologise చేసుకోవలసిందే. The hon. Member has to apologise and withdraw. Unless he does it, I don't allow him to speak.

శ్రీ బి. అప్పారావు : అధ్యక్షా, apologise చేస్తూ ఆమాటను withdraw చేసుకొంటున్నాను. మరణిస్తాడా అనేదానికి బదులు చస్తాడా అనేపదాన్ని ఉపయోగించాను.

తిమ్మారెడ్డిగారు అటవీశాఖనుతీసుకొన్న తరువాతను,ముఖ్యంగా టేకుమామిడి తోటలవిషయంలో చాల కృషిచేశారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. జమీందారీ ప్రాంతాలలోని పరిస్థితులు ఇక్కడ ప్రశ్నరూపంలో తీసుకువచ్చాము. జమీందారీ ప్రాంతంలో గ్రామస్థులకు ఉపయోగపడే పశువుల బీళ్ళు ఉంటాయి. అటువంటివి పశువుల మేతకు ఉపయోగపడే కొండప్రక్క ప్రాంతాలు.అట్లాంటివి ఫారెస్టుడిపార్టుమెంటు పరిధియాలోనికి తీసుకొని ప్లాంటేషన్ చేస్తున్నందువల్ల గ్రామస్థులకు యిబ్బందిగా యున్నది. పూర్వం జమీందారీప్రాంతం అన్-సర్వేడ్ గా

ఉండేవి. జమీందారీలు రద్దు అయిన తరువాత ఫారెస్టు డిపార్టుమెంటు వచ్చాయి. ఆ ప్రాంతాలలో సర్వే చేసి భూములను ఆక్రమించుకోవడం, రిజర్వు ఫారెస్టు పరిధిక్రింద కలపడం యిటువంటి చర్యలవలన గ్రామస్థులకు కష్టాలు కలుగుతున్నాయి. దాని విషయంలో కొన్ని కంప్లయింట్సు చేశాము. ఫారెస్టు ఆఫీసరును సస్పెండు చేయడం జరిగింది, మందలించడం జరిగింది. గ్రామస్థులకు యిబ్బంది లేకుండ అటవీసంపదను ఉపయోగించుకోవాలి. అడవిలో నిరర్థకముగా చెట్లు పెరగకుండ ఫలసాయం వచ్చేట్లు చూడాలి. సారవంతమైన నేల ఉన్నది. Eastern ghats లో కాఫీతోటలకు, నీలిమందు తోటలకు, మందుల తోటలకు, అనేక విధాలుగా ఉపయోగపడే భూమి ఉన్నది. ఆ భూములతో అటవీశాఖ ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చేవిధంగా ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను జైహింద్.

మిస్టర్ స్పీకర్ : మెంబర్సు freedom of speech ని దుర్వినియోగం చేయవద్దు. ఆర్గ్యుమెంట్సు నమ్మదిగా చెప్పండి. I request all the members to be careful in the language. They may give reasons and speak.

శ్రీ రంగారెడ్డి (బాల్కొండ). అధ్యక్షా. రైతులది ఏమి మరదృష్టమో గాని, వారు పండించే పంటలధరలు తగ్గించాలని అందరూ చెబుతారు. కాని ఈ ధరలు తగ్గించడానికి మూలకారణాలు ఏమిటో, సూత్రాలు ఏమిటో, ఏవిధముగా ప్రయత్నం చేస్తే ధరలు తగ్గుతాయో ఈ అసెంబ్లీ ఫ్లోర్ పైన సూచనలు చేసేవారిసంఖ్య తక్కువగ కనబడుతుంది. ధరలు తగ్గాలంటారుగాని, రైతులకు అన్నివిధాల సౌకర్యాలు కలిగిస్తే ధరలు తగ్గుతాయనే దృక్పథం కనబడుటలేదు. ఈనాడు land development, నీటివసతులు, ఎరువుల సరఫరా మొదలైన రైతులకు కావలసిన విషయాలన్నింటిలో ఎన్నో చిక్కులు ఉన్నవి.

భారతదేశంలోని యితర ప్రాంతాలకంటె ఆంధ్రప్రదేశ్‌లో ఫల కృషికి మంచి వాతావరణం కలదు. చాల పండ్లు యితర ప్రాంతాలలోకంటె బాగా అభివృద్ధి చెందుతాయని అందరికి తెలుసు. ఈ ఆర్చర్డ్సు (orchards) వేసి పెంచడానికి ప్రభుత్వం ఎకరానికి రు. 150 నుంచి రు. 800 వరకు అప్పుగా యిస్తుంది. ఈ సందర్భంలో రైతులకు ఎన్నో చిక్కులు ఉన్నాయని, ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. మూడు నాలుగు ఎకరాల మామిడితోట వేస్తే అయిదారువందలు యిస్తారు. దానికి ఎన్ని చిక్కులో ఉన్నాయి. Free of encumbrance certificate రిజిస్ట్రేషన్ ఆఫీసునుంచి తీసుకోవాలి. దానికి రు 11, 12 ల ఫీజు మొదలు చెల్లించాలి. 2 ఎకరాలకు 40 ప్రామిసర్నోటు ఫారమ్సు

ఫుల్ స్కేప్ సైజు పేజీలు గుచ్చి వేసి రావాలి. ప్రభుత్వం సరఫరా చేయుట లేదు పల్లెలలో సైప్లై ఉన్నట్లేదు. ఒక్కొక్క పేజీకి 1 చొప్పున రు 40 లు యివ్వనిదే అవి దొరుకుటలేదు. తరువాత కట్వారీవద్దకు వెళ్ళి వాటిలో భూమి నెంబరు విస్తీర్ణం enter చేయించాలి. అవన్నీ ఇంగ్లీషులో ఉంటున్నాయి. తెలంగాణా పల్లెలలో పల్లెకు ఒక్కరుకూడ ఇంగ్లీషు వచ్చినవారు అన్ని ప్రాంతాలలోను దొరకరు. ఫారమ్స్ fill-up చేయించుటకు డబ్బులుయిచ్చి చేయించుకోవలసివస్తోంది. ఇంగ్లీషులో ఏమి వ్రాసినదీ రైతుకు తెలియదు. తరువాత తహశీల్దారుయొక్క సర్టిఫికేటు రావాలి. Agriculture Assistant, Horticulture Assistant సర్టిఫై చేయాలి. Agriculture Assistant Director, Deputy Director endorse చేయాలి. రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిష్టరు చేయాలి. రిజిస్ట్రేషను ఫీజు యివ్వాలి. స్టాంపు ఫీజు నూటికి రూపాయి ప్రకారం పాహణకాగ్లు నూరు రూపాయలు అప్పుయిస్తే మిత్తితో కలిపి, మొత్తం రు. 150లు పుచ్చున్నట్లుగ్రాయించేవారు. ప్రభుత్వంలో మూడువేలు అప్పు తీసుకోవాలంటే రు. 4,500 ల పత్రంమీద వ్రాయవలసి వస్తుండంలేదు. స్టాంపు డ్యూటీవారు రు. 4,500 లకు మాటిరు. రు. - ఇప్పుడు చెల్లించవలసి గూడా డబ్బు దొరకదని చెబుతున్నారు ఈ ఏర్పాటు యింతవరకు ఆర్డరు పైనుంచి డిస్ట్రిక్టు లెవెల్లో రాలేదు. దీనివల్ల డబ్బు రైతుకు చేరవవలేదు. రిజిస్ట్రేషన్ డ్యూటీ వేరే ఉన్నది. ఫారమ్సు fill up చేయడం—యిటువంటివాటికి ఏసినం రెండు వందలయినా ఖర్చు చేస్తే గాని. రెండు మూడు వేల రూపాయల అప్పుదొరికే పరిస్థితులు లేవు Land Development వ్యవహారానికి సంబంధించి stamp duty ఏమీ ఉండకూడదని సర్క్యులర్సు యిచ్చారు. కోటలు వేయుట కూడ land development programme క్రిందనే వస్తుంది. కాబట్టి దీనికి కూడ stamp duty రిజిస్ట్రేషన్ డ్యూటీ, free of encumbrance certificate లేకుండచేస్తేనేగాని రైతుకు లాభంలేదు ద్రాక్ష తోటలకు విపరీతంగా పెట్టుబడి అవసరం. అంతపెట్టుబడిపెట్టేపరిస్థితి రైతుకులేదు. పెట్టుబడికన్న ఎక్కువఆదాయం వస్తుందని అంచనాలు ఉన్నవి. ఈ పండ్ల తోటల పెంపకంలో రైతుల బిడ్డలకు ట్రైనింగ్ యివ్వాలి. ప్రత్యేకం ద్రాక్షకు మూడు నాలుగు వేలు యివ్వనిదే అభివృద్ధిచేయజాలరు. ఇటువంటి ఫలసృష్టి ప్రజారోగ్యం పెంపొందించడమే గాక విదేశాలకు పంపి, విదేశీద్రవ్యము సంపాదించే అవకాశము కూడ ఉన్నది. ఇటువంటి అవకాశములను సద్వినియోగము చేసుకొని రైతులను అభివృద్ధిలోకి తేవాలని కోరుతున్నాను.

ఏ కాలములో ఎరువులు అవసరమైనంత దొరకుటలేదు. Open market లో కొందామంటే సరసమైన ధరకు దొరకుటలేదు. అవసరములేని ప్రాంతాలలో

ఎక్కువ కోటాలు, అవి పరంతున్నచోట్ల ఎక్కువ కోటాలు ఇస్తున్నారు. అందువల్ల black marketing కు అవకాశం చిక్కుతోంది. అవి అవసరంలేనిచోట కోటా తగ్గించి, డిమాండ్ ఉన్నచోట dump చేయాలి. అమ్మోనియం సల్ఫేటు, యితర కృత్రిమ ఎరువులు విపరీత ధరలు పెట్టినా, పంటలు పండించినా చీడపీడలకు గురిఅవుతున్నవి. పంటలు అభివృద్ధి కావటంలేదు. ఈ కృత్రిమ ఎరువుల బదులు green manures ఆకుఎరువు కావలసినన్ని పచ్చిరొట్టలు నాటించడానికి ప్రభుత్వం శ్రద్ధవహించాలి. సింద్రీలాంటి ఫ్యాక్టరీలు నాలుగైదు పెట్టుకొని ఉంటుకొనిన యుద్ధసమయము వచ్చినప్పుడు ధ్వంసము అయిపోయి, భారతదేశమునకు విపరీత నష్టము కలిగి పంటలకు ఎరువు దొరకపోవచ్చును. అవి వికేంద్రీకరణ పద్ధతిలో గ్రామగ్రామాన, పల్లెపల్లెలో ఆకుఎరువుకు చెట్లను నాటించుటకు పెద్దఎత్తున ప్రయత్నంచేయాలి.

చీడ పీడల వలన విపరీతమైన నష్టము వస్తున్నది. కృత్రిమ ఎరువుల వలన ఇటువంటి నష్టము వస్తున్నది. ఏవిధంగా అయితే జనరల్ హెల్తుకు సంబంధించి ప్లేగు, కలరా వచ్చినప్పుడు ప్రభుత్వం బాధ్యతవహించి, వాటిని నివారించటానికి డబ్బు ఖర్చుపెడుతుందో, అదేవిధముగా పంటలకు కలిగే రోగాలను కూడ నివారించటానికి ప్రభుత్వము ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టాలి. రైతులపైన ఆర్థిక బాధ్యతలు కల్పించకుండా, ప్రభుత్వము వారు చీడపీడలు కంట్రోలుచేయటానికి ఉచితముగా ఔషధాలను వాడాలి. అప్పుడే రైతుకు రక్షణఉంటుంది. అంతేగాని వట్టిమాటలు చెప్పి రైతులు పండించే ధాన్యం ధరలు తగ్గాలంటే అయ్యేమాట కాదు. రైతు హెచ్చుగా పండించాలి, పండించిన పంటకు సరసమైనధరలురావాలి. సరసమైనధర రానిదే మనం పంటలు అభివృద్ధి కావాలని విశ్వసించటం కానిమాట. మనం రైతువిషయంమాట్లాడేటప్పుడు అతనికి ఉన్న ఇబ్బందులు ఏమిటో ఆలోచించాలి. పెద్దపెద్ద ఎకనమిక్స్ చదివినవారు, ప్రొఫెసర్సు అని చెప్పుకొనేవారు— నేను అనకూడదుగాని— శ్రీమన్నారాయణవంటివారుకూడ ప్లానింగ్ కమిటీలో ఉండి, "ఇంకా శిస్తులు ఎక్కువచేయాలి; వ్యవసాయదారులపై శిస్తు వారి పంటలో పదవభాగము వేయాలి" అని చెబుతున్నారు. వారు పండితులు కావచ్చునుగాని, వారికి వ్యవసాయంలో అనుభవంలేదని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. వ్యవసాయంలో అనుభవం ఉన్నట్లయితే, ప్లానింగ్ కమిటీలో ఉన్నటువంటి బాధ్యత గల మెంబర్సు యీ విధముగా మాట్లాడకూడదని చెబుతున్నాను. అమాయకులైన రైతాంగాన్ని కొల్లగొట్టి, వాళ్లను ఒకవిధంగా దోచుకొనటానికి కొందరు ప్రయత్నిస్తున్నారని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ఈ పది సంవత్సరాలలోను పట్టణాలలో జరిగిన అభివృద్ధిని పల్లెటూళ్ళలో జరిగిన అభివృద్ధితో పోల్చిచూస్తే చాల తేడా ఉన్నది. పల్లెటూరి ప్రజల యొక్క,

పట్టణాలలోని ప్రజల యొక్క ఆదాయాలలో ఖర్చులలో గల నిష్పత్తి చూస్తే సామాన్యంగా చాలా తేడా ఉన్నది. దీనికి మూలకారణము ఏమిటంటే,—పల్లెటూళ్లలో ఉన్న రైతాంగం ఇంకా వెనకబడుతోంది. పట్టణాలలో యీ పది సంవత్సరములలో ఎంతో అభివృద్ధి సాధింపబడింది. ఈ రెండు ప్రాంతాలలో ఉన్న తేడాను మనం గ్రహించాలి. ఈ అసెంబ్లీకి వచ్చినవాళ్లలో నూటికి 30 మంది రైతుల యొక్క ప్రతినిధులము. కాబట్టి మనం యథార్థంగా ఇక్కడ 100 కి 80 మంది యొక్క ప్రాతినిధ్యాన్ని వహిస్తూ వ్యవహారము చేస్తున్నామా, లేదా అన్న విషయం దీర్ఘంగా ఆలోచించాలి. మనం ఆ విధంగా చేయుటంలేదేమో ననిపిస్తున్నది. రైతులకు కావలసిన సహాయము మనం చేయలేకపోతున్నామనే విచారము నాకు ఉన్నది. "మనం రైతులు హెచ్చు పంట పండించాలి" అని మనం చెప్పిననాడు యథార్థంగా వారికి కావలసిన సౌకర్యాలన్నీ ఇవ్వాలి. అప్పులకు, ఎరువులకు, నీటికి, రైతు ఆఫీసులకు వెళ్లినప్పుడెల్లా అతనికి ఎన్నో ఖర్చులు అవుతాయి. ఆ ఖర్చులు లేనిదే అతనికి ఏ సహాయము అందదు. కాబట్టి ఆ ఖర్చులన్ని లేకుండా నీటికొరకు, ఎరువులకొరకు, విత్తనాల కొరకు రైతు అప్లికేషన్ పెట్టుకొంటే 15 దినాలలోపల అయినను తప్పనిసరిగా "అవును— కాదు" అనే ప్రత్యుత్తరము ప్రభుత్వంనుండి రావాలి. ఆవిధంగా రైతుకు సహాయం చేసిననాడు, రైతుయొక్క శ్రేయస్సు ఉంటుంది.

*శ్రీ బి. రామరెడ్డి: అధ్యక్ష మహాశయా, గౌరవనీయులైన అటవీశాఖ, వ్యవసాయశాఖల మంత్రిగారు ప్రతిపాదించినటువంటి డిమాండ్సును నేను హృదయపూర్వకంగా ఆమోదిస్తూ, ఇందుకు ఏర్పాటు చేయబడిన మొత్తము చాలదనే అభిప్రాయాన్ని కూడ వెల్లడి చేయదలచుకొన్నాను. వ్యవసాయము, forests — ఈ రెండూ పరస్పర సంబంధములు కలిగి దేశాభివృద్ధికి సహాయకారిగా ఉండే విషయాలు. అటువంటివాటికి ఎంత ఎక్కువ డబ్బు కేటాయించి, ఆ మొత్తము ఖర్చు చేసినప్పటికీ, అది అంతా దేశాభివృద్ధికి దోహదకారిగా ఉంటుందని మనం చెప్పుచున్నాము. కాబట్టి వాటికి ఇంకా ఎక్కువ డబ్బు కేటాయిస్తే బాగుంటుందని నేను తెలియచేయుచున్నాను. ఫారెస్టు, ఎగ్రికల్చర్ శాఖలతోపాటు, ఇప్పుడు మారుచున్న పరిస్థితులనుబట్టి, "కో-ఆపరేషన్" "ఎలక్ట్రిసిటీ" కూడా ఎగ్రికల్చరల్ మినిస్టరుగారి చేతిలో ఉంటే బాగుంటుందని నా అభిప్రాయము. ఎందుకు కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు వారి చేతిలో ఉండాలో, దానికి కారణాలు మునుముందు మనవి చేసుకొంటాను. ఫారెస్టు డిపార్టుమెంటులో ఉన్న లోపాలను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

ఇళ్లు కాలినవారికి సహాయము చేయాలనే ఉద్దేశముతో ప్రభుత్వంవారు ఉచితంగా కొంతసామాను ఇస్తున్నారు. కాని ఆసామాను ఇచ్చేకాలాన జరు

మాపాలు మొదలుకొని రెండు సంవత్సరాలనుంచి పోతోంది ఆ సింగా వచ్చినందువల్ల వారికి గాఖంచేసుండా ఉన్నది. Forest department లో ఆలోపం జరుగుతున్నది. అంతేకాదు. ప్రభుత్వంవారు ఇచ్చే సామాను ఇళ్ళు కట్టుకోటానికి ఉపయోగించరు ఆ సామాను వారికి పనికిరాదు. కాబట్టి వారు ఆ సామాను అమ్ముకొనే పరిస్థితులు ఏర్పడుతున్నవి. కాబట్టి రైతులను అక్కడకు తీసుకునిపోయి వాళ్లకు కావలసిన వస్తువులు ఫలానివని సూచించిన తర్వాత వాటిని నరుకుకొనేదానికి ఉత్తరువులు ఇస్తే బాగుంటుంది. ఈ లోపాలను సవరించాలని మంత్రిగారిని కోరుతున్నాను. వ్యవసాయ పరికరాలకు సంబంధించిన కలప దొరకకుండా ఉన్నది రిజర్వు ఫారెస్టు ఏర్పడ్డందున చాలా మంది రైతులు బాధలు పడుతున్నారు. కనుక రైతులకు పంచినటువంటి కలపను వారు ఉచితంగా తీసికొనుటకు అవకాశం కల్పించాలి. అది సాధ్యముకాకపోతే అక్కడక్కడ కొన్ని ఫారెస్టు డిపోలు పెట్టించి, వాటి ద్వారా రైతులకు, కలప సరసమైనధరలకు దొరికే ఏర్పాట్లుచేస్తే బాగుంటుంది. దగ్గరగా ఉన్న రైతులకు, ప్రజలకు వంటచెరకు కట్టెలను వంటసామానుగా free గా తెచ్చుకొనే దానికి సదుపాయాలు కలుగజేయాలని మనవి చేస్తున్నాను. మా వైపున నెత్తి మోపులు తెచ్చి అమ్ముకొని బ్రతికే పేదలు అనేకమంది ఉన్నారు. వారు ఆ విధంగా తెచ్చుకొనే సదుపాయం కల్పించడంలేదు. అది వీలుకాదని తోస్తే, — నామినల్‌గా అణా, బేడా fee పెట్టి, వారికి లైసెన్సు ఇచ్చి వారు నెత్తిమోపులు తెచ్చుకొనుటకు సదుపాయము కలుగ జేయాలని నేను ప్రార్థిస్తున్నాను

వ్యవసాయరంగము చాలా ముఖ్యమైనది. ప్రాణికోటి మొత్తానికి ఆధారమైనది ఆహారము. అధికాహారోత్పత్తి కావాలంటే వ్యవసాయము అభివృద్ధి చెందవలసి ఉన్నది. వ్యవసాయము బాగా అభివృద్ధి కావాలంటే, వ్యవసాయోత్పత్తికి కారకుడైనటువంటి రైతు ఉత్సాహపూరితంగా, వ్యవసాయరంగంలోకి వచ్చేదానికి ఏర్పాట్లు కావాలి. ఈ దినము రైతు ఉత్సాహపూరితంగా వ్యవసాయము చేయుటకు కావలసిన సదుపాయాలు ప్రభుత్వం ఎంతవరకు ఇచ్చింది? అన్నది ఇపుడు చర్చనీయాంశము. నేను ఒక్క మాటలో చెబితే బాగుండదేమో కాని—అన్ని రంగాలలో, అన్ని వృత్తులవారికి ఇస్తున్న సహాయములో ఏ అవలేశము కూడా ఈ రైతుకు ఇవ్వలేదని నేను ఒక రైతు బిడ్డగా ఖచ్చితంగా, నిస్సందేహంగా చెబుతున్నాను. పన్నులు విధించేటప్పుడు, పెట్టినవేను పెట్టకుండా, రైతులపైన పన్నులు వేస్తున్నారు. మేము సాధారణంగా వాడే భాషలో చెప్పాలంటే — మా రాయలసీమలో రాగిసంగటి, కారం తిని మా తాతలు, ముత్తాతలు సంపాదిస్తే, ఈనాటికి ఒకొక్కరికి

40, 50 ఎకరాలు ఉన్న, ఆ 40, 50 ఎకరాలు చూసి "మీకు ఎక్కువ భూమి ఉంది, దానిని చిన్న ముక్కలుగా చేసి ఎవరెవరికో పంచి పెడతాము" అని చెప్పుతున్నారు. దొంగ లెక్కలు వ్రాసి పెట్టుకొన్నా, ఇన్‌కంటాక్సు ఎగగొట్టి కట్టకుండాపోయినా, గ్రహించేటటువంటివారు తమ లెక్కలను దాచుకోగలరు గాని, రైతులు తమ భూమిని దాచిపెట్టటానికి వీలులేదు. అటువంటి మాయలు మరాఠీ విద్యలు రైతులకు లేదు కాబట్టి, వారు తమ భూమిని దాచిపెట్టుకోలేక ఉన్నారు. మా తాతముత్తాతలు ఎంతో కష్టపడి ఇచ్చిన భూమిని యీనాడు చెక్కముక్కలు చేస్తామంటున్నారు. అంతేగాని, ఆ భూమిలో ఎక్కువ ధాన్యం పండించటానికి కావలసిన సౌకర్యాలు, అవకాశాలు కలుగచేస్తున్నారా అంటే లేదు. రైతులకు సహాయము చేయుటకు నేను కొన్ని సలహాలు వ్యవసాయ శాఖా మంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను—

ముఖ్యంగా రైతులయొక్క ధాన్యంధరలు గిట్టింపులేదు. ధాన్యం ధరలు తగ్గాలని మా మిత్రులు కొందరు అంటున్నారు. ధాన్యంధరలు తగ్గించకూడదని చెప్పటం ఒకవిధంగా కష్టతరంగానే ఉంటుంది. ఎందుకంటె అనేకమంది పేద ప్రజలు, ధాన్యము కొనుక్కొని తినేవారు, సహజంగా కోరేటటువంటి కోరిక అది! అందుకు మేము తప్పు పట్టలేము గాని, నేను వ్యవసాయదారులపరంగా కోరేదేమిటంటే, — "అయ్యా, మేము పండించిన ధాన్యం ధరలు తక్కువ కావాలంటె, మేము కొనే వస్తువుల ధరలుకూడా తగ్గించండి" అని అంటున్నాను. పేదలు ధాన్యంధరలు తగ్గించమని అడగటం సబబే. దానికి ప్రత్యామ్నాయంగా రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలన్నీ తగు ధరలకు, సరసమైన ధరలకు సకాలములో అందించే ఏర్పాటు చేసినట్లయితే వారి కోరిక నెరవేరుతుందని నేను మనవి చేసుకొంటున్నాను.

వ్యాపారపంటల విషయంలో సక్రమమైన విదేశీ రవాణా సౌకర్యాలు రైతుకు లేవు. మేము పసుపు వర్జీనియా పంటలు పండిస్తాము. ఎప్పుడో 4 ఏండ్ల క్రిందట రు. 400 లు ధర ఉండేది. అనేక ఖర్చులు పెట్టుకొని చేస్తే ఈనాడు రు. 70 లు అయినదంటే రైతు ఏ గతికి రావలెనో తమరే ఆలోచించండి. వ్యాపారపంటలకు కూడ తగిన పరపతి సౌకర్యాలు, విదేశీ ఎగుమతి సౌకర్యాలు కల్పించవలెనని మంత్రిగారిని కోరుతున్నాను. లైసెన్సులు యిస్తున్నారు. అవి నేరుగా రైతుకు రావడంలేదు అని మిత్రులు రంగారెడ్డిగారు చెప్పారు. పండించే రైతు అనుభవించడంలేదు, ఆ పర్మిట్లు ఎవరో కొందరు తీసికొనిపోయి, అమ్ముకొని లాభం పొందడానికి వీలుగా ఉన్నవి. పేరుమాత్రం రైతులది. అందుకే సహకారశాఖ కూడ వ్యవసాయశాఖవారి చేతులలోనే ఉండవలెనని నేను మనవిచేశాను. ఇవ్వడం, యివ్వకపోవడం అదంతా సహకారశాఖకు

పోతుంది. వాళ్ళయిష్టం వచ్చినవారికి యిస్తున్నారు. సహకారసంఘాల ద్వారానేగదా చేసుకోవాలి? రైతులు ఒక్కనికి యిస్తే వేరుగా విదేశాలకు పోయి ఎగుమతి చేసుకోగలడా? అనే సమస్య ఉత్పన్నం అవుతుంది. ఎవరి పర్మిట్లు వారికి యిచ్చి, వారందరిని కలిసి వారి గ్రామాలలో ఏర్పాటు చేయబడిన సహకార సంఘాలద్వారా ఎగుమతి చేసుకొమని చెపితే బాగుంటుందేమో! ఆ విషయం పరిశీలించవలసిందని మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను.

రసాయనిక ఎరువులు, యినుము వగైరాలు కూడా Co-operative Societyల ద్వారానే యిస్తున్నారు. నాకు తెలిసినంతవరకు మా జిల్లాలో ఎరువులు సకాలంలో రావు. మాకు కావలసింది ఆగస్టులో అయితే District Marketing Society నుంచి ఎరువు అక్టోబరులో వస్తుంది. అంటే, black market లో అమ్ముకోండి అని అర్థం. ఇనుము రావడంలేదు. దానికి కారణం ఏమిటో తెలుసుకునేందుకు వ్యవసాయశాఖకు సంబంధం లేదు. అందువల్ల దానిని గురించికూడ మంత్రిగారికి విచారించి చూడమని చెప్తున్నాను.

రైతులకు వ్యవసాయఋణాలు యిస్తారు. ఆ ఋణాలు యిచ్చే పద్ధతి సరిగాలేదు. రెడ్డి, కరణం చేతులు తాకాలి వారి చేతులకు కొంత ముట్టచెప్పాలి. తిరుపతికొండకు పోతూ అడుగు అడుగున మ్రొక్కుకున్నట్లుగా అడుగు అడుగునా యిస్తూ ఉండాలి. అట్లా యిస్తూఉంటే 150, 125 రూపాయలు వరకు మొక్కుబడులక్రిందే పోతాయి. అందుకు నేనొక సలహా చెప్తాను. Agricultural loans ఇచ్చిన వెంటనే తాసిల్దారుగారు ధర్మరాజుపల్లెకు యింత, బద్వేలుకు యింత; ఆ పల్లెకు యింత, ఈ పల్లెకు యింత అని ఏ గ్రామానికి ఆ గ్రామానికి వేరువేరుగా నిర్ణయించి, ఆయా గ్రామాలకు పోయి కరణాన్ని పిలిచి, ఎవరు అర్హుడో, ఎవరు కాదో తెల్సి, ఫలానా వారికి యిస్తున్నాము, తాలూకా ఆఫీసుకు రండి అని చెప్పినట్లయితే 6 రోజుల్లో పని అయిపోతుంది. కనుక ఆ విధంగా చేయవలెనని వారిని కోరుతున్నాను.

బావుల సబ్సిడీ విషయంలో జరిగినటువంటి గోల మంత్రిగారికి, నాకు యిద్దరికీ తెలుసు. దానివిషయం చెప్తాను. నిజంగా రైతుకు లాభదాయకంగా ఉండాలంటే, ఏవిధంగా అయితే minor irrigation చెరువులు, వగైరాలు కట్టించి, అభివృద్ధి పనులు చేయిస్తున్నారో, అదేవిధంగా ప్రభుత్వమే బావికి ఖర్చు అంతా పెట్టుబడి త్రవ్వించి, అభివృద్ధి పన్నులద్వారా రైతునుండి వసూలు చేసుకుంటే బాగుంటుంది. అట్లా కాకుండా subsidy క్రింద 750 రూపాయలు యిస్తే, కర్మంజాలక త్రవ్వినచోట నీళ్ళు పడకపోతే వాడు ఎందుకుగాను loan తీసుకున్నాడో అది అంతాపోయి 750 రూపాయలకు 1000 రూపాయలు అయి, ఆఖరుకు ఏ భూమిని అయితే పండింప

పరిమితులున్నా ఆ స్వామినే [illegible] వచ్చింది. కాంపిటీషన్ యిలాంటి లోపాలన్నీ సవరించినా పైది మో, లేక subsidy యిచ్చి సింగిల్‌టాది దీక్షా కాల వాయిదాలపై అప్పు యిచ్చి [illegible] చేయవలెనని కోరుతున్నాను.

శ్రీ ఎస్. హాశిరెడ్డి (పొదిలి) అధ్యక్షా, వ్యవసాయ వృద్ధి చాల ప్రధానమైనదని మన మందరము అంగీకరిస్తున్నాం. దానిలో ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవు దీనిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తున్నది, ఈ సంవత్సరమే అదనంగా 4 లక్షల టన్నుల ధాన్యం పండించని, ఈ పరిస్థితులు మెరుగు అవుతున్నాయని మంత్రిగారు చెప్పారు. పంటలో కొంత అభివృద్ధి ఉంటే ఉండవచ్చును గాని దానిని చూచుకొని సంతృప్తిపడలేము. మొదటి పంచవర్ష ప్రణాళిక అయిపోయింది. రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి తీవ్రమైన కృషి చేయాలని నెహ్రూ గారు మొదలుకొని రాష్ట్ర ప్రభుత్వంలో మన మందరము అనుకున్నప్పటికీ కూడ ఈ నాడు ధరలు విపరీతంగా ఉన్నాయ నేది వాస్తవమైన విషయం. మాకు యిచ్చిన note చదువుకోడానికి అవకాశం లేకపోయింది ఇదివరకు యిచ్చినటువంటి ఎలాంటి review లు కూడ లేకపోయాయి. అందువల్ల సరైనటువంటి వివరాలు సేకరించలేకపోయాం. దీనిలో అక్టోబరు నుంచి డిశంబరువరకు ధరలు తగ్గుతున్నాయని చెప్పారు. అది వాస్తవమా ? డిశంబరు నెలలో నెల్లూరులో ధరలు విపరీతంగా పెరిగి సేరు 12, 13 అణాలవరకు ధరలు పెరిగిపోతే చౌక డిపోలు పెట్టమని మంత్రిగారిని అడగలేదా ? ఇంత వాస్తవమైన విషయానికి విరుద్ధంగా ఈ రకమైనటువంటి statement లు ఎందుకు వస్తున్నాయి ? కొన్నిచోట్ల ధరలు తగ్గితే తగ్గి ఉండవచ్చుగాని ఈ రకంగా తగ్గుతున్నాయని, పరిస్థితులు మెరుగు అవుతున్నాయని చెప్పడం వాస్తవమైన విషయం కాదు. శాంతియుతంగా ప్రజలకు నచ్చచెప్పేదానికి బదులు అక్కడ కాల్పులు కూడ జరిగినటువంటి సంగతి మనకు తెలుసు. హోటళ్ళలో కూడ చార్జీలు పెంచారు ఇక వాస్తవమైనటువంటి విషయం. పరిస్థితులు కొంచెం మెరుగు అయినప్పటికీ కూడ మొత్తంమీద ఈ సమస్య చాల తీవ్రమైన పరిస్థితిలో ఉన్నది. పరిస్థితులు యింత యిబ్బందికరంగా ఉన్న కారణంవల్లనే N. G. O. లు గాని, యితర వర్గాలవారు గాని జీతాలు ఎక్కువ కావాలని, ధరలు తగ్గాలని ఆందోళన చేస్తున్నారు. ఆ విషయం మంత్రిగారు గుర్తించాలని మనవిచేస్తున్నాను. ఇంతేకాదు. ధరల విషయమై శాల వాదనలు వస్తున్నాయి. పండించేవాడికి ధర గిట్టుబాటు కాకుండా యితరులకోరకు తగ్గించాలనే వాదన ఒకటి ఉన్నది. ధర గిట్టాల్సినది

రైతులకు. అవైతే గారి ట్రష్టులు ఉన్నారు అనేక ఉదాహరణ. ఉదాహరణలు ఎన్నో చిన్నచిన్న రైతులెంత కష్టకాలంలో అప్పులు చేసి కొని ఉండి రైతులు ఎక్కువ అవుతున్నాయి. ధాన్యం బస్తాలు రెండు ఏళ్లలో 20 రూపాయలకు అమ్మితే కొనుక్కుపెట్టడం జరిగింది. ఈవిధంగా రైతుల పరిస్థితి ధర రాకపోతే జరిగిన దళారుల చేతిలో ధాన్యం అంతా వచ్చిన తరువాత వాళ్ళు, ధాన్యాన్ని నిలవపెట్టుకొనేటువంటి వ్యాపారులకు మాత్రం విపరీతమైన ధరలు వస్తున్నాయి పండించేటువంటి రైతుకు, కొనే వినియోగదారుల ఇటువంటి వాళ్ళకు అందుబాటులో లేదు ఉన్నది జరుగు తున్నది ప్రభుత్వం అనుసరించేటువంటి పద్ధతులలో లోటు ఉన్నదా? రైతులకు మేలుచేసేటువంటి విధానాలను మంత్రిగారు మేము అనుసరిస్తున్నాం అని చెప్పుతున్నప్పటి ఆచరణలో మాత్రం ప్రభుత్వం అనుసరించే విధానాలవల్ల ధాన్యాన్ని నిలవచేసుకుంటేటువంటి వ్యాపారులకు, మిల్లర్లకు ఉపయోగ పడుతోంది తప్ప అటు కొని తినేటువంటి జనానికిగాని, దాన్ని పండించేటు వంటి రైతులకుగాని ఉపయోగపడడం లేదనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా గుర్తించుకోవాలని మనవిచేస్తున్నాను మన రాష్ట్రంనుంచి నవంబరు నెలలో కేరళకు 5 వేల టన్నుల ధాన్యం supply చేశారు. అప్పుడు ఉన్నటువంటి ధర $37\frac{1}{2}$ రు. అయితే రు. 41-5-6 లకు supply చేశారు డిసెంబరు 15 వేల టన్నులు supply చేశారు. అప్పుడు 35 రు ల ధర ఉంటే $37\frac{1}{2}$ రు లకో, రు. 37-5-6 కో supply చేయడం జరిగింది ఇది రైతుకు ముట్టుతోందా లేక అక్కడ కొనేటువంటి కేరళ ప్రజలకు కొంత ఉదారంగా యిచ్చినవాళ్ళం అవుతున్నామా? మధ్యన ఉన్నటువంటి దళారీలకు యిది పోతుంది. ఇలాంటి వన్ని తెలిసివుండికూడా ప్రభుత్వం ఎందుకు యిలాంటి విధానాన్ని సాగిస్తున్నది? అటు రైతుకు ఉపయోగపడకుండా, యిటు ధాన్యం తక్కువగా ఉన్న పొరుగు రాష్ట్రానికి ఉపయోగపడకుండా మధ్యదళారీలకు పోయే విధానాన్ని ప్రభుత్వం ఎందుకు అనుసరిస్తున్నదో ఖచ్చితంగా చెప్పాల్సిన అవసరం ఉన్నది.

వ్యవసాయాన్ని అభివృద్ధిచేస్తే తప్ప విదేశాలనుంచి ధాన్యాన్ని తెచ్చు కునే గతి పోదు అందుకనే రెండవ పంచవర్ష ప్రణాళికలో మనమందరం కలిసి తీవ్రమైన కృషిచేయాలి అన్నారు దానికి అందరం అంగీకరిస్తున్నాం.

అందువల్ల, యింకా ఎక్కువ వడ్డబ్బు కావాలనే విషయంలోనికి నేను పోవడంలేదు. ఉన్నడబ్బును సక్రమంగా ఉపయోగపరచడానికి జరుగుతున్న కృషిలోనే నాకు భేదాభిప్రాయముండున్నది Allot చేసినడబ్బు సక్రమంగా ఖర్చు చేయడంలేదు. ఖర్చు చేయడంలో పెద్దలోపం జరుగుతున్నది. ఈలోపం ఎందు వల్ల జరుగుతోంది? ఎక్కడ జరుగుతోంది? రైతులకు ఎక్కువ సహాయం

చేయాలని మంత్రిగారుకూడ చెప్పారు. ఇందులో ఎటువంటి తేడాకూడ లేదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి 3,985.1 లక్షరూపాయలు కేటాయించారు. 1956-57 వ సంవత్సరంలో వ్యవసాయానికి 636 293 లక్షలు కేటాయించగా 304.76 లక్షలు మాత్రమే ఖర్చయినది. దీనినిబట్టి చాల తక్కువమొత్తమును ఖర్చుచేశారని తెలుస్తున్నది. 1957-58 వ సంవత్సరములో 699.140 లక్షలు కేటాయిస్తే 482.287 లక్షలుమాత్రమే ఖర్చుఅయినది. 1958 వ సంవత్సరం డిసెంబరువరకు లెక్కలు తీసుకొంటే 768.380 కేటాయిస్తే అందులో దాదాపు 304 లక్షలు మాత్రమే ఖర్చుఅయినది. డిసెంబరు వరకు ఖర్చయినటువంటిది 1097.419 లక్షలు మాత్రమే. 3,103.743 కేటాయిస్తే సగంకూడ ఖర్చుకాలేదు. మొదటి plan కంతకూ 3985.1 కేటాయించగా రెండుసంవత్సరాల తొమ్మిదినెలలలో 27 4% మాత్రమే ఖర్చు అయినది. దాదాపు మూడు సంవత్సరాలలో 27% మాత్రమే ఖర్చుచేయగలిగితే తక్కిన డబ్బంతా ఎప్పుడు ఖర్చుచేయగలరు? మనం, యీ విధంగానే ఖర్చులు చేస్తున్నట్లయితే వ్యవసాయాభివృద్ధి చేయడానికి ఎట్లా దోహదం ఇచ్చినట్లవుతుందో తీవ్రంగా ఆలోచించవలసిన అవసరంఉన్నది. 1958 59 వ సంవత్సరంలోని వివిధపద్దులక్రింద అయినఖర్చు చూచుకొంటే చాల తక్కువ ఖర్చు అయినదని స్పష్టంగా తెలుస్తుంది. ఉదాహరణకు 72 స్కీములకు 5 స్కీములు అయినాయి. వాటికి 137 లక్షలు కేటాయిస్తే 32.8 లక్షలు మాత్రమే ఖర్చయినది. Seed farms కొరకు 47 లక్షలు కేటాయిస్తే 8 8 లక్షలు ఖర్చయినది. C. D. Blocks లో 259 స్కీములకు 52 స్కీములు శాంక్షన్ అయినాయి. Tractors కు 7లక్షలు కేటాయిస్తే—అందుకు వచ్చిన applications 100, ప్రభుత్వం ఇవ్వదలచుకున్న ట్రాక్టరులు 75; కాని ఇచ్చిన ట్రాక్టరులు మాత్రం నాలుగే. ఇక, తక్కిన 71 ట్రాక్టరులు మూడునెలల్లో ఇస్తామంటే ఎట్లా సాధ్యంఅవుతుంది? 9 నెలలు scrutiny జరుగుతూనే ఉంటుంది. నెల, రెండు నెలలలోపల ఇవ్వడానికి ఎక్కడ సాధ్యమవుతుంది? అని ఆఫీసరులు అంటున్నారు. ఇది అందరకూ తెలిసిన విషయమే.

Dusters, springers కొరకు 3.8 లక్షలు కేటాయిస్తే 1.99 లక్షలు ఖర్చు అయినది. Electrical motor oil sets కు 8.30 లక్షలు అయితే, 1.27 లక్షలు మాత్రమే ఖర్చుచేశారు. అంటే 15% ఖర్చు చేయబడిందన్నమాట. Sinking of new wells విషయం తీసుకొంటే 6.42 కు 1.20 లక్షలు మాత్రం ఖర్చుచేశారు. బుల్డోజర్స్ కొరకు 28.34 లక్షలు కేటాయిస్తే 12 లక్షలు మాత్రమే ఖర్చుచేశారు. Animal husbandry కి 61 3 లక్షలుఉంటే 16 లక్షలు మాత్రమే ఖర్చుచేశారు. Wool technical laboratory కి

రు. 1.44 లక్షలుఉంటే చాలాతక్కువ మాత్రమే ఖర్చుచెయ్యబడింది. Dairy and milk supply కి గాను రు. 10.19 లగలకు రు. 1.71 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. హైదరాబాదులో milk supply కోసం 3.3 లక్షలు ఉంటే రు. 0.26 లక్షలు మాత్రమేఖర్చుచేశారు. Comprehensive camp schemesకు రు. 2.93 లక్షలు ఉంటే రు. 0.59 లక్షలు ఖర్చుచేశారు. Agricultural workshop కు రు. 2.19 లక్షలు ఉంటే రు 4000 రూపాయలు మాత్రమే ఖర్చుచేశారు. ఎలువులకుగాను రు. 4.07 లక్షలు ఉంటే రు. 0.26 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. Minor irrigation కు రు. 1.24 lakhs కేటాయిస్తే 40,000 రూపాయలు మాత్రమే ఖర్చుచేశారు. దీనినిబట్టి allot చేసిన మొత్తాలను ఖర్చు చేయడంలో ప్రభుత్వం విఫలం అయినది. ఖర్చయినడబ్బు అయినా రైతులకు సక్రమంగా అందినదాఅంటే లేదు. ఖర్చుకావడంలో ఎన్నో లోపాలు జరిగాయి. సామాన్య రైతులందరూ ఇబ్బందిపడుతున్నారు.

*శ్రీ పి. వెంకటరమణప్ప (గోరంట్ల) : అధ్యక్షా, ఇంతవరకు పలువురు మిత్రులు మనదేశమునకు వెన్నెముకతో సమానమైన రైతుసోదరుల ఇబ్బందులను బహువిపులంగా విశదీకరించారు. మనది వ్యవసాయక దేశమని మనందరికీ తెలిసినవిషయమే. కాని రైతుసోదరునిస్థితి అంత ఉత్సాహకరంగా లేదు. దీనికి కారణాలు అనేకం వున్నాయి. ప్రభుత్వం ఎన్నోవిధాలుగా సహాయం చేయవలసిన అవసరం ఉన్నది. మనకు నిత్యావసర వస్తువులధరలు పెరిగినట్లుగానే రైతులకు కావలసిన ప్రతి వస్తువు విషయంలోను ధరలు పెరిగాయి. వారికి గిట్టుబాటు కావడంలేదని నామిత్రులు పలువురు ఉపన్యసించారు. రైతులకు కావలసిన iron implements గురించి అందరూ విశదంగా చెప్పారు. కాబట్టి ఆ పనిముట్లు చౌకధరలకు అందుబాటు అయ్యేటట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. Organic manure కూడ రైతులకు సులభంగా అందుబాటు చేయాలి,

నేను ఇప్పుడు చిన్నరైతులను గురించి మాట్లాడుతున్నాను. రైతుల భూములు ముక్కలుముక్కలుగాచెదరి అనేకచోట్ల ఉంటున్నాయి. వీటన్నింటినీ ఒకచోటికి తేవడానికి Consolidation of holdings Societies ఏర్పాటు చేయడంద్వారా నిర్బంధంగా అయినా కృషిచేయాలి. అట్లాచేస్తే ఆభూమిలో ఎక్కువ కృషిచేసి ఎక్కువ ఫలితమును పొందడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల Consolidation of holdings Societies ను మనదేశంలో విరివిగా స్థాపించి బలవంతంగానైనా అమలు జరిపించాలని కోరుతున్నాను.

పైరులకు పలువిధములైన రోగాలు వస్తున్నాయని కొంతమందిమిత్రులు చెప్పారు. వాటి నివారణకొరకు ప్రభుత్వంవారు research stations కూడ

ఏర్పాటు చేసినారు. అయితే వాటివలన రైతులకు తగినంతగా ఫలితం అందుబాటులో లేదు. కాబట్టి ఎక్కువ research stations ఏర్పాటుచేసి పైరుల రోగనివారణ చేసి, పంటలు బాగా పండడానికి తగిన ప్రోత్సాహం ఇస్తారని ఆశిస్తున్నాను

ఇక, minor irrigation విషయం ఉన్నది. మన దేశంలో అనేకచోట్ల పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయి అయితే, ఆ ప్రాజెక్టుల క్రింద భూములు సాగయి, అందుల ఫలితం పొందాలంటే కొన్ని దశాబ్దాలు పడుతుంది. రాయలనాటి కాలంలోనో, బ్రిటిష్ ప్రభుత్వం హయాంలోనో ఏర్పాటైన అనేక చిన్న చిన్న చెరువులు ఉన్నాయి. వాటిని అంత ప్రోత్సాహకరంగా అభివృద్ధి చేయడంలేదు ప్రభుత్వంవారు మైనర్ ఇరిగేషన్ పైన ఎక్కువ శ్రద్ధ వహించి చిన్న నీటివనరులను అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను.

మన ప్రభుత్వం ఏదో వ్యాపార ప్రాతిపదిక పైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నారు కనీసం 10% అయినా ప్రభుత్వానికి లాభం రావాలని, అంతకంటె తక్కువ లాభం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. వ్యవసాయమునకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసినట్లయితే ప్రారంభంలో తక్కువ రెమ్యూనరేషనే వచ్చినప్పటికీ కొద్దిరోజులలోనే ఎక్కువ ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి unremunerative అన విషయాన్ని వదలించి, percentage ని కొంత తగ్గించి విద్యుచ్ఛక్తిని విరివిగా సరఫరా చేస్తారని ఆశిస్తున్నాను.

మన దేశం వ్యవసాయమునకు ఎక్కువగా పశువులపైన ఆధారపడియున్నది. ఈనాడు మనదేశంలోని పశువులు బక్కచిక్కి ఉన్నాయి. మేతకు తగిన విశాలమైన పచ్చికబయళ్ళు లేకపోవడమే దీనికి కారణం. అనంతపురం జిల్లాలో అడవిభూములు చాల తక్కువగా ఉన్నాయి. నా నియోజకవర్గంలో పచ్చికబీళ్ళు తక్కువగా ఉన్నాయి. ఈ విషయమై ఇదివరకే ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన కూడ చేసి ఉన్నాను అది ఎందువల్లనో సఫలీకృతం కాలేదు. అరణ్య ప్రాంతాలు లేనిచోట్లలో ఒక్కొక్క గ్రామానికి కనీసం కొన్ని వందల పచ్చికబైళ్ళను ఏర్పాటుచేసి పశువుల పోషణకు అవకాశం కలిపిస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు కొద్దిచోట్ల మాత్రమే పశువైద్యశాల లున్నాయి. ఇంకా, విరివిగా స్థాపించవలసి యున్నది. Veterinary Hospitals లో పనిచేసే డాక్టరులకు తక్కువ జీతాలు, Medical Officers కు ఎక్కువ జీతాలు ఇస్తున్నారు. ఇద్దరికీ ఒకటే కోర్సు, ఒకటే డిగ్రీయే. వారికి జీతాలు మాత్రం తక్కువ ఇస్తున్నారని చెప్పుతున్నారు. పశుపోషణ కావాలంటే డాక్టరులను ప్రోత్సహించడం ముఖ్యావసరమై యున్నది. ఎక్కువ కళాశాలలను స్థాపించి. పశుపోషణకు తోడ్పడతారని ఆశిస్తున్నాను.

మన వ్యవసాయానికి [illegible] లు ప్రతిసంవత్సరం [illegible] వా[illegible] వర్షాలు కురుస్తాయో, అంతరికే తెలిసిన విషయమే [illegible] లు, [illegible]నేక రకాల వ్యవసాయ పనిముట్లు అడవులనుంచి వస్తాయి [illegible] అడవులను నాశనం చేస్తున్నట్లు తెలుస్తున్నది. అడవులను వృద్ధిచేయాలి [illegible]గా [illegible] [illegible]ంచి వచ్చిఆకు, ఎరువు [illegible]కూడ లభించేటట్లుచేసి, [illegible] లకు తోడ్పడవలసి ఉన్నది. రైతుకుటుంబానికి [illegible] [illegible]ద్దగాలికి [illegible] [illegible] ఉన్న తెలుసును

Commercial Crops గురించి [illegible]గా [illegible]తాను. [illegible] లు పండించే వస్తువులకు ధరలు ఎక్కువగా ఉన్నాయని అందో[illegible]నచేయ[illegible] దానిమీద [illegible] భర్జనలు జరిగాయి. రైతు పండించే కమర్షియల్ [illegible] tax [illegible] సబబుగాలేదు. కాబట్టి taxes తగ్గించి, [illegible]లు [illegible] [illegible] [illegible]డించేటట్లు చేస్తారని కోరుతున్నాను [illegible] అవకాశం ఇచ్చిన [illegible] ధన్యవాదాలర్పిస్తూ, నేను విరమిస్తున్నాను

The House then adjourned till Half Past Eight of the clock on Friday, the 13th March, 1959.

APPENDIX

**The speech of Sri P. Thimmareddy, Minister for Agriculture.*

Mr. Speaker, Sir,

The budget estimates for 1959-60 provides for an expendiure on revenue account of Rs. 3,03,56,700 on agriculture. Our State is predominantly an agricultural State with 82 6% of the population living in rural areas and 67 3% engaged in agriculture. With a high pressure of population on agricultural land and low per capita income, the development of agriculture has been a matter of prime concern to the Government. In the First Five Year Plan of the State, agricultural programme alone accounted for nearly a tenth of the total outlay. The implementation of this programme has resulted in an increase in food production by 14.11 lakh tons or 35% over that of the basic year 1950-51. This increase in food production along with additional productions in various other crops like oilseeds, sugarcane and cotton, has added to the material wellbeing of the agriculturists and also made a notable contribution in easing the food situation in the country. In the circumstances, emphasis has rightly been placed on this basic industry of agriculture even during the Second Five Year Plan in our State. The Planning Commission had also laid down that the national income should be increased by about 25% over the existing level during the Second Five Year Plan and has recommended a 30% increase for production in the agricultural sector also As a result of this, Andhra Pradesh has been set with the task of additional production of 16.43 lakh tons of food grains including pulses, 1.73 lakh tons of oil-seeds, 1.58 lakh tons of sugarcane and 0.43 lakh bales of cotton. Much of this additional production targetted above is proposed to be attained by means of both extensive and intensive cultivation methods with the object of making agriculture a remunerative enterprise. It is in this context that the Agriculture Department has to play a very important and vital role in increasing production and also contribute to the increase in national income.

The activities of the Agriculture Department may be broadly classified into the following categories:

(1) Research.
(2) Agricultural Education.
(3) Extension.
(4) Agricultural Engineering,
(5) Marketing and
(6) Warehousing.

1. *Research :*

Agricultural research is a very important activity of the Agriculture Department. The agriculturist is often faced with a number of difficulties like uncertainties of seasonal conditions, depletion of fertility of the soil and need for application of fertilizers. lack of adequate supply of improved seeds; incidence of insect pests and diseases, etc. The Research Officers in the Agriculture Department investigate into all such matters, conduct trials on the research stations and pass on the results of their labours to the extension wing of the Department for dissemination to the agriculturists. Since the soil, climatic and agricultural practices vary considerably from region to region in the State, research stations have been established in various regions to tackle local problems and suggest ways and means of overcoming them. The main items of work undertaken on these research stations consist of evolving improved strains of important food and commercial crops and effecting improvements in the cultural and manurial practices followed by the cultivators. Research is therefore a continuous process and requires to be given due attention at all times. Realising this need, the State has given highest priority to research schemes in the agricultural sector of the Second Five Year Plan by upgrading several Research Stations and creating necessary facilities for research. This is quite evident from the fact that due prominence has been given to research in the Second Plan by allocating 15% of the total provision as compared to 1.91% in the First Plan. As a result of the researches conducted by the Department it has been possible to pass on a large number of improvements to the cultivators. Taking important crops into consideration, a large number of improved strains have already been evolved for paddy and are under distribution. The major problem of increasing yields on paddy has however been the lack of suitable strains for withstanding heavy applications of fertilizers

and give increased yields particularly in the deltaic areas. With a view to evolve fertilizer responsive and nonlodging varieties, suitable for spreading in the delta zones, the Indica-Japanica Hybridisation scheme was initiated in 1953. As a result of this breeding work, about a dozen progenies which appear to be promising are under large scale yield trials in the districts. These progenies have recorded increased yields varying from 10 to 90% over the control, possess stiff straw and are non-lodging and appear to be extremely promising under heavy manuring and other intensive cultivation practices. While it has been possible to evolve a large number of suitable strains in paddy, the same success has not been achieved in the case of millets due to their localised nature. Further some of the millets like Sajja and Maize are cross pollinated and it is not possible to evolve improved strains in these crops by the breeding techniques already in vogue. A new line of research for millets has therefore been, the production of hybrid seeds particularly in crops like maize and sajja for increasing the yields of these crops. As regards maize, a large number of American, Australian and Canadian hybrids have been tried and some of them have been found to give phenomenal yields. With a view to take advantage of these results, I am glad to say that inbreeding and hybridisation work with outstanding varieties of North and South America is in progress at the Maize Breeding Station, Amberpet and the results of this work and the inbreeding of local varieties to fix suitable parents, are likely to improve our maize yield considerably. As is well known spectacular results have been achieved in U. S. A. in the production of hybrid Sorghum seed. With a view to take advantage of this knowledge, hybridisation work has been started in Jonna on the Agricultural Research Station, Lam (Guntur District) with the material obtained from U. S. A. Similar work is also in progress in Sajja and I am sure far reaching results will be achieved in these important rainfed staple food crops in the near future. Improvement work has also been carried out in other crops like cotton, sugarcane, pulses etc., and the results are promising. In addition to the above, a large number of experiments are also under way for controlling diseases and insect pests on a variety of crops and suitable plant protection schedules have been drawn up for various crops.

There are at present 59 Research Stations spread over the entire Andhra Pradesh doing research on problems connected with various crops, cultural practices. plant protection measures etc. Research is also being conducted on various commercial crops, horticulture and fruit preservation. It is proposed to train some farmers for fruit and vegetable preservation and also grant loans to the public to set up small scale fruit preservation units with the financial assistance of Government of India. The question of sanctioning a scheme for the intensifying of research on important fruits like mango, citrus etc, with the financial assistance of Government of India is also under consideration of the Government. Exploratory stations for Virginia, Nipani and other varieties of tobacco have been set up at Burgamphad. Alampur and Kazipet with a view to find out whether this very important cash crop can be successfully cultivated in the Telengana area.

2. *Agricultural Education :*

There are two Agricultural Colleges in the State, one at Bapatla under the Department of Agriculture and the other at Hyderabad run by the Osmania University. The course extends over a period of 3 years and at present 144 students are admitted into the College at Bapatla while 96 are admitted into the College at Hyderabad. Inspite of the provision for the admission of 240 candidates each year into both these Colleges, it is estimated that we will be still short of agricultural graduates if all the schemes provided in the Second Five Year Plan are to be implemented. To meet the shortage of agricultural graduates, the Department is actually employing retired personnel, and appointing pure Science graduates. Inspite of this, there are still about 30 vacancies in Telengana area and it is expected that these vacancies will be filled up after the B. Sc. (Ag.), results of this year are announced. It is, therefore, proposed to further increase the admissions of the Agricultural College at Bapatla from 144 to 192 students in consultation with the Government of India. The question of starting another Agricultural College in the new buildings now available at Rejendranagar - under the aegis of Rural University - is also under consideration. In addition to the above degree course, a short refreshers' course is being run

at the Agricultural College, Bapatla, for a period of six months to enable the sons of agriculturists to acquaint themselves fully with the latest improvements advocated by the Department and adopt the same in their fields for increasing food production and setting an example to other ryots in the neighbourhood. There are also schemes for the training of Fieldmen and Kamgars at the various Agricultural Research Stations in the State with a view to make them better suited for attending to extension work in the districts.

